జమీన్‌రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 34] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [సంచిక 42

హైదరాబాదు లేఖ

★ గుల్హాటీ రిపోర్టుపై అఖిలపక్ష ఆందోళనకు రాష్ట్రకాంగ్రెస్ నాయకత్వం

★ మంత్రి శ్రీ పి. వి. కుమార్తెల వివాహం

★ సమితి, పరిషత్తు అధ్యక్షుల ప్రాణసంకటం

అందుచేత "తిరుపతికి వరం" చేయటుకు గుల్హాటీసంఘం ఏర్పడిందని, ఆ సంఘంతో సహకరించడానికే మన రాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకోరాదని అప్పట్లో శ్రీ తెన్నేటి విశ్వనాధంగారు హెచ్చరిస్తే, అంతా వెక్కిరించారు. కాంగ్రెసువారు దవ్వరించారు.

ఒకేదేశంలో వుంటున్న రాష్ట్రప్రభుత్వాలమధ్య నదీజలాలపంపిణీ సర్దుబాట్లకు అవసరమైన సాంకేతిక విషయసేకరణకు మాత్రమే గుల్హాటీసంఘం యేర్పడిందని, తనకుతాను సమాధానపరచుకుని, ఆనాడు అల్లూరివారి సారధ్యంలోని సంజీవయ్య ప్రభుత్వం గుల్హాటీకమిషనుతో సహకరించడానికే నిశ్చయించుకుంది.

గుల్హాటీసంఘంతో సహకరించటం తప్పకాకపోవచ్చునుకున్నా, 1951 ఒడంబడికను తిరగదోడేందుకు ఆ సంఘం యేమాత్రం ప్రయత్నించినా సహించమని మధ్య, మధ్య మన ప్రభుత్వం పలుసార్లు హెచ్చరికలు చేస్తూవచ్చింది. చివరకు మొన్న జూబ్లీహాలులో ప్రధానినెహ్రూ రాష్ట్రపతి రాధాకృష్ణ ఆహ్వానంపై రెండు రెండురోజుల విశ్రాంతికని యిక్కడకు వచ్చినప్పుడు, మనముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగూడా 1951 ఒప్పందం పవిత్రతకు భంగంకల్గించటాన్ని ఆంధ్రప్రజ వ్యతిరేకిస్తుందని హెచ్చరించారుకూడా. ఒకవంక అట్లు హెచ్చరికచేస్తూనే, వేరొకవంక, ప్రధాని ప్రమేయం పెట్టుకుంటే, యీ అంతర్రాష్ట్రీయ నదీజలాలవివాదం పరిష్కారానికేమి అభ్యంతరం కాబోదంటూ శ్రీ నెహ్రూజీ మధ్యవర్తిత్వాన్ని మూజువాణీగా అర్థించారుకూడా. కేవలం మూజువాణీగా కోరటమేగాక, కామన్వెల్తుప్రధానుల సమావేశానికి నెహ్రూజీ బయలుదేరివెళ్లబోయేముందు తమకోర్కెను లిఖితపూర్వకంగా పునరుద్ఘాటించారుకూడా. సీలేరు వివాదంలో ప్రధానినెహ్రూకు వ్రాసిన లేఖలో, ఈ కృష్ణా-గోదావరి వివాదం విషయంలో ఆయన (నెహ్రూ) శ్రమచేసుకుంటే పరిష్కారానికి అతీతంగాదని తెలియజేశారు.

మనముఖ్యమంత్రి అసెంబ్లీలో ఒకతీరుగాను, బయట మరొకతీరుగాను నదీజలాలవివాదంవిషయంలో అనేకసార్లు సంచర్చ జర్గితేగాని, ఆ మాటలలో అవసరం వున్నదా లేదా అనే ఆలోచనతో నిమిత్తం లేకుండాగాని, అనేకప్రకటనలుగావించారు. ఈవిధంగా ముఖ్యమంత్రిగావిస్తున్న ప్రకటనలు ఆంధ్రుల ప్రమాదంతెచ్చిపెట్టే అవకాశంవుందని శ్రీ తెన్నేటి విశ్వనాధంగారు హెచ్చరిక చేస్తూనేవచ్చారు. ఇలాంటి విషయాలలో శాసనసభ అనుమతిలేకుండా కొత్తపుంతలు త్రొక్కరాదని ముందుగానే హెచ్చరించారు.

గుల్హాటీసంఘానికి 1951 ఒడంబడికతో నిమిత్తంలేదని అంతర్లీనమైన భావాన్ని ప్రకటించటమేగాని, కేంద్రప్రభుత్వం ఆ విషయాన్ని సుస్పష్టంగా ప్రకటించలేదు. అనాడే మనప్రభుత్వం యీ విషయమై మొండితనంగానైనావరే 1951 ఒడంబడికను తారుమారు చేయకుండావుండే షరతుకు లోబడిమాత్రమే గుల్హాటీసంఘంతో విషయసేకరణలో సహకరిస్తామని మన ప్రభుత్వం నిర్దిష్టంగా ప్రకటించియుండవలసింది. కాని ఆసమయంలో రాష్ట్ర రాజకీయవ్యవహారాల ప్రభావం ఆవిషయంలో మన ప్రభుత్వాన్ని (అల్లూరివర్గ ప్రభుత్వం) పెడదారిపట్టించింది. ఆరహస్యాన్ని కప్పిపుచ్చుకోడానికి "తెలుగుదేశంలో, తెలుగు భాషలో, తెలుగువారికిమాత్రమే" వినిపించేట్లు యెన్ని ప్రగల్భములుపల్కినా, ఫలితముమాత్రం అంతేఅయిందని అంగీకరించక తప్పదు.

తప్పెవరిదైతేనేం, కావలసినదంతా అయింది. గుల్హాటీకమిషను నివేదిక బయటపడిపోయింది. యీహరంగంగా, పత్రికలకు అధికారప్రతి విడుదల చేయకపోయినా, అంచెలవారీగా, అసలువిషయాలన్నీ ఒకటివెంటఒకటి బయటకు పొక్కకొచ్చాయి. అన్నిందాలా ఆంధ్రకు "తిరుపతి తిరుక్షవరం" అయినట్లయింది.

నాగార్జునసాగర్ రెండవదశ పనులు నిలిపివేయాల్సిందేట! తెలంగాణాకు యింత తిండిపెట్టే పోచంపాడు ప్రాజెక్టుకు, నీరుండని పెన్నగంగలోనుండి నీరు తెచ్చుకోవాలట! మాకూ వాటా వుందని కుంటికాలు అడ్డుపెట్టిన మద్రాసుకుకూడా 100 టి. యం. సీ. నీరు వాటాయిచ్చేశారు! ఇవీ గుల్హాటి శిఫారసులు యిచ్చటికి వెళ్లనైనంతవరకు! శ్రీశైలం జల విద్యుత్పథకానికిమాత్రం ఆమోదంతెల్పారట! సర్కారు-రాయలసీమ ప్రాంతాలమధ్య చిరిగి తలెత్తిన "మీరు - మేము" మనస్తత్వాన్ని మరింత యెక్కువ చేసేందుకు తోడ్పడుతుంది కొంపెత్తు శిఫారసు.

నాగార్జునసాగర్ ద్వితీయదశ, శ్రీశైలం జలవిద్యుత్పథకాలు రెండూ మొదటినుండి ఒక్కటిగానే ఆంధ్ర భావిస్తున్నది. విద్యుచ్ఛక్తి విషయంలో అన్ని రాష్ట్రాలకంటే ఆంధ్రప్రదేశ్ చాలా వెనుకబడివుంది. ద్వితీయప్రణాళిక అఖరునాటికి దేశంలో సగటున మనిషికి 45 యూనిట్లు విద్యుచ్ఛక్తి వుత్పత్తయితే, ఆంధ్రప్రదేశ్‌లో యీ సగటు 15 యూనిట్లకన్నా తక్కువగానేవుంది. నిరాల్పు పాతకంలోనించి రాష్ట్రవినియోగం సగటు లెక్కచేస్తే, మనిషికి 10 యూనిట్లుమాత్రమే వస్తుంది.

ప్రతిగ్రామానికి విద్యుచ్ఛక్తిమాట ఎట్లున్నా, మన పరిశ్రమలకు, వ్యవసాయానికి పుష్కలంగా గాకున్నా, కనీసంగానైనా అవసరమైన విద్యుచ్ఛక్తి సప్లయి గావాలంటే తృతీయప్రణాళిక అఖరునాటికి మనకు 600 మెగావాట్టుల విద్యుచ్ఛక్తి కావలసియుంటుంది. (ఒక మెగా వాట్టు అంటే 1000 వాట్టులు అన్నమాట.) ఈ అవసరాలన్నిటినీ తీర్చేందుకు వీలు గాకున్నా, కనీసం 450 మెగావాట్టుల విద్యుచ్ఛక్తినైనా వుత్పత్తి చేసుకుందామని, అవిధంగా రాష్ట్రసగటును 10 యూనిట్లనుంచి, 20, 25 యూనిట్లకైనా పెంచుకుందామని రాష్ట్రప్రభుత్వం ఆలోచిస్తుంటే, నాగార్జునసాగర్ ద్వితీయదశ (విద్యుచ్ఛక్తి వుత్పాదనవిభాగం) కు మంజూరు యివ్వరాదని గుల్హాటీసంఘం సూచించింది. తెలంగాణాకోర్కెను నోటితో కాదనలేక, నేతితో కాదన్నట్లు నీరులభించని పెన్నగంగలోనించి నీరుతీసుకొనేపద్ధతిని ఆ ప్రాజెక్టు నిర్మాణానికి అనుమతినివ్వాలట. ఈవిధమైన శిఫారసులుచేసే అధికారం అసలీ గుల్హాటీ సంఘానికి యెవరుయిచ్చారు?

పెరుగుతున్న మైసూరు, మహారాష్ట్ర నీటిఅవసరాలదృష్ట్యా కృష్ణా, గోదావరి నదులలో లభించగల అదనపుజలాల అంచనా కట్టేందుకుమాత్రమే ఈ గుల్హాటీ సంఘాన్ని నియమించారుగదా! మనకు కేంద్రప్రభుత్వము, గుల్హాటీకమిషనుగూడా అట్టి అభిప్రాయాన్నే కల్గించారు.

కాని తీరాచూస్తే, అదిఒక అవాస్తవం గాకున్నా, ఆ వార్తకు నాందివాక్యంగా తయారై కూచుంటున్నది. 1951 ఒప్పందమును, ఆ ఒప్పందంక్రింద ఆయారాష్ట్రాలకు లభించిన నీటివాటాలకు అణుమాత్రం భంగంకలుగకుండా, భాషారాష్ట్రాల నిర్మాణముదృష్ట్యా వివిధరాష్ట్రాలమధ్య జరిగిన ప్రాంతాల పరబాయింపు ననుసరించి ఆ ఒడంబడికలో స్వల్పమైన సర్దుబాట్లను సూచిస్తే అది యెవరికైనా ఆమోదనీయం కాగలదు. అంతేగాని, అసలు ఒడంబడికనే గాలికివదిలి, దానికి ఒక కొత్తయేర్పాటు సూచించడం యెవ్వరూ అంగీకరించరు, హర్షించరు. అందువల్లనే గుల్హాటీనివేదిక పట్ల కాంగ్రెసుపక్షంలోని అధికారవర్గీయులలోకూడా వ్యతిరేకభావం ప్రబలింది. మాజీ మంత్రివర్గీయులకు, యిక యిప్పుడు రాజకీయంగా పోయేదేమీలేదుకాబట్టి, వారు ఈవిషయంలో రాష్ట్రప్రభుత్వంఅనే మంత్రివర్గీయ పావునే, రాజకీయమ్యాతంలో ప్రయోగించడానికి అందరినీ పురొకాహపరచటంలో ఆశ్చర్యంవుండదు. మొత్తంమీద, మనము చెప్పేదేమంటే, కారణాలేమైనా, రాష్ట్రంలోని అన్నిపార్టీలవారు యీ గుల్హాటీ నివేదిక శిఫారసులను ఎదిరించటంలో ఆంధ్రప్రభుత్వానికి అండగావుండి తీరతారు.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు యీ విషయంలో సముచితమార్గం సూచించారు. గుల్హాటీ నివేదికపై అఖిలపక్ష సదస్సును అధికారపార్టీయే యేర్పరచి, ఆంధ్రవాణిని ఎలెత్తి చాటేందుకుగూడా ఆయనే పూనుకోదలచినట్లున్నది. ముఖ్యమంత్రితో సుదీర్ఘంగా సంప్రదించినమీదట, ఆయన సలహాతోనే బ్రహ్మయ్యగారు అఖిలపక్ష సదస్సు యేర్పాటు చేయవచ్చును.

గుల్హాటీ నివేదికలో, తలవనితలంపుగా 'మద్రాసుకు త్రాగేనీరు' అనే మిషతో నెల్లూరుమీదుగా నాగార్జునసాగర్ నీరు వెళ్ళవచ్చును. అది గొల్లాలవ్యారానే వెళ్తుందో, లేక కాల్వద్వారానే వెళ్తుందో! ఏమైనా గోదావరి నీరు కృష్ణలోకివచ్చి, ఆ నీరు నెల్లూరుమీదుగా మద్రాసువెళ్తుంటే యీ వెళ్లేమార్గంలోగల "కృష్ణా-పెన్నార్ కుడికాల్వపథకం త్రోవే" కాబట్టి, ఆ నీటిని నెల్లూరుజిల్లాలోని మెరకభూములసాగుకుకూడా వినియోగించుకునేందుకు వీలుగా యిప్పటినుంచే నెల్లూరు మండలీయులు ఆందోళన ప్రారంభించటం మంచిదని, అవసరమని తోస్తున్నది.

• • •

నెల్లూరుజిల్లా నాయకుడు, రాష్ట్రప్రభుత్వంలో ఒక ప్రధానమైన మంత్రిగా వుంటున్న శ్రీ పి. వి. సుబ్బారెడ్డి రెండవ పుత్రిక సౌభాగ్యవతి అరుణ, మూడవ పుత్రిక సౌభాగ్యవతి జ్యోతిర్మయిల వివాహాలు గత శనివారంనాడిక్కడ అత్యంత వైభవంగా జరిగాయి. రెండవ కుమార్తెను పశ్చిమగోదావరిజిల్లా గోపాలపురం జమీందారులు శ్రీ శ్రీకాంత వెంకటకృష్ణారెడ్డిగారి పుత్రులు ఆయుష్మంతుడు రమణారెడ్డికి; మూడవ కుమార్తెను నెల్లూరుజిల్లా నార్త్మోపూరు శ్రీ చిరసపోలు బలరామరెడ్డిగారి పుత్రులు శ్రీ శ్రీనివాసులురెడ్డిగారికి యిచ్చారు.

కేంద్ర మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి, గవర్నర్ శ్రీ నగేష్, మాజీ గవర్నర్ శ్రీ సచార్, శాసనసభ స్పీకరు శ్రీ బి.వి.సుబ్బారెడ్డి, కౌన్సిల్ అధ్యక్షులు శ్రీ మాడపాటి, రాష్ట్ర మంత్రులు, నెల్లూరుజిల్లా శాసనసభ్యులు, పరిషత్తులు, సమితి అధ్యక్షులు, రాష్ట్రంలోని చీఫ్ ఇంజనీర్లు, నగరంలోని పలువురు ఇంజనీర్లు, ప్రభుత్వ అధికారులు, నగరంలోనివారేగాక, రాష్ట్రం నలుమూలలనుండి అనేకులు పెద్దలు, వారు వీరు అంతా షుమారు రెండువేలమందికి పైగా ఈ వివాహ మహోత్సవానికి వచ్చారు.

గవర్నర్ శ్రీ నగేష్ స్వయంగా జంట వధూవరులను ఆశీర్వదించి పుష్పమాలాలంకృతులనుచేశారు. ఇతర పెండ్లిపెద్దలంతా సువర్ణ దివ్యమంత్రాక్షతలతో దీవించారు.

ఇంజనీరింగ్ యిన్స్టిట్యూట్‌లో ప్రత్యేకంగా అమర్చిన చాందినీ పందిరి వేదికమీద, అద్భుతంగాఅతుకువారు షుమారు వెయ్యిమందిదాకా ఆసీనులై పెండ్లి మండపానికి రంగు రంగుల శోభను చేకూర్చారు. రంగు రంగుల విద్యుద్దీపాలతో అలంకృతమైన యింజనీరింగ్ సంస్థకే ఆ పెండ్లినాడు ఒక కొంగ్రొత్త శోభ వచ్చినట్లయింది.

పెండ్లికివచ్చిన పెద్దలందరికీ, స్వయంగా శ్రీ సుబ్బారెడ్డిగారే స్వాగతం చెప్పారు. ముహూర్తసమయం దగ్గరకొచ్చి ఆయన లోపలికి పెండ్లిమండపంవద్దకు వెళ్ళగా, ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారే స్వయంగా వకాల్తపుచ్చుకొని గవర్నర్‌తో సహా, చివరిక్షణంలోవచ్చిన వారందరికీ స్వాగతం చెప్పారు.

పెండ్లిరోజు రాత్రి అహూతులందరికీ షడ్రసోపేత సంతర్పణం జరిగింది. ఎన్ని పుట్ల బియ్యం వుడికినవో! ఎంతమంది పాకప్రవీణులు ఆ కమ్మని వంటకాలను యింకా తిందామనిపించేంతగా తయారు చేసారో!

పెండ్లి ఆనందం యీ విధంగావున్నా, శ్రీ సుబ్బారెడ్డిగారి మనసు పైకి కన్పించకుండానే; లోలోన వ్యధచెందినమాట వాస్తవం. పొదరేమణి ద్వయం పెండ్లికని నెల్లూరునుండి కారులో వస్తున్న కుమారుడు రక్తపత్యంలం ఆరోజే కిష్టప్రమాదానికి గురియై, ఆ స్పాని యూ ఆస్పత్రిలో చికిత్స పొందుతూండవలసి వచ్చింది. • విచారం లోలోనే మ్రింగుకొని సుబ్బారెడ్డి దంపతులు వివాహాన్ని ఆనందోత్సాహాలతో యథేచ్ఛతో పూర్తిచేశారు. మర్నాడు సాయంత్రం పురప్రముఖులకు టీ పార్టీ విందు, మేజువాణీగూడా జరిగాయి. ఈ

—శేషం 7 వ పేజీలో



175 అడుగుల ఎత్తునవున్న సారవలు ఎక్కి నాగార్జునసాగర్ ఆనకట్టపై ట్రకారాతో కాంక్రీట్‌ను క్రుమ్మరిస్తున్న అమెరికా రాయబారి శ్రీ గాల్‌బ్రెయిత్

గ్రామ్సు : భారత్ * టెలిఫోన్ : 44.

కమ్మని కాఫీకి - సువాసన వక్కపొడికి

★ రెడ్డీస్ కాఫీపొడి

★ భారత్ వక్కపొడి

పేరు - ప్రఖ్యాతి చెందినవి.

: విక్రేతలు :

పి. కోటారెడ్డి, బి. తిరుపతిరెడ్డికంపెనీ

ట్రంకురోడ్డు—కావలి

పెండ్లికట్నం రూ 74.

శ్రీ మనుబోలె సిద్దయ్యనాయుడుగారు, తన కుమారుడు ఆయుష్మంతుడు రామయ్యకు-సౌభాగ్యవతి లీలాకుమారికి 14 తేది చీరాలలో జరిపిన వివాహ సందర్భంలో రూ. 58 లు—

మాముడూరు, శ్రీ సిద్దన వెంకటసుబ్బారెడ్డి, తన కుమారుడు చిరంజీవి రమణారెడ్డికి-కృష్ణవేణికి, 17 తేది నెల్లూరులో జరిపిన వివాహాన్ని పురస్కరించుకొని రూ 16 లు—

'జమీన్‌రైతు'కు విరాళాలు యిచ్చి సాయపడినందుకు ధన్యవాదములు.

నూత్న వధూవరులకు భగవంతుడు ఆయురారోగ్యైశ్వర్యాలు ప్రసాదించుగాక.

—సం. జ. రై.

జమీన్‌రైతు

శ్రీ శుభకృత్ ఆశ్వయుజ బహుళ షష్టి శుక్రవారం 19-10-1962

సరిహద్దుల రక్షణ

ఈశాన్య సరిహద్దున మన భూభాగంలోకి చొచ్చుకుని వచ్చిన చైనా వారిని తరిమికొట్టమని ఆజ్ఞాపించారు ప్రధాని శ్రీ నెహ్రూ. రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్‌గూడా అంత దృఢంగానే మాట్లాడారు. భారత ప్రభుత్వ ఈ వైఖరిని ప్రజలు అభినందిస్తున్నారు. హర్షిస్తున్నారు, సమర్థిస్తున్నారు.

శ్రీ నెహ్రూ ఈ వైఖరిని ఏనాడో అవలంబించ వలసింది కాని వారు యింతకాలం తొందరపడ లేదంటే; ప్రతిపక్షాల, ప్రజల విమర్శలను, అపవాదులను భరించారంటే, కారణం చైనాపట్ల సానుభూతివలనగాదు; ఈనాడిచ్చిన ఆజ్ఞను అనాడివ్వలేక గాదు; చైనావారికి తమ స్వస్థానం చూపించగలిగిన శక్తి సామర్థ్యాలు గలిగిన సైన్యం కొరతవలనగాదు;—కాని శాంతిసామరస్యాలతో ఈ సమస్యను పరిష్కరించు కోవాలనే చిత్తశుద్ధితో గూడిన సంకల్పమే, ప్రధాని శ్రీ నెహ్రూకు యింతకాలం ఓర్మిని కలిగించింది. భారత ప్రభుత్వం యింతకాలం, యింత సహనాన్ని ప్రదర్శించి, విధిలేని పరిస్థితుల్లో సరిహద్దుల సంరక్షణకై ఈనాడుఆజ్ఞాపిస్తే, అదిగూడా కొన్ని విదేశీవర్గాలలో అపోహలకు దారితీసినదంటే, శ్రీ నెహ్రూ ఈ విషయంలో చాల వివేకవంతంగా, దూరదృష్టితో వ్యవహరించారనే చెప్పవలసివుంటుంది.

లడఖ్ ప్రాంతంలో వేలాది చదరపుమైళ్ళ భారత భూభాగాన్ని దిగమ్రింగిన చైనా, తూర్పున మెక్‌మహన్ రేఖను వుభయదేశాలమధ్య తాత్కాలిక సరిహద్దుగా సమ్మతించిన చైనా, ఒక్కసారి తూర్పున గూడా దురాక్రమణకు పూనికొనినదంటే, అందులో బ్రహ్మాండమైన కుట్ర, దురాలోచన వున్నట్లు స్పష్టమవుతున్నది. చైనా ఇంత విపరీతంగా ప్రవర్తించినా, ఇండియా సహనాన్ని కోల్పోలేదు; దుడుకుపడలేదు. దాదాపు నెలరోజులకుపైగా సంప్రతింపులతో ఈ సమస్యా పరిష్కారం సాధ్యమేమోనని వేచిచూచింది; ప్రయత్నించింది. చైనా విషయంలో ఈ సామరస్యవైఖరి నిష్ప్రయోజనమని తెల్సుకున్న తర్వాతనే, ఈ వైఖరిని అవలంబించడం జరిగింది.

ఇంతకాలం బలముండి, శక్తివుండి, సమర్థతవుండి గూడా చైనావారిని యెదుర్కొనే స్వేచ్ఛలేక, చేతులు ముడుచుకొని కూర్చొనవలసి వచ్చినందుకు సరిహద్దుల కాపలాకు నియుక్తులైన సైనికులు ఖిన్నులైవుంటారు; వారిలో పరవళ్ళు త్రొక్కిన వుత్సాహం, వుద్రేకం దిగజారిపోయి వుంటాయి. అప్పటికీ భారత సైనికులు తమశక్తిని చైనా వారికి కొంతకుకొంత చవిచూపక పోలేదు. ధోలా ప్రాంతంలో—భారత ప్రభుత్వ ఆజ్ఞకు ముందుజరిగిన ప్రథమ సంఘర్షణ—నూరుమంది చైనావారిని హతంగావించి, వారి విజృంభణను అరికట్టగలిగారు. చైనా సైనికుల సామర్థ్యం విషయంలో ప్రగల్భాలు పలికిన "పీపుల్సుచైనా" పత్రికకు ధోలా సంఘటన చక్కనిసమాధానం.

ఈశాన్య సరిహద్దున మనకంటే చైనా వారు అనుకూల పరిస్థితుల్లో వున్నారని; వారు మనకంటే ఎత్తైన ప్రదేశంలో తిష్ఠవేయడమేగాక, అందిపుచ్చుకొను విధంగా సమీపములో స్థావరాన్ని కల్గివున్నారని; వర్షాకాలం సమీపిస్తున్నదని శ్రీ నెహ్రూ వెలిబుచ్చారు. అంటే, శత్రువును వెనుకకు నెట్టడం సులభసాధ్యంగాదని, గురుతరమైనదని వారిభావం. ఎంతకష్టమైన చైనా దేశభక్తి ప్రపూరితులైన భారతసైనికులు—రక్షణ మంత్రి వాక్రుచ్చినట్లు చివరి రక్తబిందువు వున్నంతవరకు, చివరి తుపాకి చేతిలో కలిగినంతవరకు—పోరాడగలరు, త్యాగాలుచేయగలరు, భారత భూభాగాన్ని రక్షించగలరు. అందులో సందేహమేమీలేదు.

చైనాతోయుద్ధానికిగాకపోయినా, మన సరిహద్దుల సంరక్షణలో సైనిక చర్యలకు పూనుకున్న నెహ్రూ ప్రభుత్వం వెనుక యావద్భారత జాతి ఒక్క వ్యక్తిగా నిలువవలసివున్నది. రాష్ట్రపతి డాక్టరు రాధాకృష్ణన్ వెలిబుచ్చినట్లు అందరూ పార్టీభేదాలను విస్మరించవలసివున్నది. అంతేగాదు, స్వల్పవివాదాలను, సమస్యలను కట్టిపెట్టవలసివున్నది. దేశ సరిహద్దుల సంరక్షణలో సైనికులు ప్రాణాలు ఒడ్డుతున్న ఈ విషమ సమయంలో ప్రభుత్వాధినేతల దృష్టిని మర్చగల, ప్రభుత్వశక్తిని వికేంద్రీకరించగల ఏ చర్యకు ఎవరు పూనుకున్నా అది దేశద్రోహమే కాగలదు. యిది భారతీయులకు చావుబ్రతుకుల సమస్య. వారి దేశభక్తికి, సమైక్యతా శక్తికి గీటురాయి. తాము నిజమైన భారతీయులుగా రుజువుచేసుకొనవలసిన క్లిష్టసమయం. ఎంతటి త్యాగాలకైనా వెనుకాడదగని పరీక్ష సమయం. జైభారత్ అన్నదొక్కటే నేడు భారతీయులకు కావలసిన నినాదం

మన రాజకీయాలు

.... మా పరిశీలకుడు ....

శ్రీ జయప్రకాష్.

సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాష్ నారాయణషష్టిపూర్తి సభలు 11 తేదిపాట్నాలోను ఢిల్లీలోను, వారి పరోక్షంలో, జరిగినవి. డాక్టరు రాజేంద్రప్రసాద్, శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి, పోటిపెద్దలు ఆయా సమావేశాలలో పాల్గొని శ్రీ జయప్రకాష్‌ను అభినందిస్తూ మాట్లాడారు.

శ్రీ జయప్రకాష్‌ది సేవాత్యాగమయ జీవితం. రాజకీయాలలో వారిస్థాయి శ్రీ జవహర్లాలుతో పోల్చదగినది. స్వయం సంపాదనతో వున్నతవిద్యాకృషికి ప్రయత్నించిన శ్రీ జయప్రకాష్ ఎన్ని విశ్వవిద్యాలయాలు మారినా డిగ్రీకి నోచుకొనలేదు. కానియిటీకి పదివత్సరములు వున్నవారికంటే పదిరెట్లు జ్ఞానార్జనచేసి రాజకీయాలలో ప్రవేశించినవ్యక్తి శ్రీ జయప్రకాష్. కాంగ్రెసులో సోషలిస్టు వేదికను నెలకొల్పి వామపక్షీయులకు ఆశాజనకుడుగా వుండిన నాయకుడు శ్రీ జయప్రకాష్. కాంగ్రెస్‌లోనే ఒక భాగంగావుండిన కాంగ్రెస్ సోషలిష్టుపార్టీని కాంగ్రెస్‌నుండి విడదీసిన జయప్రకాష్ ఆ పార్టీలో వుండలేకపోవడమేగాక, అసలు రాజకీయాలకుగూడా దూరంగావడం, దురదృష్టకరమైన సంఘటన. శ్రీ జయప్రకాష్ నిష్క్రమణంతో, ప్రజాస్వామ్య వామపక్షంగా మంచి భవిష్యత్తును పొందగలదనుకున్న సోషలిస్టుపార్టీ, ప్రజాసోషలిస్టుపార్టీగా మారి, క్రమంగా క్షీణిస్తున్నది. ప్రజాసోషలిస్టుపార్టీనుండి శ్రీ జయప్రకాష్ వంటి నాయకులు వీడిపోకుంటే, అభ్యుదయభావాలు గలవారికి, ఇటు కాంగ్రెసు, అటు కమ్యూనిస్టుపార్టీలు తప్ప దిక్కులేదనే దుస్థితివుండేదిగాదు. భారతదేశంలో కాంగ్రెస్ - కమ్యూనిస్టేతర ప్రజాస్వామ్య అభ్యుదయపక్షం లేకుండాపోయిందంటే, ఆబాధ్యతలో ఎక్కువభాగం శ్రీ జయప్రకాషే వహించవలసి వుంటుందేమో! సర్వోదయంకంటే, శ్రీ జయప్రకాష్ సముచితస్థానం, సోషలిస్టు వుద్యమంలోనేనని అభిప్రాయం పెక్కుమందిలో ఏర్పడింది.

సర్వోదయంలోవున్నా, మరిదేనిలో వున్నా, శ్రీ జయప్రకాష్ నిర్దిష్టమైన రాజకీయాభిప్రాయాలు కలవారు. కాంగ్రెస్ సోషలిస్టుపార్టీలో కమ్యూనిస్టుల వంచనకు గురియైన శ్రీ జయప్రకాష్, కమ్యూనిస్టుల శాశ్వతవ్యతిరేకిగా మారినారు. ఏ విషయములోనైనా, ఎవరితోనైనా రాజీ వుంటుందేమోగాని, శ్రీ జయప్రకాష్‌కు, కమ్యూనిస్టులతోమాత్రం రాజీలేదు. రాజకీయాలకు అతీతంగా వుందామనుకున్నా, శ్రీ జయప్రకాష్‌ను, ఈ ఒక్క విషయంమాత్రం వుండనీయదు. టిబెట్ విషయంలో యిది ప్రస్ఫుటమైంది. 1942 విప్లవ వీరుడు శ్రీ జయప్రకాష్. ఆ మహోద్యమంలో శ్రీ జయప్రకాష్‌వలె బ్రిటిష్‌వారి దమననీతికి గురియైనవారెంతోమంది వుండారనుకోము. రాజకీయాలలో అంతటి చైతన్యవంతమైన, విప్లవకరమైన పాత్రను వహించిన శ్రీ జయప్రకాష్ రాజకీయాస్త్ర సన్యాసం చేసారంటే, స్వతంత్రజ్ఞులకుగాని అది సాధ్యపడని విషయం.

—ఈనాడు శ్రీ జయప్రకాష్‌ది అజాతశత్రుస్థానం. బహుశా కమ్యూనిస్టులకు మినహా, తక్కిన అందరికి వారిపట్ల పూజ్యభావం వుంటుంది. ఈనాడు శ్రీ జవహర్లాల్‌వంటి మహానాయకులకు సలహా చెప్పగలిగిన మహావ్యక్తి శ్రీ జయప్రకాష్. స్వార్థరాహిత్యము, సచ్ఛీలము, త్యాగమయమైన సేవాజీవితము, రాజీయెరుగని ఆదర్శములు, ఉత్తమదేశభక్తి శ్రీ జయప్రకాష్‌ను భారత రాజకీయాలలో ఋషితుల్యుని గావించినవి. వారు ఈనాటైనా రాజకీయాలలో తిరుగాప్రవేశించి దేశ భవిష్యత్ నిర్మాతలలో ఒకరుగావాలని ఆకాంక్షించేవారిలో ఈ పరిశీలకుడు ఒకడు.

షష్టిపూర్తి సందర్భంలో శ్రీ జయప్రకాష్‌కు మా శుభాకాంక్షలు.

కమ్యూనిస్టుల పాత్ర

సరిహద్దు సంరక్షణకు భారతప్రభుత్వం తీవ్రమైనవైఖరినే అనుసరించ నిశ్చయించింది. ఈ సమస్యకు సంబంధించి ఇక స్తబ్దతంటూ వుండదు; ఇటో ఇటో తేలిపోకతప్పదు. అరురోజుల నిస్తబ్దతతర్వాత ఈశాన్య సరిహద్దులో ప్రారంభమైనపోరు, తీవ్రంగా మారినా ఆశ్చర్యం వుండదు. నాయకులు దీనిని అందోళనచెందవలసినంత తీవ్రమైనదికాదని చెప్తున్నా, దీని అంతం ఎప్పటో ఎప్పుడో వూహించలేము.

ఈ క్లిష్ట సమయంలో దేశందృష్టి, ప్రజలశక్తి సమైక్యంగా ఈ సమస్యపై కేంద్రీకృతం కావలసిన అవసరం అంత ఇంతగాదు. గృహచ్ఛిద్రాలు, రాజకీయ స్వార్థాలు ఎచ్చటా పెరుగకుండా తల ఎత్తగూడని అత్యవసర పరిస్థితి. ప్రజలను చైతన్యవంతులనుచేసి ఎట్టి అవాంతర పరిస్థితులనైనా ఎదుర్కొనుటకు సంసిద్ధులను చేయవలసిన సమయమిది.

కాని ఇలాంటి పరిస్థితి దేశంలో వున్నదా? అని ప్రశ్నించుకుంటే, పూర్తిగాలేదేమోననిపిస్తుంది. మొదటివిషయం ప్రజలు ఈ అత్యవసర పరిస్థితిని, గుర్తించారా అనేది సందేహం. సరిహద్దు సంరక్షణ తనది అది ప్రతిఒక్క భారతీయుడు భావిస్తున్నారా అనేదిగూడా అనుమానమే. చైనా దురాక్రమణ తీవ్రతను, వున్నంతగానైనా, ప్రభుత్వం ప్రజలకు చెప్పలేకపోవడం దీనికి ఒకకారణం కావచ్చు; కాంగ్రెస్ అంతటి ప్రధానమైన రాజకీయ సంస్థ ఈ విషయంలో చేయవలసినంత ప్రచారంచేయకపోవడం మరొక కారణం కావచ్చు. కారణాలు ఏమైనా, ఈ విషయంలో ప్రజలు పూర్తిగా కండ్లు తెరవలేదేమోననిపిస్తుంది.

రాజకీయపార్టీలలో అన్ని ప్రభుత్వ అండన నిలువగలవా అంటే, అ ఆశగూడ కనుపించడం లేదు. ఈ వారంలో కమ్యూనిస్టు పత్రికలు, ముఖ్యంగా వారి తెలుగుదినపత్రిక వైఖరిని గమనించినతర్వాత — కలుగడంలేదు. ఈ వారంలో, సరిహద్దు రక్షణలో భారత సైన్యానికిచ్చిన ఆదేశాన్నిగూర్చిన ప్రధాని ప్రకటన మొదటిపుటలో ప్రధాన శీర్షికగా ప్రకటించని దినపత్రికలేదు—ఒక్క 'విశాలాంధ్ర' తప్ప! అట్లనే ప్రధాని ప్రకటనను హర్షిస్తూ, ప్రభుత్వవైఖరిని సమర్థిస్తూ సంపాదకీయాలు వ్రాయని పత్రికగూడా లేదు—ఒక్క "విశాలాంధ్ర" తప్ప!! దేశంలో ఇంతకంటే ప్రధానమైన విషయం ఏమున్నది? కాని 'విశాలాంధ్ర'కు, దానికి సంబంధించిన మిత్రులకుమాత్రం అది అప్రధానమైన విషయంగానే కనబడినట్లుంది. లేకుంటే, 'కేరళ అద్భుతమైనట్ల ప్రకటనలను; అదనపు భూమిశిస్తు, బంజర్ల సత్యాగ్రహాలను; అబ్కారీ ఉద్ఘాటనలను; ఆహారధాన్యాల వ్యాపారాన్ని ప్రథమ పుటలో పతాక శీర్షికలుగా అలంకరించుకొని వుండలేదు. అంతేగాదు, చైనా దురాక్రమణకు సంబంధించి, చైనా ప్రభుత్వ ప్రకటనలు పొందినంత ప్రాముఖ్యతను ప్రాధాన్యాన్ని, 'విశాలాంధ్ర'లో, భారత ప్రభుత్వ ప్రకటనలు పొందడంలేదు. ఇవంతా గమనిస్తే, ఈవివాదంలో కమ్యూనిస్టుల వైఖరిని అనుమానించ తప్పదంలేదు.

కమ్యూనిస్టు పార్టీలో ఈ సమస్యకు సంబంధించి భిన్నాభిప్రాయాలున్నవి; ఈ విషయమై, అంతరంగికంగా విభేదాలని, బహిరంగంగా అపార్టీ చీలినట్లు కనుపించిందిగూడా. అభిప్రాయభేదాలున్నా, భిన్నవర్గాలున్నా, కమ్యూనిస్టుపార్టీమాత్రం భారతప్రభుత్వ విధానాన్ని బలపరుస్తూ వస్తున్నది. అందులో మెక్‌మహన్ రేఖ రెండుదేశాలమధ్య న్యాయమైన హద్దుగా కమ్యూనిస్టుపార్టీ ప్రకటించింది. అలాంటప్పుడు, ఈనాడు ఆ న్యాయమైన సరిహద్దును అతిక్రమించి, చైనా, భారతభూభాగంలోకి చొచ్చుకొని వచ్చినా వ్యతిరేకంగా ఒక్కమాట అనలేదన్నా; ఆ దురాక్రమణను ప్రతిఘటించుటకు పూనుకున్న భారతప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థించక పోవడమూ, కనీసం తమపత్రికలలో అవార్తకు ప్రాధాన్యత నివ్వకపోవడమూ చూచినప్పుడు; కమ్యూనిస్టులు చైనా-భారతదేశాలలో ఎవరికి అనుకూలురో వూహించుకోవడం కష్టంగాదు.

చైనా దురాక్రమణకంటే ప్రమాదకరమైనది ఈ విషయంలో ప్రదర్శిత మవుతున్న కమ్యూనిస్టుల ధోరణి. భారతప్రభుత్వం బయట శత్రువులకంటేముందు, ఇంటిలో ఈ శత్రువులను వేయికండ్లతో కనిపెట్టి వ్యవహరించకుంటే, వుపద్రవం తప్పదు. భారతీయరక్తం నాడులలో ప్రవహించే కమ్యూనిస్టుపార్టీ సేవకులైనా, దేశస్వాతంత్ర్యానికి సంబంధించిన ఈ విషయంలో, తమ నాయకులు, తమ పత్రికలు అనుసరిస్తున్న విపరీత ధోరణిని గమనించవలసిందిగా మాత్రం కోరుతున్నాము.

ఈశాన్య సరిహద్దువలెనే, లడఖ్ ప్రాంతంలోగూడా చైనావారికి బుద్ధి చెప్పటకు భారతప్రభుత్వం పూనుకొనవలసి వున్నది. ఈ ధర్మయుద్ధములో చైనా పరాజయం గావటం, భారతదేశం తనదేశ హద్దులను భద్రపరచుకోవడం తథ్యం.

జనవాణి

నిరుపయోగంగావున్న పాలేరు కాలువ

నెల్లూరుజిల్లా కందుకూరు తాలూకాలోని పాలేరు బిట్రగుంట సద్దయిస్టానల్ స్కీముపని దాదాపు అంతయూ పూర్తి అయినది. ఈ కాలువ మద్రాసు-కలకత్తా రైలుమార్గమును, మద్రాసు వైపునుండి 165-166 మైళ్ళ మధ్య దాటవలసి వున్నది. రైల్వేలైనుక్రింద అండరుబ్రిడ్జి నిర్మాణమునకు పి. డబ్ల్యు. డి. డిపార్టుమెంటువారు రెండుసంవత్సరముల క్రిందటనే మంజూరు చేసివున్నారు. కాని రైల్వే డిపార్టుమెంటువారు ఈ పనిని యిప్పటికి పూర్తిచేయనందున, దాదాపు 20 లక్షలు ఖర్చుచేసి నిర్మించిన ప్రాజెక్టు నిరుపయోగమైపోవుచున్నది. ఈ స్కీముక్రింద 7, 8 గ్రామాదుల భూములు సాగు కావలసివున్నవి. ఈ సంవత్సరము యిప్పటికి వర్షాలులేనందున వేసినపైర్లు మలమల మాడిపోవుచున్నవి. రైతులు నానా యిక్కట్లుపాలు గావలసివచ్చుచున్నది.

కాన దక్షిణరైల్వే డివిజనల్ సూపరెంటెండెంటువారు (విజయవాడ) వెంటనే ఈ పరిస్థితిని గమనించి ఈ రైల్వే అండరు బ్రిడ్జి నిర్మాణమును త్వరలో పూర్తి అగునట్లు చూడగోరుచున్నాను.

పాకల—వి. వి. నరసింహాచార్యులు,
బి. ఏ., యల్ యల్. బి.

ఇదీ లోకవృత్తం

లోకసంచారి

* చైనా-పాక్ భాయీల ఏకపాట
* ఆశావాదిగా అమెరికాను వీడిన రాజాజీ
* స్వరాజ్యాన్ని పొందిన యుగాండా
* ఇక అరబ్ లీగ్ గతి ఏమి?

ఇండియా - చైనా తగాదా శాంతియుతంగా పరిష్కారం కావడం సోవియట్ రష్యా అభీష్టమని రష్యా విదేశాంగమంత్రి ఐరాస స్థావరం నుండి ప్రకటించాడు. మనమీ కొరకే మాట, గొప్పకొరకేదెబ్బ అన్నారు.

• • •

చైనా - పాక్ భాయీభాయీ (ఇండియా - చైనా భాయీ, భాయీ కాలేదని మన ప్రధానమంత్రి అనేవాడు. పంచశీలను చైనా ఆదరించలేదుగనక పూర్వయుగాల మధ్య పంచశీలఒప్పందం చేసిన్నారాయన) అంతమైనతర్వాత స్నేహంచేత వారూ వీరూ, వీరు వారూ అయినారు. ఇద్దరూ ఒకేపాట నేర్చుకున్నారు.

ఇండియాసేనలు తమసరిహద్దులు దాటివస్తున్నవి గనక వాటిమీద దెబ్బతీయడానికి తాము సిద్ధమౌతున్నారట.

మనదేశంలో ఇటీవల తలయెత్తిన విచ్ఛిన్నకరశక్తులవలన కలిగిన అపకారం తొలగిపోయి, దేశంఅంతా ఏకమై కృషి చేయడానికి చైనా-పాక్ ఆర్భాటాలు మనకు సాయపడగలవు.

• • •

నేపాళపు మహేంద్రునికి మహాకోపం వచ్చింది మనమీద. తన నియంతృత్వాన్ని చెక్కుచెదరకుండా వుంచడానికి మనం సాయపడకలేదని ఆయన ఫిర్యాదు!

మన విదేశాంగనీతి యింతకుముందెన్నడో దూరదృష్టితో నేపాళానమన్య అనేది లేకుండా తేసుకోవలసినది.

ఆ నిర్లక్ష్యానికి ఫలితం మనమీద కారాలు మిరియాలునూరే ప్రదర్శనలు, చైనా ఆర్థికసాయంతో నేపాళంలో అనేక నిర్మాణాలు ఆరంభం.

నేపాళాన్ని వివిధంగా మన విదేశాంగ కార్యాలయం కట్టుకొనివస్తుందో చూడవలసియున్నది.

• • •

పాకిస్తాన మళ్ళీ జనవాక్యం కాశ్మీరులో నిర్ణయంకావలెనని ప్రతిపాదించినది. జనవాక్యసేకరణ సూత్రం ఆక్షేపణీయం కాదు. కాని కాశ్మీరు దురాక్రమణను మానుకొని, ఐరాసతీర్మానాన్ని అమలుపరచి, జనవాక్యసేకరణ కావలెనని పట్టుబట్టి వుంటే, అంతవని జరిగేది. దానిఫలితం ఆ పరిస్థితిలో పాక్ సేనకు కొంతసంతృప్తిని కలిగించివుండేది. కాశ్మీరంతా పాక్ సేనకుపోయినా, మనమూ బాధపడే వారముకాము. పోకున్నా, పాక్ సేన బాధపడవలసిన అవసరం లేకుండేను. ఆ కథ వేరుగావుండేది.

• • •

ఐరాస కార్యదర్శిగా వుంటున్న థాంట్ సోవియట్ రష్యా ఆదరానికి పాత్రుడని స్పష్టమైనది. కాని ఐరాసకార్యదర్శి కార్యాలయం త్రిసభ్యప్రాతినిధ్యం వహించవలెననే ప్రతిపాదనను పునః రష్యా చేసింది.

కాని దీనికు థాంట్ తిరిగి ఎన్నికగావడాని రష్యా ఆక్షేపించకపోవచ్చును.

• • •

రాజాజీ ఆశావాదిగా అమెరికాను వీడెను. అంతఃవర్తి ఆయనచెప్పిన వంగ తులనుబట్టి, అమెరికా ఆయనవలలో పడ లేదు. ఇంకా యోచనచేస్తూవున్నది కెన్నెడీ ప్రభుత్వం. ఈలోగా, రష్యన్లు తమ ప్రతిపాదనలనుగూర్చి నెమ్మదిగా పునఃపరిశీలనచేసేవిధంగా రాజాజీ రష్యాపైవైఖరిపై వ్యాఖ్యానించినాడు. క్రుశ్చెవ్ తో సంప్రదింపులకు ఇది మార్గముకావచ్చును. ఆ సంప్రదింపులు పూర్తికానున్నప్పుడే అమెరికా ప్రజాభిప్రాయం అణ్వస్త్రప్రయోగ నిషేధ విషయంలో కెన్నెడీప్రభుత్వపు ధోరణికి ఎక్కువ సహాయకరంగా వుండవచ్చును.

మొత్తాన రాజాజీ పర్యటనవలన రష్యా, అమెరికాలు అణ్వస్త్రప్రయోగాల నిషేధ విషయంలో చాలా తక్కువ అభిప్రాయ భేదాలను కలిగివున్నట్లు తేలింది.

• • •

యుగాండా (తూర్పుఆఫ్రికా) అక్టోబరు 9 న స్వరాజ్యాన్ని పొందినది. ఇది ద. ఆఫ్రికాప్రజలకొన్నిగాని, మధ్యఆఫ్రికా సమాఖ్యనుగాని గుర్తించదు. కారణం ఇది నల్లవారిఅంతవే తెల్లవవులూలు.

కాలగమనాన్ని ద. ఆఫ్రికా గుర్తించడమునేదు. దానిని మళ్ళీ రామన్నోడ్లలోకి తెస్తే బాగుంటుందని మాజీ బ్రిటిష్ సేనాధిపతి మాంట్ గోమరీ అన్నది యిందుకనే కాబోలు!


ఈ క్రొత్త ఆఫ్రికా స్వతంత్రరాజ్యానికి బ్రిటిష ఒకకోటి నలభైలక్షల పౌన్లు సహాయంగాయిస్తుంది. దానితో పంచవర్షప్రణాళిక ఒకటి ఆరంభమవుతుంది. అమెరికా 20 లక్షలడాలర్లను సాయంగాయిస్తుంది.

• • •

ఇండియా, మెక్సికో కలిసి ఆకలిమీద యుద్ధంచేస్తాయి. ఈకాలంలో జరగవలసిన యుద్ధం యిటువంటిదే.

అమెరికాఖండంలో, కెన్నెడీ రాజ్యపు దిగువను మెక్సికో వున్నది. కమ్యూనిజంగాక, క్యాపిటలిజంగాక, స్వతంత్రంగా ప్రగతిపూర్వకమైనమార్గం మెక్సికోరాజ్యానికి అవలంబనీయమైనది. దీనిపద్ధతిని అనుసరిస్తేనే అఖండంలో సరియైనమార్పు జరుగుతుంది. అట్టిమార్పును ప్రోత్సహించవలెనని కెన్నెడీరాజ్యపు తాపత్రయం. 'ప్రగతికిపొత్తు' అనేపథకాన్ని లాటిన్అమెరికా (అమెరికాఖండపు దేశాలను, కెన్నెడీ రాజ్యపు దిగువనువున్న వాటినన్నిటినికలిపి ఈపేరున పిలుస్తారు) పద్ధతులకోసం కెన్నెడీప్రభుత్వం సిద్ధంచేసింది.

కాని, ఆ పెద్దసీమలోని రాజ్యాల ప్రభుత్వాలు 'ప్రగతి'కి సిద్ధంగాలేవు, పొత్తుకు సిద్ధమే. ఇదొక పెద్దసమస్య.



గంటకు 17650 మైళ్ళ వేగంతో, 9 గంటల 13 నిమిషాలలో 1 60.000 మైళ్ళు గగనంలో భూమిచుట్టూ ఆరుసార్లు ప్రదక్షిణాలుచేసి పసిఫిక్ మహాసముద్రంలో దిగిన షిర్రా సురక్షితంగా పడవమీదకు చేర్చబడుతున్నారు.

ఈలోగా ఎర్రటివారి చేయూతవలన క్యూబావంటిదేశంలో కాస్ట్రోరాజ్యంవంటిది తలయెత్తితే కెన్నెడీరాజ్యానికి తలవేదన గాదు అవుతుంది.

కాస్ట్రో మహాయాంవంటిది యెక్కడా రాకూడదనే తలంపుతోనే 'ప్రగతికిపొత్తు' పథకాన్ని కెన్నెడీరాజ్యం తయారుచేసింది.

• • •

అల్జీరియా ఐరాస ఆశీర్వాదాలతో ఐరాసలో ప్రవేశించింది. బెన్ బెల్లా ఐరాస స్థావరంనుండి క్యూబావెళ్ళి, కాస్ట్రోతో ముచ్చటించి వస్తాడు- వీరిద్దరి స్నేహం పాతది. కాస్ట్రో పోరాటం, బెల్లా పోరాటం విమోచనాత్మకమైనవి. అంతేగాక ఉభయులు పాశ్చాత్యరాజ్యాలకు విరోధులు. వీరు కమ్యూనిస్టులు కారు, ఎన్నడూ కాబోలరు. కాని ఎర్రటి ప్రపంచం యొక్క సాయంపొంది తమ దేశాలను వృద్ధికి తేవలెనని ఉభయుల అభిలాష.

• • •

అయూబ్ ఖానుకు అంతవంతలతో వనివున్నది. అందువలన ఇస్లాందేశాల సంయుక్త అనే ఒక వేదికను నిర్మించవలెనని కుతూహలపడినారు. ముస్లిందేశాలన్నీ విన్నవిగాని ఉత్సాహం చూపలేదు. కాని, మలయాప్రధాని అబ్దుల్ రహమాన్ చాకి స్తాలాతో కలసి కృషిచేయడానికి అంగీకరించాడు.

కాశ్మీర్ గొడవలో ఆయనను కొంత సాయపడవలసిందని అయూబ్ ఖాన్ కోరినట్లున్నది. ఆయన మనకు స్నేహితుడు, సన్నిహితుడు. ఆయన కాశ్మీర్ విషయంలో మనకూ-పాక్ వారికీ ఏవిధంగా తోడ్పడగలడో చూడవలసియున్నది.

• • •

యెమెన్ లో కొత్తగా వచ్చిన ప్రభుత్వానికి హాయిగా నిద్రపట్టడంలేదు. తన వైపు నాజర్ ప్రభుత్వం గట్టిగా నిల్చినట్లుగానే, రాజవంశీకులవైపున సౌదీ అరేబియా నిల్చిందని తెలుస్తున్నది.

సిరియా రాజ్యం యెమెన్ లోని కొత్త ప్రభుత్వానికి సాయపడుతున్నదట. ఏమైనప్పటికీ యెమెన్ పేరుతో, ఈజిప్టు-సౌదీ అరేబియాల అంతరంగిక కలహాలన్నీ బయటపడినవి.

ఇక అరబ్ లీగ్ గతిఏమి? అరబ్ దేశాలన్నీ ఒకటనీ, ఆసియా దేశాలన్నీ ఒకటనీ, ఆఫ్రికాదేశాలన్నీ ఒకటనీ భావించడం పొరబాటు.

• • •

బ్రిటిష్ లేబర్ పార్టీ ఉమ్మడి మార్కెట్ లోకి ఇంగ్లండును బోరీలు తీసుకువెళ్ళే పద్ధతిని తన మహాసభలో ఖండించింది. టోరీ పార్టీ ఉ. మార్కెట్ ప్రవేశాన్ని ఆమోదించినది.

మాక్మిలన్ అభిప్రాయంలో ఉ. మార్కెట్ లోకి బ్రిటిష ప్రవేశమే కాము

—కొరవ 11 వ పేజీలో

భూమిశిస్తు చట్టంపై కేరళ హైకోర్టుతీర్పు ఇతర రాష్ట్రాలకు హెచ్చరికకాగలదా?

1961 లో శాసనసం గామించబడిన కేరళ భూమిశిస్తు చట్టం రాజ్యాంగ విరుద్ధమైనదనీ, అది చెల్లనేరదని కేరళ హైకోర్టు యిచ్చిన తీర్పు చాలా ప్రాముఖ్యమైనది. ఈ చట్టంలో, భూమిపై పన్నువిధించే సందర్భంలో పాటించవలసిన ప్రాథమిక సూత్రాలు ఎట్లా నిర్లక్ష్యం చేయబడినవో కేరళ హైకోర్టు తీర్పులో ఎత్తిచూపబడ్డాయి. భూమిపై ఆదాయం లభించినా లభించకపోయినా, ఆభూమి సారవంతమైనదైనా కాకపోయినా, భూధాములందరూ విధిగా పన్నుచెల్లించి తీరాలని ఈచట్టంలో నిర్దేశింపబడింది. రివెన్యూఅధికారుల ఉత్తరువులపై అప్పీలు చేసుకోడానికి ఈ చట్టంలో అవకాశంలేదు. భూముల వర్గీకరణ విషయంలో ప్రభుత్వం దఖలుపరచుకున్న అధికారంగూడ ఆక్షేపణీయమైనదనీ; యిట్లా యీ చట్టంలోని అనేకాంశాలు సబబుగాలేవని కేరళ హైకోర్టు అభిప్రాయపడింది.

ఇటీవల ఇతర రాష్ట్రాలలో రూపొందించబడిన భూమిశిస్తు హెచ్చింపు చట్టాలవంటిదే. ప్రణాళికాపథకాల నిర్వహణకు ఆర్థిక వనరులను సమకూర్చే ఆతురతతో కేరళ ప్రభుత్వం పై భూమిశిస్తు చట్టాని రూపొందించింది. భూమి ఇతర ఆస్తుల వంటిదికాదు. రైతులు భూమిని ప్రాణప్రదంగా చూసుకుంటారు. న్యాయసూత్రాలనతిక్రమించి భూమిమీద ప్రభుత్వం పన్నులు విధించడాన్ని రైతులు సహించరు. భూమిపై అదనపుభారాన్ని మోపడం న్యాయసమ్మతం కాదని రైతులవాదం. రైతుల వ్యతిరేకతనుగూడ పరకుజేయక, భూమిపై అదనపుశిస్తులు విధించుటతో, భారతరైతాంగం విపరీతమైన అసంతృప్తికి

ఈవారంలో మనదేశం

గురైనది. ఒకవేళ అదనపు పన్నులను విధించ దలచినప్పుడు, సమాజంలో అన్ని వర్గాలపై ఆ పన్నులభారం పడేట్లు చూడకుండా, కేవలం రైతులమీదనే పన్నులభారం వేయడం సమంజసంకాదనే వాదాన్ని కేరళ హైకోర్టు అంగీకరించడం గమనార్హం. కేరళ హైకోర్టు తీర్పు శిస్తులు హెచ్చించిన యితర రాష్ట్రాలకు హెచ్చరిక కాగలదు.

సద్వినియోగమైన సాయం

మొదట గోధుమ సరఫరాతో 1951 జూన్ లో ప్రారంభమైన అమెరికా సాయం, తర్వాత వివిధరూపాలలో, యిప్పటికి రు. 2 వేల కోట్లయింది. ఈ సహాయమంతా సద్వినియోగమైనదా? లేదా? అనే మీమాంస కూడ లేకపోలేదు. ఇటీవల పదిరోజుల పర్యంతం, అమెరికా సహాయంతో నిర్మితమౌతున్న దేశాభ్యుదయ పథకాలను తనిఖీ చేసివచ్చిన అనంతరం ఢిల్లీలోని అమెరికా రాయబారి ఆచార్య జె. కె. గాల్ బ్రెత్ ప్రకటనే అందుకు సమాధానం కాగలదు. అమెరికా యిస్తున్న సహాయాన్ని భారతదేశం సమర్థనీయంగా సద్వినియోగపెట్టుకుంటున్నట్లు శ్రీ గాల్ బ్రెత్ చెప్పారు. తాను సందర్శించిన ప్రాజెక్టుల నిర్మాణములో (అందులో నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఒకటి) ప్రజల ఉత్సాహోత్సాహాన్ని అమెరికా రాయబారి ప్రశంసించారు. భారతదేశంలో విశేషంగా అభివృద్ధి కొనసాగుతున్నదనీ, దేశం పారిశ్రామికంగా అభివృద్ధినొందుటకు మంచి పునాదులుఏర్పడుతున్నవనిగూడ శ్రీ గాల్ బ్రెత్ అన్నారు.

ఈ సందర్భంలో యిటీవల దేశంలో ఏర్పడిన రవాణా యిబ్బందులు, విద్యుచ్ఛక్తి కొరతలు, దేశాభ్యుదయ కృషికి అటంకాలని తెలుసుకున్న శ్రీ గాల్ బ్రెత్ విద్యుదుత్పత్తిని ఇనుమడింపజేసుకోనుటకు దాదాపు 9 కోట్ల రూపాయలు ప్రాంతే విద్యుత్ పథకానికి అమెరికా సహాయం అందజేయవలదిందని ప్రకటించడం ముదావహం. అంతేకాదు అధికాహారోత్పత్తికి, విద్యుదుత్పత్తికి, సాంకేతిక విద్యాభివృద్ధికి ముమ్ముందు అమెరికా సహాయం ఇనుమడించగలదనిగూడా శ్రీ గాల్ బ్రెత్ ప్రకటించారు.

భారతదేశం పారిశ్రామికంగా అభివృద్ధిగావడం అమెరికాకు ఇష్టంలేదనీ, మన దేశం శాశ్వతంగా వెనుకబడివుండడమే అమెరికా అభీష్టమని మన కమ్యూనిస్టులు చేస్తున్న విమర్శలకు గాల్ బ్రెత్ పై ప్రక

—కొరవ 11 వ పేజీలో

**** 1963 మార్చి పరీక్షలకు ****
19-10-1962 తేది నుండి శిక్షణ ప్రారంభము
ముఖ్యముగా ఇంగ్లీషు - లెక్కలు - సైన్సులలో ఉత్తమ శిక్షణ

శ్రీ వాణీ ట్యుటోరియల్ కాలేజి,
51, (మంటపాలు) ఆచారివీధి-నెల్లూరు (స్థా. 1960)
D. శ్రీనివాసరావు, డైరెక్టరు.   D. వెంకట్రావు, M.A., ప్రిన్సిపాల్.

P. U. C., 7-వ ఫారం, మెట్రిక్.,
S. S. L. C. 6-వఫారం, 2 నుండి 5 ఫారంలకు
అన్ని సబ్జెక్టులు - అన్ని గ్రూపులు — బాలికలకు ప్రత్యేక తరగతులు.

ఇతర జిల్లాలు

మా సేవ మీకు అవసరమను కుంటే మా భవిష్యత్తు తేల్చండి

రాయలసీమ గ్రామోద్యోగుల విజ్ఞప్తి

కర్నూలు అక్టోబరు 31 తేది నాటికైనా గ్రామోద్యోగుల భవిష్యత్తును గురించి ప్రభుత్వం నిర్ణయించాలని, లేనియెడల పూర్వస్థితిని కొనసాగించుటకు కానివ్వరియెడల తగుచర్య లను గైకొనాలని-రాయలసీమ గ్రామోద్యోగుల మహాసభ తీర్మానించింది. గ్రామోద్యోగులపై కోర్కెను ప్రభుత్వం మన్నించనిచో, ప్రభుత్వానికి తమ సేవలు అవసరం లేదని భావిస్తున్నట్లుగా, గ్రామోద్యోగులు నిర్ణయించుకోవలసి వస్తుందని పై తీర్మానంలో హెచ్చరిక గావించబడింది.

ఈనెల 12వ తేది కర్నూలులో 17వ రాయలసీమ గ్రామోద్యోగుల మహాసభ జరిగింది. రెవెన్యూబోర్డు ప్రథమ సభ్యుడు శ్రీ కె. యం. ఉన్నితన్, కర్నూలు జిల్లా కలెక్టరు శ్రీ గురుదాస్, జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి, శాసన సభ్యుడు శ్రీ టి. కె. ఆర్. శర్మగారలు మహాసభలో పాల్గొన్నారు.

రాయలసీమ గ్రామోద్యోగుల సంఘ కార్యదర్శి శ్రీ వై. సంజీవరావు అతిథులకు, ప్రతినిధులకు స్వాగతం చెప్పారు. ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ కె. సోమసుందరంగారు, గౌరవసభ్యుడు శ్రీ ఉన్నితన్‌గారికి స్వాగతాభినందన పత్రం సమర్పిస్తూ, సుప్రీంకోర్టు తీర్పువల్ల గ్రామోద్యోగుల వ్యవస్థలో అస్థిరత్వం ఏర్పడిందని చెప్తూ, ఉన్నితన్ కమిటీ సిఫార్సును ప్రభుత్వం ప్రకటించి, గ్రామోద్యోగుల భవిష్యత్తును తేల్చివేయాలని కోరారు.

మహాసభలో శ్రీ ఉన్నితన్ ప్రసంగిస్తూ గ్రామోద్యోగుల భవిష్యత్తును గురించి ప్రభుత్వం సానుభూతితో పరిశీలిస్తున్నదని, వారికి తగున్యాయం సమకూర్చ ప్రయత్నిస్తున్నదని చెప్పారు. గ్రామోద్యోగుల వంశపారంపర్యపు హక్కును రద్దుచేస్తూ సుప్రీంకోర్టు యిచ్చిన తీర్పు కారణంగా, ఏ గ్రామోద్యోగినిగాని ఉద్యోగంనుండి ప్రభుత్వం తొలగించలేదని చెప్పారు. గతేడు జరిగిన భూమిశిస్తులు, తక్కావి బకాయిల వసూళ్లు ఉద్యమంలో రెండుసార్లు రు. 5½ కోట్లు వసూలయిందంటే గ్రామోద్యోగుల సహకారంవల్లనే నన్నారు శ్రీ ఉన్నితన్. తమ కార్యకలాపు గ్రామోద్యోగులు సక్రమంగా నిర్వహించకపోతే ప్రభుత్వ కార్యాలు కుంటుపడగలవని శ్రీ ఉన్నితన్ చెప్పారు.

కలెక్టర్ శ్రీ గురుదాస్, జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ యమ్. సుబ్బారెడ్డి, శ్రీ శర్మ, శ్రీ యన్. అరుణాచలం శ్రీ కె. లక్ష్మణరావు ప్రభృతులుకూడ సభలో ఉపన్యసించారు.

కె. సి. కెనాల్ ఆయకట్టు అభివృద్ధి

కడప-కర్నూలు కాల్వ ఆయకట్టు అభివృద్ధిని గురించి, తత్సంబంధమైన ఉద్యోగులతో రెవెన్యూబోర్డు ద్వితీయ సభ్యుడు శ్రీ ఎం. టి. రాజుగారు గత 11 తేది కర్నూలులో సమాలోచనలు జరిపారు.

కె. సి. కెనాల్ క్రింద 2 లక్షల 78 వేల ఎకరాలకు నీటివసతి సదుపాయం కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని చెప్తూ, గత ఏడాది 2 లక్షల ఎకరాలు సాగైనవని, యీసంవత్సరం 2 లక్షల 25 వేల ఎకరాలు సాగుబడి చేయ ప్రయత్నిస్తున్నామని, వచ్చేఏడు లక్ష్యించిన ఆయకట్టునంతటినీ సాగుబడిచేయించగలమని శ్రీ రాజుగారు పత్రికలవారితో చెప్పారు.

తిరుపతి వార్తలు


సాంకేతిక విద్యాసంస్థలలో మెడ్యూల్డు తరగతులు, షెడ్యూల్డుజాతుల విద్యార్థులకు మాటికి 20 వంతుల స్థానాలను రిజర్వు చేయాలని, అనంతర్యంలో వారికి ప్రి-ఆర్మీ షిప్ కోచింగు యివ్వాలని అఖిలభారత షెడ్యూల్డుతరగతులు, జాతుల కమీషనర్ గారి సమ్యులర్ సిఫార్సు చేసింది, యీమధ్య తిరుపతిలో సమావేశమైన శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ సిండికేట్ దర్చించి, పై సిఫార్సుతో తాము ఏకీభవిస్తున్నట్లు చెప్తూ, అట్టివిద్యార్థులకు ఒకఏడాది అదనంగా శిక్షణయివ్వడం ప్రయోజనకరమని భావిస్తూ, విద్యాప్రమాణానికి తక్కువగా వున్న షెడ్యూల్డుతరగతులు, జాతుల విద్యార్థులకు హైస్కూలులోనే ప్రత్యేక ఏర్పాట్లను పెట్టి శిక్షణ యివ్వడం బాగుంటుందని సూచిస్తూ తీర్మానించింది. దీనివల్ల అదనపు ఆర్థిక భారంపడుతుందని స్పష్టంచేసింది.

* * *

ఉప్పునేలల్లో, చవిటినేలల్లో, వేరుశనగ వేస్తే పంట ఎట్లా దిగుబడి అవుతుందో తేల్చే పరిశోధనకు శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీతో జరిపేటందుకు అమెరికా వ్యవసాయ శాఖ తన పి. యల్. 480 నిధులనుండి సుమారు రు. 1 లక్ష 50 వేలు అయిదేండ్లు సహాయక గ్రాంటుగా శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీకి యివ్వదలచింది.

—కొరవ 8 వ పేజీలో

అశోకా రాయల్ టాల్కం పౌడర్ డీలక్స్



మాతనోత్సాహానికి, మరులు గొలుపు పరిమళానికి, వేలాది సినీ తారలు, సౌందర్యవతులు ఈ అపూర్వమైన రాయల్ టాల్కం పౌడర్ డీలక్స్‌ను ఉపయోగించి, వారి సౌందర్యమును పెంపొందించుకొనుచున్నారు.

విజయా కెమికల్స్ 35, క్లైవ్స్ రోడ్డు - ప్రశాన్వాకం - మద్రాసు-7.

స్టాకిస్టు: రామా ఏజన్సీస్ - నెల్లూరు.



స్టీమ్‌లాంచినుండి నాగార్జునసాగర్ నిర్మాణాన్ని చూస్తున్న అమెరికా రాయబారి అచార్య గాల్ బ్రెయిత్. వారికి కుడివైపు చీఫ్ ఇంజనీరు శ్రీ జఫర్‌అలీ, ఎడమవైపు ఇరిగేషన్ మంత్రి శ్రీ పి. సి. సుబ్బారెడ్డిగారలు గలరు.

గాంధీజం - భౌతికవాదం

మానవుడుగా పరిపూర్ణత్వమును పొందిన మహనీయుడు

మానవుని పుట్టుకనుండి నేటివరకూ అతని జీవిత పునాదులు, ప్రతిక్షణం అతడు చేసే ప్రయత్నాలు, వత్తిడి హింసపై ఆధారపడివున్నాయి. మానవసమస్యల పరిష్కారమునకు మార్గములు హింసపై ఆధారపడి హింసద్వారానే పరిష్కారమవుతాయను కొన్నట్లయితే ఫలితాలు విధ్వంసపూరితంగా వుంటాయి. యీ సత్యమును సుదీర్ఘ మానవ చరిత్ర రుజువుచేసింది. దీనినే కారల్ మార్క్స్ "మానవచరిత్ర అంతా వర్గపోరాటాల చరిత్ర" అన్నాడు. సృష్టిలో ప్రతిజీవి బలిష్ఠ్యమునకు బలిఅయిపోవడం చూస్తున్నాము. ఒక ప్రాచీన జీవశాస్త్రజ్ఞుడు అన్నట్లు "బలం కలిగితేనే బ్రతుకు." అంటే దుర్మార్గంమాత్రమే జయిస్తుంది అనేది ప్రకృతిసహజమైన జీవిత సూత్రమేమో అనే సందేహం కలుగుతుంది.

యీ సూత్రాల సహజానహజముల సంగతటుంచి, జట్టిక్రమంలో కనుపించిన సత్యము, ప్రయోజన ఫలితం ఏమిటో పరిశీలించినట్లైతే దానికి స్పష్టమైన మార్గము లను పరిశీలించవచ్చు. ఆ మార్గములను పరిశీలించి వాటి ఫలితం ఎట్లా వుంటుందో వూహించడం కష్టమేమీకాదు. మానవుడు బానిసత్వమునకు వ్యతిరేకంగా ఘోరమైన పోరాటం సాగించాడు. రక్తసిక్తంతో లోకం నిండిపోయింది. ప్రస్తుతసాగించిన పోరాటం బానిస విధానానికి తిరుగుబాటే. మానవ స్వాతంత్ర్యమునకు, నిరంకుశత్వమునకు వ్యతిరేకంగా సాగిన సంకుల సమరంలో చిందిన పవిత్ర మానవ రక్తమునుండే వైభవ పుత్రుడున్నుదయించాడు. కాని, ఫలితం ఏమిటి? బానిసత్వానికి అనాదిరంగు అంతస్థానమైంది. కాని మానవస్వేచ్ఛ విస్తరించలేదు. దాని స్థానంలో భూస్వామి-కౌలుదారు పద్ధతివచ్చింది. భూమిపై-యజమానికి మానవులు బానిసలయిపోయారు. తిరిగి రక్తపాతం, తిరుగుబాట్లు జరిగాయి. రాజరికాలకు వ్యతిరేకంగా సాగిన తిరుగుబాట్లతో లోకం రక్తసిక్తమయింది. ఫలితం ఏమిటి? దానిస్థానే పెట్టుబడిదారు - కార్మికుడు పుట్టుకొచ్చారు. ఫ్యాక్టరీ-యజమానికి మనిషి బానిసయ్యాడు. తిరిగి భయంకర తిరుగుబాట్లు సాగాయి. ఇట్లా సాగిన మానవసంఘాల సమరద్యాయంలో మానవ అశ్మశిథిలాలనుండి వినిపించిన విలాపం దినదినం ఎక్కువై "స్వేచ్ఛ-సోదరత్వం-సమానత్వం" అనే అజేయ మానవకోర్కె. అది సాధించబడిందా? ఏనాటికి అందలేదు, రక్తపు మడుగులనుండి ఒక కొత్తవర్గం తలఎత్తింది. కల్లోలిత మానవలోకంలో దశాయించగలిగిన దౌర్జన్యం చేయగలిగిన, ముఠా లేక వర్గం అధికారము హస్తగతం చేసుకొంది. అధికారింపుంటే అస్తిపై యాజమాన్యంవస్తుంది. అస్తి-అధికారం అగోచర కవలపిల్లలు. అర్థాన్నసృష్టి ప్రారంభంనుండి నేటివరకూ ఒకవర్గం చేతిలో, అల్పసంఖ్యాకుల హస్తములలో, అధికారం, అస్తి చిక్కిపోయినవి. ప్రపంచం ఎన్నిమార్పులు చెందినా, ఎన్ని వేషాలు ధరించినా ఈ ప్రాథమికస్వభావం మారలేదు. ఇట్టిమార్పును సంస్కరణలను వివరించను శాసించను శాశ్వత సత్యములని లోకంచేత నమ్మించను అనేక సిద్ధాంతములు జరిగాయి, జరుగుతున్నాయి.


> ### శ్రీ జి. సి. కొండయ్య
> (శాసన సభ్యుడు)
>
> *
>
> పశ్చిమ గోదావరిజిల్లా పాలకొల్లులో గాంధీజయంతి సందర్భంగా, గాంధీ మిత్ర బృందం ఆధ్వర్యాన ఉపన్యాసాలు ఏర్పాటు చేయబడినవి. దానికి ఆహూతులైన నెల్లూరు శాసన సభ్యుడు శ్రీ జి. సి. కొండయ్య 'గాంధీజము-భౌతికవాదము'ను గూర్చి వుపన్యసించారు. రాజకీయ నాయకుడుగా, మానవుడుగా, తత్వవేత్తగా గాంధీజీని గూర్చినవారి వుపన్యాస సారాంశాన్ని వ్యాసరూపంగా ఇచ్చుట యిస్తున్నాము. —సం. జ. రై

మతాలను తీసుకోండి: ప్రతిమతానికి ఒక సిద్ధాంతం. అన్ని సిద్ధాంతాలకు దైవ సమ్మతంవుందనటం, అన్నిమతాలు దౌర్భాగ్య మానవవిముక్తికి విలపించడం జరిగింది. విచిత్రమైన విషయమేమిటంటే-మానవవిముక్తికని బయలుదేరిన యీ మతాలు వాటి పరిణామంలో మానవసంహారమునకు కారణమయ్యాయి. వీటిస్థానంలో నేటి ఆధునిక ప్రపంచంలో రాజకీయ పార్టీలు,సిద్ధాంతములు పనిచేస్తున్నాయి. ప్రతి సిద్ధాంతానికి మానవుని శ్రేయస్సే మూలంగా కనుపిస్తుంది. అంతేకాదు అదొక్కటే పీడిత మానవాళికి మోక్షమార్గమని, అదొకటే చరిత్రశాసనమని, విధికృతమని సిద్ధాంతులు చెప్పుతుంటారు.

మానవునిపేరుతో వినిపించే ఈ సిద్ధాంతములకు మనిషి పునాదికాకుండా పోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. మానవుడు అనే ప్రాణి ఏమిటి? అతడి నిగూఢ ఆలోచనలు, బాహ్యప్రవర్తనలు, ఆశలు, కోరికలువగైరా లక్షణాలు ఏమిటి? ఏ ప్రేరేపణ అతనిని ప్రతుకుకొరకు ప్రోత్సాహిస్తుంది? అనే ప్రాథమిక,మూలసూత్రాలపై సిద్ధాంతముని విస్మరించినంతకాలం అతడి సమస్యలకు పరిష్కారసూత్రాలు ప్రకటించడం హాస్యాస్పదంగా కనుపిస్తుంది.

లోకమంతా మిథ్యఅని, అర్థలోకంలో జీవితమే స్వర్గమని; మానవుడు అస్వతంత్రుడని, నిమిత్తమాత్రుడని, ఈలోకంలో అతడి బ్రతుకు భారం విధిశాసితమని ఒక తత్వం. మనిషిఅంటే సృష్టిలో అన్నిజీవులవలె మట్టే. రెండు కీలకప్రేరేపణల సమ్మేళనమని, అవి ఆకలి విషయవాసనలని, అనివార్యత్వా ప్రసారం. పుట్టుకనుండి వినిపించిన, కనుపించిన మతాలు, శాస్త్రాలు, తత్వాలు శుద్ధ తప్పిదాలని, సృష్టి రహస్యమునకు కీలకమును కనిపెట్టామని భౌతికవాదులు చెప్పుతారు. వీరి వాదముయొక్క సంపూర్ణ నామధేయం "గతితార్కిక భౌతికవాదం". దీనిప్రకారం సమాజస్వరూపమును, సమాజమునకు మూలమైన మానవుని పుట్టుకను చరిత్ర శాసిస్తుంది. యీ భాగమును చారిత్రాత్మక మెటీర్యలిజం అంటారు. దీని

—కొరవ 8వ పేజీలో



★ త్రాగుడు - తలుపూరులో చావు, చంద్ర శేఖరపురం అల్లరి, తెట్టుపేట దాడి

★ 74 ఏండ్ల తర్వాత సూళ్లూరుపేట పంచాయతీకి స్వంతభవనము

★ పొదిలి, నలదలపూరు కాంగ్రెస్‌సభలు

తలుపూరు త్రాగుడు చావు

మితిమీరి త్రాగడం మూలంగా, భీమవరం సుబ్బారెడ్డి అను గనికార్మికుడు, 4 వ తేది, గుంటెఱగిపోలు అకాలమరణానికి గురియైనాడు. అతనివయస్సు 35 సంవత్సరాలు. అతనిది సిద్ధవటంకాలనీకా దిన్నవ రెడ్డిపల్లె.

పైకాగనుల ప్రాంతంలో త్రాగుడు ప్రైవరివిహారం చేస్తున్నది. దీనివల్ల అవినీతి, అక్రమాలు, వ్యాధులు, చావులు ఎక్కువై పోయినవి. ప్రొహిబిషన్‌శాఖ దీనినిరికట్టడము అవసరం.

—యం. వి. సుబ్బారెడ్డి.

చంద్రశేఖరపురం త్రాగుడు

గత 30 వ తేది మా శానససభ్యుడు, సమితి అధ్యక్షులైన శ్రీ వులి వెంకటరెడ్డి మాగ్రామం విచ్చేసివుండగా, వారిసమక్షంనే గ్రామపెద్ద లా పొలీసుఅసీనరుత్రాగి అల్లరి చేయడం, శ్రీ వెంకటరెడ్డి ఆ విషయాన్ని పొలీసుకు రిపోర్టుచేయడం జరిగింది. కాని, దానిమీద ఈనాటివరకు యిలాంటిచర్యా లేదు. చంద్రశేఖరపురంలో విచ్చలవిడిగా సాగుతున్న త్రాగుడును, పొలీస్ నిర్లక్ష్యానికి యిదొక సాదృశ్యంమాత్రమే.

ఈ త్రాగుడుమూలంగా ఈ పొరెస్టు ఆఫీసరు తన కార్యకలాప నిర్వహణలో అక్రమంగాను, అవినీతికరంగాను ప్రవర్తిస్తున్నారు. ఇతనివిషయంలో పొరెస్టు శాఖాధికారులు చర్య తీసుకోవడమేగాక; ప్రొహిబిషన్‌శాఖవారు ఈ గ్రామంలో త్రాగుడునిరోధానికి గట్టిచర్యలు జేయాలని కోరుతున్నాను.

—కానపాటి నారాయణస్వామి,
పంచాయతి అధ్యక్షుడు.

సూళ్లూరుపేట వార్తలు

పంచాయతి 10 వేలు, పరిషత్తు వికాశము 10 వేలు -మొత్తం 21 వేల రూపాయలతో నిర్మింపబడిన పంచాయతి కార్యాలయ భవనానికి, సమితి అధ్యక్షుడు శ్రీ వై. రామకృష్ణారెడ్డిగారు, విజయదశమి రోజు, ప్రవేశోత్సవం జరిపారు. పాత కాంగ్రెస్‌వాది శ్రీ యాగంటి రామలింగం పంచాయితీ అధ్యక్షుడు శ్రీ అరవపూడి రామచంద్రారెడ్డిగారి దూరదృష్టిని, విజ్ఞతను పొగడు శ్రీ చిత్తూరు మి. నాగయ్యగారు అభివర్ణించారు. ఈ సందర్భంలో జరిగిన సభకు పంచాయతిమరొకమాజీఅధ్యక్షుడు, ఆంధ్ర ఛేంబర్ ఆఫ్ కామర్సు సభ్యుడు అయిన శ్రీ కాళంగి రాజగోపాల్‌గారు అధ్యక్షత వహించారు. శ్రీ ఈశ్వరవాక వేణుగోపాలరెడ్డి, ఏ. డి. ఓ. శ్రీ యస్. నరేంద్రనాథ్, శ్రీ యాగంటి రామలింగం గారలు ప్రసంగించారు.

74 ఏండ్లుగా అద్దెకొంపలో వుంటున్న పంచాయతికి స్వంత భవనమునకల్పించిన అధ్యక్షుడు శ్రీ రామకృష్ణారెడ్డి అభినందనీయుడు.

* * *

సూళ్లూరుపేట ప్రొహిబిషన్ సబ్ ఇన్‌స్పెక్టరు తన సిబ్బందితో, పులిందేరి కుప్పం పంచాయతి అధ్యక్షుడు శ్రీ వై. వెంకట్రస్వామిరెడ్డి వగైరా స్థానిక పెద్దల సహకారంతో, తెట్టుపేటగ్రామంపై ప్రొహిబిషన్ దాడిజరిపి, సారాయిని, సారాయి పూటను పట్టుకొని, కేసులు పెట్టారు. సూళ్లూరుపేట ప్రాంతంలోనూడా గ్రామస్థులు తగినవిధంగానే పొలీసులతో సహకరిస్తే, త్రాగుడు కొంతవరకు నిరోధింపబడే అవకాశముంటుంది. —మా. వి.

పొదిలిలో ప్రెసిడెంట్లు

జిల్లాపరిషత్తు, జిల్లాకాంగ్రెస్ అధికార ద్వయం 4 వ తేది పొదిలివిచ్చేసి ప్రొటోకాల్ పాఠశాలలో సభ పెట్టారు. పరిషత్తు అధ్యక్షుడు కొందరు సమితి ప్రెసిడెంట్లకు ఉపాధ్యాయులను బదిలీచేయడం తప్ప వేరొకపని వున్నట్లులేదని, గ్రామాభివృద్ధికి తమ సహకారం కోరడం లేదని, వ్యాఖ్యానించారు. జిల్లాకాంగ్రెస్ అధ్యక్షులు గ్రామాభివృద్ధికి ముకారహితమైన ఐక్యతను అవసరమని సెలవిచ్చారు. సరిపురి నలుగోలు కాగున్నది. కాని, నిత్యంమాకాతత్వంతో అనుదినప్రజాసమస్యలపట్ల, ఇతరులకు సీటులుకెవ్వడం కాగలేదు. పొదిలినందిఅభివృద్ధిప్రణాళికల్ని పరిషత్తు అధ్యక్షుడు సహాయపడినాడు. తమపర్టీ గాని కాంగ్రెసువాదంను అణగద్రొక్కుటకు కాంగ్రెస్-కమ్యూనిస్టు ఐక్యరంగాలను శ్రీ నంజీవరెడ్డి ప్రోత్సాహించారు. పొదిలిలో



కె. పి. ఆర్. బ్రదర్స్ అల్లుళ్లు, అడపదడపులు
ఎడమనుండి కుడికి: సౌభాగ్యవతి ఇందిర–శ్రీ ఇస్కా రాధాకృష్ణారెడ్డి: శ్రీ ఆళ్ల రామచంద్రారెడ్డి–సౌభాగ్యవతి శేషమ్మ

ఇన్ని కాంగ్రెససభలు జరుపుటకు, కాంగ్రెస్ శాసనసభ్యునికి స్థానంలేకుండా జేసారు. అందువల్లనే, కమ్యూనిస్టు కాశిరెడ్డి సేవలను అవసరంగా భావించుకుంటున్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుణ్ణి, కాంగ్రెసు శాసన సభ్యుడు చేస్తున్న సేవను ప్రస్తావించలేమి? అని ప్రేక్షకులలోకరు పలుతో ప్రశ్నించడం గూడా జరిగింది. ఇప్పటికైనా ఈ నాయకులు ఈ రాజకీయాలను మానుకోవడం తమకు, పంచకు శ్రేయస్కరమని మనవి.

పై 4 వ తేది సమావేశం పూర్వయాత్ర సందర్భంగా జరిగినట్లు తెలుస్తున్నది. నిజమైన పాదయాత్ర అనాటిరాత్రి పదిగంటలప్పుడు సమితి ఆఫీసుముందు ప్రారంభ్యు ముగా పరకు మాత్రమే జరిగింది. తక్కినదంతా కార్టూనే!

—గుడిపాటి సాంబశివరావు.

నలదలపూరు స్కూలు

శ్రీ అనం సంజీవరెడ్డి, శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి, శ్రీ కోడూరు శ్రీనివాసులు రెడ్డిగారలు తమ పదయాత్రసందర్భంలో 4 వ తేది నలదలపూరు విచ్చేసారు. పరిషత్తు సభ్యుడు శ్రీ ఒక్కపు వీరనరసింహులు నాయుడుగారు వీరికి తనగృహంలో అల్పా హారవిందుజేసారు. తదనంతరం బడిలో స్కూలులో సభ జరిగింది.

సభకధ్యక్షత వహించిన శ్రీ అనం సంజీవరెడ్డి పురపస్సహిస్తూ కందుకూరు కాశ అభివృద్ధికి, రాళ్ళపాడు ప్రొజెక్టునిర్మాణానికి నర్సరీయ ఒక్కపు వెరుమాళ్ళయ్యనాయుడు గారు కారణమని; అవిధంగానే వారి వారసుడైన శ్రీ వీరనరసింహులునాయుడుగూడా నిస్వార్థసేవపరుడని, పదవులను సైతము త్యాగము చేయగల్గిన విశాలహృదయులని, అందుచేతనే వీరికి నెల్లూరుజిల్లా పరిషత్తులో ఎలాంటి పదవి లేకపోయినా ప్రముఖస్థానము వుండగలదని వాక్కుద్ధారు.

శ్రీ చంద్రశేఖరరెడ్డిగారు మాట్లాడుతూ ఈ గ్రామంలో మాధ్యమిక పాఠశాల ఏర్పడడానికి కారకుడు శ్రీ వీరనరసింహులునాయుడుగారని చెప్పారు.

విశేషంగా వృద్ధులు హాజరైన ఈ కార్యక్రమాన్ని ఇంత చక్కగా ఏర్పాటుచేసిన పంచాయతి అధ్యక్షుడు శ్రీ ఆళ్లాట సెరు మాళ్యగారి శ్రీరాములు ఎంతైనా అభినందనీయులు. —సోమరాజుపల్లి వెంచయ్య.

* * *

జిల్లాపరిషత్తు ఉపాధ్యక్ష వాగ్దానం చెల్లించకపోవడం అసంతృప్తి, కారణ శ్రీ వీర నరసింహులు నాయుడుగారిలో వుండివుండే,

—కొరవ 10వ పేజీలో

పెండ్లిండ్లు

*** చిత్రగుప్తుడు ***

వింజమూరు వివాహాలు

ఒక సాధారణ కానసనసభ్యత్వాన్ని నెజవి, మరువపా వ్యవస్థందంగా చదలుబడున్న ధాంజనవు కాంగ్రెస్‌దాది, సమ్మతబుద్ధుడు శ్రీ కాశం వెంకటరెడ్డి - జిల్లాపరిషత్తు సభ్యురాలు శ్రీమతి వెంకటరమణమ్మ దంపతులు, తమ ప్రథమ పుత్రిక సౌభాగ్యవతి వెంకటలక్ష్మిని, చదవుల్లో పెద్ద కెట్టబట్టెవాని శ్రీ యిల్లం తిరిపాలుకెట్టిగారి పుత్రుడు శ్రీ నారాయణరెడ్డికి; తమ ద్వితీయపుత్రిక సౌ. వెంకటసుబ్బమ్మను, అత్మకూరు తాలూకా రాపులకొట్టంవాసి శ్రీ మలిరెడ్డి పిచారెడ్డిగారి పుత్రుడు శ్రీ గోవిందరెడ్డికి యిచ్చి, వింజమూరులో శ్రీ చెన్న కేశవస్వామి ఆలయమున, 8 వ తేది వివాహాలు జరిపారు.

సుధేష్ణ–శ్రీరాం

నెల్లూరు న్యాయవాద ప్రముఖుడు శ్రీ నంగం జానకిరామయ్య తన కుమార్తె సౌభాగ్యవతి సుధేష్ణ బి. ఏ., బి. టి., డిల్లీలో కాబినట్ సెక్రిటేరియట్ ఉద్యోగి శ్రీ శ్రీరామ్ ఎం. ఏ., ఎల్. ఎల్. బి. (డాక్టర్ శ్రీ వి. విశ్వనాథ్‌గారి కుమారుడు)గారికిచ్చి తిరుపతికొండమీద శ్రీ వెంకటేశ్వరుని సన్నిధిన 10 వ తేది వివాహమహోత్సవం జరిపారు.

రామయ్య–లీలాకుమారి

జిల్లాకాంగ్రెస్ ప్రముఖుడు, సామాన్య వ్యవసాయకుటుంబీకుడు, సేవాభావయుతుడు, 'లేదు' అను మాట ఎరుగని వదాన్యుడు, గూడూరు మునిసిపాలిటీ వ్యవస్థాపకుడైన శ్రీ పసుపులేటి సిద్ధయ్యనాయుడుగారి పౌత్రుడు శ్రీ రామయ్యకు, చిరంజీవాస్తవ్యులు గల్లిరైతు శ్రీ అబ్బు రామనాథంగారి పుత్రిక సౌభాగ్యవతి లీలాకుమారికి 14 వ తేది సాయంకాలం చీరాలలో వధువుయింట పాణిగ్రహణ మహోత్సవం జరిగింది. వివాహానికి హాజరైన నాయుడుగారి గూడూరు, నెల్లూరు బంధుమిత్ర అభిమానుల బృందమే అసంఖ్యాకంగా వుండినది.

* రాజకీయ అతిరథులలో, సేవాపక్షిల్లో, మంచి తనంలో పరుడు శ్రీ రామయ్య, శ్రీ సిద్ధయ్యనాయుడుగారికి అన్నివిధాలా తగిన

—కొరవ 10 వ పేజీలో

సమితులు : సమాజసేవ

తోటపల్లిగూడూరు

తోటపల్లిగూడూరు సమితి అధ్వర్యాన గ్రామసహాయకుల శిక్షణ శిబిరం 6 వ తేది నుండి మూడురోజులపాటు పరకవిపూడిలో జరిగింది. శిబిరాన్ని శ్రీ ఈశ్వరవాక వెంగుగోపాలరెడ్డిగారు ప్రారంభించిందారు. వి. డి. ఓ. శ్రీ యం. యం. దస్తగిరిగారు పంచాయతీరాజ్య పాలనసూత్రాన్ని, శ్రీమతి కె. జయలక్ష్మి వి. వి., వి. ఇడి. గారు ప్రణాళికను విజయవంతం జేయటలో స్త్రీల పాత్రనుగూర్చి; యువజన సంఘ కార్యదర్శి శ్రీ పి. గోపాలరెడ్డి సమాజసేవలో యువకుల బాధ్యతలను గూర్చి చక్కగా వుపన్యసించారు. సమితి విస్తరణాధికారులు వివిధ విషయాలపై మూడురోజులు ఉపన్యాసాలు గావించారు.

ఈ శిక్షణ శిబిర సందర్భంలో పరకవిపూడి మహిళామండలివారు ప్రశంసనీయమైన ప్రదర్శనలాను ఏర్పాటుజేశారు. ఈ సందర్భంలోనే చరకా వుత్పత్తులు గూడా వైభవంగా జరిగాయి. 250 గజముల అగ్నిసుండం ఏర్పాటుజేయబడింది. శ్రీ బాయంహామండలివారు వర్జించిన, జపాను వాదికలద్వారా చక్కని కాలజ్ఞాపకాన్ని కల్గించారు.

* * *

మహిళా సంజీవశాల అసిస్టెంటు ట్రైనర్లకు శ్రీమతి కృష్ణకుమారి ఎం. కామ్ గారు తోటపల్లిగూడూరు సమితిలో చర్యలు, పరకవిపూడి మహిళామండలిని; తోటపల్లి, దిన్నెదొరుకూరు న్యూట్రిషన్ ప్రోగ్రామంను; కోవూరుపాళెం బాలసంఘ సంస్థను పూర్తిగా వినియోగించుకొని పురోభివృద్ధి చెందవలసిందిగా విజ్ఞప్తి జేసారు. —మొఖరూరు కృష్ణారెడ్డి.

వెంకటాచలం

వెంకటాచలం పంచాయతీసమితిలోని నిడిగుంటపాళెం మజరా దర్శలమిట్ట హరిజనవాడలో పాఠశాల నూతన భవనానికి జిల్లాకలక్టరు శ్రీ యం. వి. రాజగోపాల్ దావూజీ జన్మదినంనాడు ప్రారంభోత్సవం జరిపారు. శోభాయమానంగా అలంకరింపబడిన పాఠశాల ఆవరణంలో సమితిఅధ్యక్షుడు శ్రీ రామారెడ్డి దశరథరామారెడ్డి పతాకావిష్కరణం గావించారు. నిడిగుంట పాళెం పంచాయతీఅధ్యక్షుడు శ్రీ రావూరు శివరామానాయుడు అభ్యాగతులకు స్వాగతము చెప్పారు.

కానసభ్యుడు శ్రీ వేమారెడ్డి వెంకురెడ్డిగారి అధ్యక్షతన జరిగిన సభలో, సమితిఅధ్యక్షుడు శ్రీ దశరథరామారెడ్డి తన వుపన్యాసంలో, కలక్టరు శ్రీ రాజగోపాల్ గాంధీజీ ఆదుగుజాడలలో నడిచే అధికారని, సేవానిరతుడని, సౌశీల్యవంతుడని ప్రశంసిస్తూ; శ్రీ రాజగోపాల్ దావూజన్మదినంనాడు తమ సమితికి ప్రప్రథమంగా రావడం, అందులో తాతివితకు ప్రియతమమైన హరిజనవాడలో పాఠశాలభవనాన్ని ప్రారంభించడం యింతో సముచితంగా వున్నదనిచెప్తూ; చెనుకండిన తమ సమితి ప్రాంతానికి అన్నివిధాల సహాయపడవలసిందిగా విజ్ఞప్తిజేసారు.

శ్రీ రాజగోపాల్ మాట్లాడుతూ, నస్థ పూర్తిగా వినియోగించుకొని పురోభివృద్ధి చెందవలసిందిగా విజ్ఞప్తి జేసారు. పాఠశాలకు ఎకరం భూమిని ఉదారంగా విరాళమిచ్చిన దాతలను అభినందించారు. ఈ

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

రెండురోజులలో 8 పదున్లు

చిత్తకార్తెలో వర్షం దంచుకొంటున్నది. 17వ తేది రాత్రినుండి ఉరుములతో కుండ పోతగా కురుస్తున్నది. ఈ రోజు (19 తేది) గూడా ఎడతెరిపిలేదు.

17 తేది రాత్రినుండి 19 తేది పగలు 11-30 గంటలవరకు మొత్తం షుమారు 8 పదున్లవర్షం కురిసినట్లు కలెక్టరాఫీసు లెక్క ననుబట్టి తెలుస్తున్నది. 13 తేదినుండి 19 తేది ఉదయంవరకు అనకట్టవద్ద లెక్కప్రకారం షుమారు 10 పదున్లవర్షం కురిసింది.

నెల్లూరుఅనకట్టమీద 19 తేది ఉదయం నీటిమట్టం 2.03 అడుగులు.

• • •

ఈరోజు మధ్యాహ్నంవరకు అతివృష్టి వల్ల నెల్లూరు-పొదిలి, నెల్లూరు-కనిగిరి మధ్య బస్సుల రాకపోకలు ఆగిపోయినట్లు; తక్కినరోడ్లలో రాకపోకలు యధావిధిగా సాగుతున్నట్లు తెలుస్తున్నది.

జీప్ ప్రమాదంలో భక్తవత్సలం

తన జీపులో విజయవాడనుండి హైదరాబాదుకు పోతుండిన మంత్రి శ్రీ పి. సి. రెండవకుమారుడు శ్రీ ఆనం భక్తవత్సల రెడ్డి జీపు, 12 తేది సాయంకాలం, హైదరాబాదుకు 58 మైళ్ళ దూరంలో ప్రమాదానికి గురిఅై, భక్తవత్సలంరెడ్డి గారికు బలమైన గాయంతగిలి, రక్తం ఎక్కువగా నష్టమైనదని; అందులోనే ప్రయాణం చేస్తుండిన నిర్మలకాఫీవర్క్సు శ్రీ కొండారెడ్డి సోదర్లు శ్రీ రామస్వామిరెడ్డికి తలమీద రెండు గాయాలేగాక, కాలర్ బోను ఒకటి విరిగిందని; కొత్తపాళెం వాస్తవ్యులు శ్రీ దువ్వూరు శ్రీనివాసులురెడ్డికి చెంప పక్కటెముకల్లో స్వల్పంగా గాయాలుతగిలినవని తెలుస్తున్నది. ఈ ముగ్గురు ఉస్మానియాహాస్పిటల్లో చేర్చబడి చికిత్సపొందుతున్నారని, భక్తవత్సలరెడ్డికిమాత్రం బాగుగా కోల్పోయిన రక్తమునకు బదులు, వేరొకరింత రక్తమిచ్చేసారని తెలుస్తున్నది. వీరు బాగ కోలుకొంటున్నారట.

ఈ జీపులోనే ప్రయాణంచేస్తుండిన మరిఇద్దరు- శ్రీయుతులు ఎస్. హరి శ్చంద్రారెడ్డి, మంగమూరు రామకృష్ణారెడ్డి, బేల్దారి బి.డి.ఓ. శ్రీ బి. వి. కామేశ్వరరావు, మైపాడు శ్రీ పట్టాభి బాలిరెడ్డిగారి కుమారుడు రామలింగారెడ్డి- ఈ ప్రమాదమునుండి సురక్షితంగా తప్పించుకున్నారట.

నీరీజీపు 12 తేది వేకువన నెల్లూరులో బయలుదేరిందని, నాగార్జునసాగర్ వరకు శ్రీ భక్తవత్సలం డ్రైవ్‌చేసినాడని; అటర్వాత శ్రీ మంగమూరు రామకృష్ణారెడ్డి నీరింగు చేపట్టినాడని, వేగంగా పోతుండగా ఒక మలుపులో జీపుపక్కనున్న ప్రొజెక్టరు రోడ్డు ప్రక్కనున్న రాళ్ళకు తగులుకొని పడంతో ఈ ప్రమాదం సంభవించిందని తెలుస్తున్నది. జీపుబోల్తాపడ్డా శ్రీ భక్తవత్సలం బాగులో గ్రుచ్చుకున్నదని, ఎక్స్రేవారుచేసి చూసి ఒక గంటకుపైగా శ్రీ భక్తవత్సలం మిరపుండిపోయుండనిగూడా తెలుస్తున్నది.

పెద్దప్రాణగండంనుండి తప్పించుకున్న శ్రీ భక్తవత్సలంకు, తదితర మిత్రులకు మా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.

హెలికాప్టరుద్వారా తెగుళ్లమందు

విమానాలద్వారా మందుగొట్టి పైర్లను తెగుళ్ళనుండి కాపాడే కార్యక్రమం ఈ సంవత్సరం కృష్ణ, గుంటూరు జిల్లాలో జరిగింది. నెల్లూరు జిల్లాలోగూడా తెగుళ్లు ఎక్కువగా వున్నవిరాబట్టి యిక్కడగూడా అదివిధంగానే మందుచల్లించుటకువ్యవసాయ శాఖ కృషిచేస్తున్నది.

ఈ విషయంలో బుచ్చిరెడ్డిపాళెం పంచాయితీ సమితి ముందుకొచ్చిందని, ఆ సమితిలోని 5 వేల ఎకరాలకు మందు చల్లించే ప్రయత్నం జరుగుతున్నదని తెలుస్తున్నది. దీనికి ఎకరాకు పదిరూపాయలు ఖర్చుకాగలదని; ప్రభుత్వము, సరిపడ్డ దేపే సాయంపోను, రైతు ఎకరాకు నాలుగు రూపాయలుమాత్రమే భరించ వలసివస్తుందని తెలుస్తున్నది. వ్యక్తిగతంగా స్ప్రే చేయించుకోవడంకంటే, ఇది చౌకే గాక; మందు చల్లడంగూడా చక్కగా వుంటుందని వ్యవసాయశాఖవారు చెప్తున్నారు. హెలికాప్టరుతో అయితే నాలుగైదు అడుగుల ఎత్తునుండిగూడా చల్లే ఆకాశ ముంటుందట. బుచ్చిసమితేగాదు, ఇతర ప్రాంతాలవారుగూడా వ్యవసాయశాఖ కల్పిస్తున్న ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవడం బాగుంటుంది.

ఈ విమానంద్వారా మందుచల్లడం బహుశా నవంబరు మొదటివారంలో వుండవచ్చు.

శ్రీ తిమ్మారెడ్డి

మాజీమంత్రి, ఆంధ్రప్రదేశ్ ఖాదీబోర్డు కాఖ అధ్యక్షులు శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ఈనెల 25 తేది రాత్రి నెల్లూరువచ్చి; 26 తేది జిల్లాపరిషత్తుసభ్యులు, కాంగ్రెస్ వాదులు, బి. డి. ఓ. లు, పర్మినెంటు విస్తరణాధికార్ల సమావేశంలో ప్రసంగిస్తారని తెలుస్తున్నది. సమావేశసమయము, ప్రదేశము జిల్లాపరిషత్తు అధ్యక్షుడు నిర్ణయించవలసివుంది.

ట్రాఫిక్ కంట్రోలు

ఒవుకాలో, ముఖ్యంగా రాకపోకలు, జనసమ్మర్దం, వ్యాపారం ఎక్కువగానుండు ప్రాంతాల్లో, చిన్నబజారు, ట్రంకురోడ్డు, పేటలు తదితరప్రాంతములలో ట్రాఫిక్‌కంట్రోలు అధ్వాన్నంగా వున్నది. కార్లు తదితర పెద్ద వాహనాలేగాక, సైకిళ్లుగూడా రోడ్లమీద స్వేచ్ఛగాపోయే అవకాశం లేకుండా వున్నది. ఉత్తరప్రాంతమునకే ఎగుడు దిగుడు నిండివున్నాయి, నెల్లూరివారు కాపుకొనివుండే ప్రయాణికులతో, పెరిగి పోతున్న పోటీకొంగకనాలతో అరాజకంగా వుంటున్నది.

ఎస్. పి. గారూ! తమరు స్వయంగా కొంతశ్రద్ధ వహించడం అవసరం.

స్పెషల్ కోర్టు

కవ్వరాళ్లతిప్ప దొంగల గ్యాంగు కేసుల విచారణకుగా సబ్ జడ్జి శ్రీ యం. రామమూర్తిరాజుగారితో ఏర్పాటు చేయబడిన స్పెషల్ సెషన్సు కోర్టు 15 తేది నుండి విచారణ ప్రారంభించింది. మొదటికేసులో అప్రూవరుగా మారిన ఆరేటి కొండయ్య సాక్ష్యం జరుగుతున్నది. కవ్వరాళ్లతిప్ప గ్యాంగు జరిపిన ఘోర నేరాలు దాదాపు వదకొండు వున్నట్లున్నవి.

ప్రాసిక్యూషన్ పక్షంగా స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటరుగా శ్రీ యం. వి. రఘుపతిరావు; ముద్దాయిల పక్షంగా శ్రీ కె. ఎల్. నారాయణరావు, శ్రీ అన్నదాత మాధవరావుగారలు వాదిస్తున్నారు.

క్రొత్త జిల్లామునసబ్‌లు

కావలి న్యాయవాది శ్రీ యస్. వి. రమణారెడ్డి, నెల్లూరు అడ్వొకేటు శ్రీ రేబాల రామచంద్రారెడ్డిగారలు జిల్లా మునిసిఫ్‌లుగా నియమింపబడి, నెల్లూరులో శిక్షణ పొందుతున్నారు.

న్యాయమూర్తులుగా నియమింపబడిన ఈ ఇరువురు యువ న్యాయవాదులకు మా అభినందనలు.

డాక్టరు జయరామరెడ్డి

అమెరికాలోని దక్షిణ కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో ఫోటోకెమిస్ట్రీకి సంబంధించిన శాస్త్రంలో ఉన్నతపరిశోధన నిమిత్తం 1957 లో అమెరికాకువెళ్లిన శ్రీ పెరమారెడ్డి జయరామరెడ్డి, పిహెచ్. డి. డిగ్రీనిపొంది, ఈనెల 12 తేది స్వస్థానం విచ్చేసారు.

శ్రీ జయరామరెడ్డి గూడూరు వాస్తవ్యులు; మధ్యతరగతి రైతుకుటుంబీకులు; కలెక్టరాఫీసు మెజిస్టీరియల్ హెడ్‌క్లర్కు శ్రీ పి.వి.సుబ్బారెడ్డిసోదరులు. ఆంధ్రవిశ్వవిద్యాలయంలో బి. యస్‌సి. (ఆనర్సు) పదవి, యం. యస్‌సి. రిసర్చి జరిపి, అమెరికాలో ఐదేళ్ళపాటు పరిశ్రమించి, చిరుత ప్రాయంలో (25) విద్యాధికుడుగావడం విశేషం. శ్రీ జయరామరెడ్డి తాను వ్రాసిన థీసిసును, తమ సుఖాలను త్యాగంచేసి, తన వున్నతవిద్యాభ్యాసానికి అవకాశం కల్పించిన తన తల్లికి, సోదరులకు అంకితమివ్వడం ప్రశంసనీయమైన విషయం. విద్యాధికుడుగా స్వస్థానాన్ని చేరిన శ్రీ జయరామరెడ్డికి మా విజయాకాంక్షలు తెలియజేస్తున్నాము.

కాటంరెడ్డి ఆదినారాయణ రెడ్డికి సతీవియోగం

బొగోలు, కైతమ్మగుల అల్లూరు యువకుడు శ్రీ కాటంరెడ్డి ఆదినారాయణరెడ్డి గారి సతీమణి శ్రీమతి లలితమ్మ 13 తేది హఠాత్తుగా మృత్యువాతబడినట్లు తెలుస్తున్నది. ఆమెవయస్సు 23 సంవత్సరాలని, ఒక కుమారుడున్నాడని తెలుస్తున్నది.

సతీ వియోగాన్ని పొందిన శ్రీ ఆదినారాయణరెడ్డికి; పిన్నవయసులోనే కోల్పోయిన శోక సముద్రంలోవున్న శ్రీ అల్లంపాటి రమణారెడ్డిగారికి మా సానుభూతి.

గూడూరు స్టేషన్‌కు రైళ్ల రాకపోకలు

అక్టోబరు 1 తేదినుండి గూడూరు స్టేషను రైళ్ల రాక పోకల వేళలు

బండిపేరు	ఉత్తరం పోయేవి రాక	ఉత్తరం పోయేవి పోక	దక్షిణం పోయేవి రాక	దక్షిణం పోయేవి పోక
1. మద్రాసు - విజయవాడ పార్శిల్ ప్యాసింజరు	ఉ. 4-30	4-50	రా.10-40	11-00
2. మద్రాస్-హౌరా ఎక్స్ప్రెస్	మ. 11-40	12-00	మ. 12-55	1-15
3. మద్రాసు - గూడూరు ప్యాసింజరు	మ. 1-20	---	సా. ---	4-05
4. ఢిల్లీగ్రాండ్‌ట్రంక్ ఎక్స్ప్రెస్	మ. 1-55	2-05	ఉ. 9-25	9-35
5. రేణిగుంట-విజయవాడ ప్యాసింజరు	మ. 1-55	3-05	సా. 6-50	7-35
6. మద్రాసు-ఢిల్లీ జనత --	మ. 3-50	4-10	మ. 11-55	12-15
7. బిట్రగుంట - రేణిగుంట ప్యాసింజరు	సా. ---	5-45	ఉ. 10-30	12-30
8. డీలక్స్ ఎక్స్ప్రెస్ --	సా. 6-50	7-00	ఉ. 7-20	7-20
9. మద్రాస్-వాల్తేరుప్యాసింజరు	రా. 10-25	10-40	ఉ. 5-30	5-45
10. మద్రాసు - హౌరా మెయిల్	రా. 10-50	11-10	రా. 2-30	2-45

11. ఆర్కోణం - గూడూరు ప్యాసింజరు రాక రా. 8-30 పోక రా. 3-25
12. రేణిగుంట - గూడూరు ప్యాసింజరు ,, ఉ. 4-15 ,, ఉ. 7-50
13. రేణిగుంట-గూడూరు మిక్స్డ్‌బండి ,, ఉ. 10-20 ,, ---

డీలక్సుఎక్స్ప్రెస్ రాకపోకలు సోమ, శుక్రవారములందు మాత్రమే వుండును.

అధికారవర్గం

కలెక్టరు శ్రీ యం. వి. రాజగోపాల్ నవంబరు 1, 2, 3 తేదులలో నెల్లూరులో వుంటారు. ఆ మూడురోజులలో ఎవరైనా ముందు నిర్ణయించుకోవలసిన అవసరం లేకుండానే వారిని కలుసుకోవచ్చును.

• • •

రాపూరు బి.డి.ఓ. శ్రీ పి. వి. సుబ్బయ్యనాయుడు తర్లుపాడు బి. డి. ఓ. గా నియమింపబడినారు. శ్రీ సుబ్బయ్యనాయుడు రివిన్యూశాఖకు తిరుగుపోవడం, అది రద్దయి, తిరుగా బి.డి.ఓ. గానే నియమింపబడడం జరిగింది.

రాపూరు బి. డి. ఓ. గా క్రొత్తగా శిక్షణ పొందివచ్చిన శ్రీ సత్యనారాయణ నియమింపబడినారు.

దర్శి బి. డి. ఓ. గా శ్రీ పి. నరసింహారావుగారు నియమింపబడినారు.

• • •

జిల్లా హెల్త్ ఆఫీసరు డాక్టరు వై. పరబ్రహ్మారెడ్డి స్మాల్ప్ హెల్త్ క్లినిక్ హెల్తాఫీసరుగా నెల్లూరులోనే నియమింపబడి; వారి స్థానంలో జిల్లా హెల్తాఫీసరుగా వారి బావమరది డాక్టరు బి. శేషాద్రిరెడ్డి నియమింపబడినారు.

టపుకాలో సారాయి

ఒక్క పత్తేఖాన్‌పేటలోనే 5 సారాయి అంగళ్ళున్నవి, వ్యాపారము, బ్రాందు విద్యలవిధిగా జరిగిపోతున్నది. మొన్న 14 తేది ఒక సారాయి అంగడినిపోలీసు పట్టుకోగా, దుట్టుప్రక్కలవారంతాచేరి అమాంతమూకు వెళ్ళకుంటుండగా, పట్టుబడిన సారాయి, పట్టుకొబడిన వ్యక్తులు అన్యాక్రాంతం మైనారట. పోలీసు తలవంచుకొని పోయింది. పట్టుబడిన అంగడితప్ప, తక్కినచోట్ల వ్యాపారం యధావిధిగా సాగిపోతున్నదట. ఒవుకాలోగూడా ఇదిఎలాగుంటే జరగడం అవమానకరం. ప్రొహిబిషన్ పోలీసు ఏమంటుందో!

వన్యమృగ సంరక్షణ

నెల్లూరు సౌత్‌జిల్లా అటవీశాఖ అధ్యక్షవాన వన్యమృగ సంరక్షణ దినోత్సవం 11 తేది కాలేజి భవనంలో కలెక్టరుగారి అధ్యక్షతన జరిగింది. జిల్లా ఫారెస్టు ఆఫీసరు శ్రీ టి. రామచంద్రయ్య, కాలేజి జువాలజీ శాఖాధిపతి శ్రీ యస్. సుబ్బారావు, ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. సుబ్బారెడ్డిగారలు ఉపన్యసించారు. పెరియూరులోవలె వన్యమృగ సంరక్షణ కేంద్రాలు వుండాలని కలెక్టరు సూచించారు.

సమన్వయ సంఘం

జిల్లా కోఆర్డినేషన్ కమిటీ సమావేశం కలెక్టరుశ్రీ యం. వి. రాజగోపాల్ అధ్యక్షతన 17 తేది జరిగింది. జిల్లాలోని వివిధ శాఖాధిపతులు, బి. డి. ఓ. లు ఇందులో పాల్గొన్నారు. జిల్లాలో అమలు జరుగుతున్న అభివృద్ధి, సమాజ వికాస కార్యక్రమాలు సమీక్షించబడినవి. సమితులు, బ్లాకులలో తరచుగా ఇతరజిల్లా అధికారులు పాల్గొనడం ప్రయోజనకరంగా వుంటుందని కలెక్టరుచేసిన సూచన సముచితమైనది, ఫలదాయకమైనది. కార్యకలాపాల శీఘ్రపురోగతికి యిది ఎంతైనా దోహదకారిగా వుండగలదు.

మునిసిపాలిటీ

హైకోర్టు తీర్పునుననుసరించి రేట్ పేయర్సు కొందరు అప్పీలు అర్జీలు స్వయంగా దాఖలుచేయడంతో, కమీషనరుసిఫార్సుల ద్వారా పంపమన్నారని, పెండింగున్న లుగుతోడు యిది అదనపు అని పౌరులు లొకరు వ్రాస్తున్నారు.

కమీషనరు ఈ విర్ణయాన్ని విరమించిన అభిప్రాయం.

—8 రవ 7వ పేజీలా

కమ్మని కాఫీకి సువాసన వక్కపొడికి నిర్మల కాఫీ వర్క్సు, నెల్లూరు.

కమ్మని కాఫీకి సువాసన వక్కపొడికి నిర్మల కాఫీ వర్క్సు, నెల్లూరు.

నేరాలు : చావులు

స్త్రీ మానభంగం

నెల్లూరు హరనాథపురంలో కాపురముంటున్న జయమ్మ అను బ్రాహ్మణ స్త్రీ ఇంటిలో, 6 తేది రాత్రి 5 మంది రౌడీలు దూరి, ఆమెను మానభంగం గావించి, చిత్రహింసలు పెట్టారని తెలుస్తున్నది. ఈ సందర్భంలో ప్రభువులు అను ప్రభుదాస్‌ను రూరల్ పోలీస్ అరెస్టుచేసి రిమాండుకు పంపినట్లుగూడా తెలుస్తున్నది.

ఈ సంవత్సరం జనవరిలో రామలింగాపురంలో ఐక్యం రమణమ్మ అను యువతిని మానభంగం గావించి, కేసుపెట్టబడి, సబ్‌జడ్జికోర్టులో విచారణ జరిగి, క్రోసు వేయబడిన నిడుమంది ముద్దయిలలో ఈ ప్రభువులు ఒకడు. ఆ ప్రాంతంలో స్త్రీలు ఈ గ్యాంగువల్ల హడలిపోతున్నారు.

దొంగ చావు

ముత్తుకూరు సమీపం రామాపురంలో 17వ తేది రాత్రి ఒక యింటినుండి ఒక పొట్టేలును దొంగలించుకొని పోతుండిన ఎర్రా పొపయ్య అను పాత దొంగను గ్రామస్తులు తలాఒక దెబ్బ కొట్టగా ప్రాణాలువిడిచాడట. రూరల్ సర్కిల్ శ్రీ సుబ్బరామయ్యపోయి విచారించి వద్దారని తెలుస్తున్నది.

బస్సు ప్రమాదంలో విద్యార్థి మరణం

తోటపల్లిగూడూరు వాసి, యస్. యస్. ఎల్. సి. విద్యార్థి బొడ్డు వెంకట్రామయ్య (18) 11 తేది మైపాడురోడ్డు 4, 3 మైలులో నెల్లూరు–మైపాడు బస్సుక్రిందపడి దుర్మరణం పాలైనాడట.

అక్టోబరు పరీక్షలకు కూర్చున్న, తన మరొక స్నేహితునితో సైకిలెక్కిన ఇందుకూరుపేట సమీపంలోని కంద్రిగకు తన బంధువులవద్దకుపోతూ ఈ ప్రమాదానికి గురిఅయ్యాడట. బస్ డ్రైవరు గారి కాంతయ్య అరెస్టుగావింపబడి, జామీనుపై విడుదల గావింపబడినాడట.

గుళ్లపాళెం మరణం

12 వ తేది రాత్రి గాయాలతో పెద్దాస్పత్రిలో చేర్చబడిన గుళ్లపాళెం వాస్తవ్యుడు ఉప్పల లింగయ్య (60) 13 తేది వుదయం మరణించాడు. బండిమీదనుండి పడినందున చనిపోయాడని ఒకరు, దాడి–హత్య గావింపబడినాడని ఒకరు, లింగయ్య బంధువులు పరస్పర విరుద్ధంగా అభిప్రాయాలు వెలిబుచ్చారట. స్పృహలేనందున లింగయ్యవద్ద మరణవాఙ్మూలం తీసుకునే వీలులేకుండా పోయిందట. పోలీసుమాత్రం బండిమీదనుండి పడినందున మరణించినట్లు, తేల్చింది.

మర్రిపూడి బ్రాంచి పోస్టుమాస్టర్ చావు

పొదిలి తాలూకా మర్రిపూడి బ్రాంచి పోస్టుమాస్టరు ఉమ్మనబోయిన నరసయ్య, గ్రామంలో పక్షాలపడుతుండిన ఇరువర్గాల తగవు తీర్చుటకు పోయి, గాయపడి, 12 తేది మరణించినట్లు తెలుస్తున్నది.

హైదరాబాదు లేఖ

(మొదటి పేజీ తరువాయి)

మధ్య అంత పెద్దయెత్తున యిక్కట్లులాంటి శుభకార్యం జరుగలేదనుకుంటున్నారంతా.

• • •

పంచాయతీసమితి, జిల్లా పరిషత్తుల పదవీకాలం 1964 వరకైతే పెంచారు. కాని యీ పరిషత్తు ఛైర్మెన్లు, ఈ సమితి అధ్యక్షులే అప్పటిదాకా అధ్యక్షులుగా వుండాలా అనేవిషయం ఒకటి ముందుకు వచ్చింది. మనరాష్ట్రంలో శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులలో చాలామంది ఏదో ఒక సమితికో, పరిషత్తుకో అధ్యక్షులుగా వున్నారు.

నిరుడు అఖిలభారతస్థాయిలో జరిగిన మంత్రులగోష్టిలో అయిన నిర్ణయాన్ని బట్టిచూస్తే, వారు అధికారపదవులలో వుండటానికి వీలులేదు. వారికి ఓటింగు హక్కుగూడా లేకుండా, సమితులు, పరిషత్తులకు సలహాలిచ్చే వారుగానే వుండాలని అక్కడ నిర్ణయమైనా, అది ఆచరణలో కష్టతరమని మన్నభుత్వం ఓటింగ్ హక్కునుమాత్రం వుండటానికి తయారైంది. ఇకపోతే ఎన్నికపదవులలోమాత్రం వారు (శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు) వుండటానికి వీలులేకుండా చట్టానికి సవరణ తేనున్నారు.

ఈ ప్రతిపాదిత సవరణమీద అధికారపార్టీలోనుంచే అంతో ఇంతో, ఆవేదన బయలుదేరింది. అధికార నిరాశ్రయులైపోయేవారు తమలోనే ఎక్కువకాబట్టి వారి ఒత్తిడికూడా జాస్తయింది. దాంతో రెండవ ఆలోచన ప్రారంభమైంది. శాసనసభ్యులు, పార్లమెంటుసభ్యులకు సమితులు, పరిషత్తుల్లో అధికారపదవులు (అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులు మాత్రమేనండి) ఉండరాదంటూ శాసనం సవరిస్తూ, ఆ సవరణ అమలుమాత్రం 1964 దాకా తర్వాత ఏర్పడే సంస్థలకు మాత్రం అన్వయించేట్లు చేయాలని ఒకవాదం బయలుదేరింది. ఈ విషయంపై మంత్రులలోను, మంత్రివర్గీయులలోను కూడా అభిప్రాయభేదాలున్నట్లుంది. దానిపై యీ విషయమై మరింత శ్రద్ధగా పరిశీలించి, ఒక నిర్ణయం చేసేందుకు ముఖ్యమంత్రి, ప్రణాళికామంత్రి, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షునితో ఒక ఉపసంఘాన్ని నియమించుకున్నారు.

ఆ ఉపసంఘం శిఫారసు 1964 దాకైనా అసలు యీశాసనాన్ని ప్రతిపాదించ నవసరంలేదని వుండవచ్చును. అట్లుగాక ఒకవేళ సవరణను యిప్పుడే చెయ్యాలనే ప్రణాళికామంత్రి వాదమును సూత్రప్రాయంగా ఆమోదిస్తూ, యిప్పుడువున్న పరిషత్తు, సమితి అధ్యక్ష, ఉపాధ్యక్షుల పదవులకుభంగం వుండరాదని, యికముందుయేర్పడేకొత్తపరిషత్తులు,సమితులకు యీసవరణ అన్వయించాలని ఉపసంఘం నిర్ణయించవచ్చును. —మా. హై. వి.

నెల్లూరు ముచ్చట్లు

(6 వ పేజీ తరువాయి)

అంజనాకు సన్మానం

జ్యోతిశ్శాస్త్ర, మంత్రశాస్త్ర, వాస్తు శాస్త్ర విద్యాంసుడు, కవి, పత్రికా రచయితయైన ప్రొఫెసర్ టి. అంజనాగారిని, గుంటూరు అఖిల సాహిత్య కళాభివర్ధక ఆంధ్ర సంసత్ వారు నూత్నవస్త్రాలతో, పండితశాల్వతో, ద్రవ్యకానుకతో ఇటీవల సత్కరించారు. ఈ సన్మానసభకు ఆస్థానకవి శ్రీ కాశీ కృష్ణాచార్యులవారు అధ్యక్షతవహించి, అంజనాగారితో తన పాతి కేళ్ళపరిచయాన్ని వివరించి,ఆశీర్వదించారు. శ్రీయుతులు దేశిరాజు హనుమంతరావు, సంసత్ కార్యదర్శి శ్రీ బండ్ల సీతారామశాస్త్రి, శ్రీ మొగుళ్లూరు శివయ్య, శ్రీ వి. నాగేశ్వరరావు ప్రభృతులుగూడా ఈ సన్మానసభలో ప్రసంగించారు.

ముఖ్యా సవరణ

గత వారం నెల్లూరులో దొరికిన 80 వేల రూపాయల దొంగసరకులకు సంబంధించి రాఘవ విహార్, అజంతాహోటళ్లలో కొందరు అరెస్టు గావింపబడినట్లు 'జమీన్ రైతు'లో పొరపాటున ప్రకటింపబడింది. విచారించగా ఈ అరెస్టులతో పై రెండు హోటళ్లకు ఎలాంటి సంబంధమూలేదని తెలిసింది. ఈ పొరపాటుకు చింతిస్తూ, దీనిని గమనించవలసిందిగా పాఠకులను కోరుతున్నాము. —సం. జ. రై.

నెల్లూరు సినిమాలు

శేష్‌మహల్: కులగోత్రాలు
మ్యాటినీ: The Crowded Sky
రంగమహల్: సిరిసంపదలు
మ్యాటినీ: Black Patch
వినాయక: సువ్వా–చేనా
శ్రీరాం: సీతారామ కళ్యాణం
కనకమహల్: చెంచులక్ష్మి
మ్యాటినీ: Second Greatest Sex
క్రొత్తహాలు: మేరా ఆహాట్ (హిందీ)
విజయమహల్: ఇలవేలుపు
మ్యాటినీ: Saps at Sea
వెంకటేశ్వర: కింగ్‌కాంగ్ (హిందీ)
వాణిమహల్: ఏక్ ముసాఫిర్ ఏక్ హసీనా (హిందీ)
విజయలక్ష్మి: నాగార్జున

నెల్లూరు బజారు

మొలగొలుకులు		392-00
జి. బి.		405-00
తెల్లకేసర్లు		330-00
ఎర్రకేసర్లు	(పాతవి)	300-00
,,	(క్రొత్తవి)	285-00
మొ. బియ్యము 166 పా.		53-00
,, (2-వ రకం)		50-00
ఉలవలు	జామ 1-5	22-50
పచ్చపెసలు		26-50
నల్లపెసలు		28-50
మినుములు		42-50
కందులు		26-50

అలగానిపాడుకేసు త్రోసివేత

పునర్విచారణలో కావలి సబ్‌జడ్జి తీర్పు

అలగానిపాడు గ్రామమున్సిఫ్ శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి మరొక 24 మంది ముద్దాయిలకు 26-11-60 తేదినాటి నెల్లూరు సెషన్సుజడ్జి శ్రీ సి. మురహరిరావుగారిచే 7 పెండ్లు, 8 పెండ్లు కఠిన శిక్షలు విధింపబడి; ఆ తీర్పుపై అప్పీలులో ఆంధ్రప్రదేశ్ హైకోర్టుచే శిక్షలు రద్దుగావింపబడి, పునర్విచారణకు క్రిందికోర్టుకు పంపబడిన–దొమ్మి వగైరా మొత్తం 11 నేరాలు ఆరోపింపబడిన ప్రఖ్యాత అలగానిపాడు కేసును, కావలిఅసిస్టెంటు సెషన్సుజడ్జి శ్రీ పి. యస్. అనంత్‌గారు దాదాపు మూడువారాలు విచారణజరిపి, యీ నెల 15 తేది తీర్పుచెప్తూ, కేసును త్రోసివేస్తూ, భారత శిక్షాస్మృతి 147, 148, 323, 324, 325, 326, 452, 427, 395, 379, 149 సెక్షన్లక్రింద శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి వగైరా మొత్తం 25 మంది ముద్దాలను నిర్దోషులుగా ప్రకటిస్తూ వదలివేశారు.

ప్రాసిక్యూషన్ తరఫున 60 మంది సాక్షులు; ముద్దాయీలపక్షంగా యిరువురు సాక్షులు విచారింపబడ్డారు.

ముద్దాయీలందరు తాము నిర్దోషులమని వాదించారు.

ప్రాసిక్యూషన్ కేసు:- 16-10-59 తేదిన అలగానిపాడులో జరిగిన పంచాయతీ ఎన్నికల కారణంగా శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి, శ్రీ కోటంరెడ్డి కోటారెడ్డి వర్గాలమధ్య ఏర్పడిన విరోధాల ఫలితంగా గ్రామంలో చిన్నచిన్న అల్లరులు జరుగుతూ, 26-5-60 తేదిన, బెజవాడ రామచంద్రారెడ్డి, ఆయన వర్గం వారు మొత్తం 81 మంది అక్రమసంఘంగాఏర్పడి; మారణాయుధపాణులై ఎదటిపక్షంవారిని కనుపడినచోటల్లా కొట్టి గాయపరచి తరువాత గృహాక్రమణంచేసి, వారియిండ్లపైబడి ఆస్తులను నష్టపరచి, రూ. 34,548-50 న.పై. ఆస్తులను దోపిడీచేసినారని ప్రాసిక్యూషన్ వాదం.

మొదట, నాటి జిల్లాసెషన్సుజడ్జి శ్రీ సి. మురహరిరావు విచారించి, ఐ. పి. కోడ్ 397 సెక్షన్‌క్రింద శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి వగైరా 13 మందికి 7 సం॥ల కఠినశిక్షను; మిగతా 12 మంది ముద్దాయిలకు 3 పెండ్ల కఠినశిక్షను విధించారు.

ఈ తీర్పుపై జరిగిన అప్పీలులో హైకోర్టు, క్రిందికోర్టువిచారణ సరిగా జరగలేదనే కారణంతో శిక్షలను రద్దుచేసి, పునర్విచారణకు వుత్తరువుచేసింది.

ఈసారి 397, 395 సెక్షన్లతో సహా మొత్తం 11 సెక్షన్లక్రింద నేరారోపణతో ఈకేసును కావలి అసిస్టెంటు సెషన్సుజడ్జి శ్రీ అనంత్‌గారు విచారించారు.

ప్రాసిక్యూషన్ పక్షంగా శ్రీ బి. సారంగపాణి; ముద్దాయిలపక్షంగా శ్రీయుతులు రేబాల దశరథరామరెడ్డి, సి. శ్రీనివాసులు, యం. మల్లికార్జునరావు, సి. సంజీవరావుగారలు వాదించారు. —మా. వి.

ENQUIRIES SOLICITED

Damodar Factory Envalopes, Files & Stationary of Superior Variety and other Stationary.
Machinary Paints & Chemicals Ltd., (M. P. C. Brand)
Chanda Paints (P. C. C. Brand)
District Agents:
S. V. TRADERS,
17/195, Trunk Road (Up Stairs) Near Pogathota Post Office,
NELLORE.

అన్ని సైజుల స్వెట్టర్లు, మఫ్లర్లు,
పిల్లలటోపీలు వచ్చియున్నవి
★★ సిటీ డ్రస్ హోం ★★
ట్రంకురోడ్డు — నెల్లూరు.

జమీన్ రైతు
సంవత్సరం చందా రు. 10-00
6 నెలలకు ,, 6-00
అంతకు తక్కువకాలమునకు పంపబడదు.

కావలి డి॥ ము॥ కోర్టులో

అసలు నె 299/1949 రు.

దువ్వూరు సుందర్రామరెడ్డి —వాది.
జలదంకి వెంకటసుబ్బమ్మ వగయిరాలు —ప్రతివాదులు.

యీనెంబరులో యిందుక్రింద వివరింపబడిన షెడ్యూలు దాఖలా స్థిరాస్థిని యీ కోర్టువారి యెదుట 26-11-1962 తేదిన యేలం వేయబడును. గనుక పాటదార్లు హాజరై పాటలు పెట్టుకొనవచ్చును.

— షెడ్యూలు —

కోవూరు తాలూకా - దగదర్తి గ్రామములో 1-4 ప్రతివాదుల తాలూకు:-

(1) నె 139 రు పట్టా కొరుమెట్ట సర్వే నెం. 482/1 రు, యె 3-50 సెంట్లు శిస్తు రూ. 1-56 న. పై. లు.

నెం. 482/2 రు, యె. 2-98 సెంట్లు శిస్తు రూ. 1-31 న. పై. లు.

మాగాణి సర్వే నె 674 రు, యె 1-87 సెంట్లు శిస్తు రూ. 8-87 న. పై. లు

నెం. 171 రు పట్టా మాగాణి సర్వే నెం. 548/2 రు, యె 2-20 సెంట్లు శిస్తు రూ. 11-69 న. పై. లలో యె 1-65 ట్లుకు హద్దులు:- [తూ] పొరుదల కాల్వ కొంతవరకు, జలదంకి శేషమ్మభూమికొంతవరకు [ద] సర్వే నెం. 548/1 రు భూమి [ప] జలదంకి శేషమ్మ, రాఘవ చెంచులక్షమ్మ భూమి [ఉ] జలదంకి శేషమ్మ భూమి - పొరుదల కాల్వ.

నె 171 రు పట్టా మాగాణి సర్వే 548/1 యె 3-61 ట్లు శిస్తు రూ. 19-19 న. పై.

నె 222 రు పట్టా మాగాణి సర్వే 585/1 యె 4-09 ట్లు శిస్తు రూ. 21-75 న. పై. లలో యె 0-86 ట్లుకు హద్దులు:- [తూ] పేట కోటయ్యభూమి [ద] పొరుదల కాల్వ [ప] అంబటి లక్ష్మయ్య [ఉ] పీరబోయిన పోలయ్య. యిలోని యె 0-36 ట్లు.

నె 95 రు పట్టా మాగాణి సర్వే నె 479/1 యె 2-66 ట్లు శిస్తు రూ. 12-62 న. పై.

నెం. 2335/31 రు, యీ నాం పట్టా మెట్ట సర్వే నె 470 రు, యె 8-30 సెంట్లు కల్లు.- యె 24-93 సెంట్లు.

ఇందులో మాగాణి యె 10-15 ట్లు
మెట్ట యె 14-78 ట్లు

ఇందులో నమిష్టిన ½ భాగం మాగాణి యె 5-08 సెంట్లు. మెట్ట యె 7-38 ట్లు. సర్కారుపాట రూ. 16,000/- లు.

— వి. వి. శేషగిరిరావు—అడ్వకేటు.

భీమవరం డి॥ ము॥ కోర్టులో

E. P. 59 of 62. S. C. 913 of 61

దాట్ల జగ్గరాజు —వాది.
కామాడ సుబ్బారావు —ప్రతివాది.

వేలం నోటీసు:- యీ నెంబరులో ప్రతివాది తా॥ యీ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టువారివల్ల 12-11-62 తేది బహిరంగముగా వేలం వేయబడును. సర్కారుపాట రూ. 1000/- లు.

ప॥ గో॥ జిల్లా, భీమవరం తా॥ పుండి సబు రిజిస్ట్రారులో చేరిన కుంపగడప అగ్రహారం గ్రామం తా॥ డి॥ పల్లం R. S. నె 50 రులో యె 5-46 ట్లలో యె 0-45 సెంట్లుకు హద్దులు:- [తూ] గవర్నమెంటు పుంత [ద] కాలువ [ప] కామాడ శీతయ్య భూమి [ఉ] పత్తికాయల కాటరు భూమి-యీ హద్దులమధ్య యె 0-45 ట్లు భూమిన్ని యిందులో వున్న నానావిధ ఫలవృక్షములు వగయిరాలునహా.

— అయ్యగారి పట్టాభిరామయ్య,
వాదిప్లీడరు.

రేపల్లె డి॥ ము॥ కోర్టులో

S C 480/59. E P. 705/60.

బొర్రా రామకృష్ణయ్య —వాది.
కొండవర్తి వెంకటసుబ్బారావు—ప్రతివాది.

వాదితరపు దాఖలుచేసిన షెడ్యూలు:-

గుంటూరు డి॥ రేపల్లె సబు డి॥ ఇలాకా కూచినపూడి గ్రామంలో వున్నటువంటిన్ని ప్రతివాదికి స్వాధీన హక్కు భుక్తములలో వున్నటువంటిన్ని యీ నెంబరు తీర్పు క్రింద జప్తు అయి యేలము కావలసిన స్థిరాస్తి వివరము:-

(1) డి॥ నెం. 809/1 రు, య 0-84 లో రు. 4/- లు శిస్తుగల య 0-64 ట్లకు హద్దులు:- [తూ] కర్రా వెంకమ్మ [ద] ఈ నెంబరులో 2-వ నెంబరు భూమి [ప] గుర్రం పున్నయ్యభూమి [ఉ] సర్కారుడొంక. ఈ హద్దులమధ్య య 0-64 ట్లు శేషమా॥ భూమి.

(2) డి॥ నెం. 809/2బి రు గుర్తు రు. 5-12 శిస్తుగల య 0-85 ట్లు పూ॥శేషమా॥ భూమి.

(3) డి॥ నెం 809/5 రు, రు. 1-44 లు శిస్తుగల య 0-20 ట్లు పూ॥శేషమా॥ భూమి.

(4) డి॥ నెం. 809/7 రు, రు. 1-56 లు శిస్తుగల య 0-26 ట్లు పూ॥శేషమా॥ భూమి.

(5) డి॥ నెం. 809/8 రు, రు. 1-44 లు శిస్తుగల య 0-24 ట్లు పూ॥శేషమా॥ భూమి.

(6) డి॥ నెం. 809/2-ఎ రు, రు. 5-06 శిస్తుగల య 0-84 ట్లు పూ॥శేషమా॥ భూమి.

సదరు య 3-07 ట్లు శేషమా॥ భూమిని వాదిపేర ప్రతివాది రూ. 700/- లకు 19-3-53 తేదిన నెల 1-కి 100-కి 0-8-4 చొ॥ వడ్డీతో ఇచ్చేటట్లు వ్రాయించియిచ్చిన తాకట్టు దస్తావేజు బాకీ లోబడి సర్కారుపాట రూ. 1000/- లు.

(7) డి॥ నెం 706/4 రు, రు. 0-12 లు శిస్తుగల య 0-20 ట్లు పూరా శేరీ మెట్ట సర్కారుపాట రూ. 50/- లు.

(8) డి॥ నెం. 706/6 రు, రు. 0-12 లు శిస్తుగల య 0-18 ట్లు పూరా శేరీమెట్ట సర్కారుపాట రూ. 35/- లు.

(9) డి॥ నెం. 706/7 రు, రు. 0-19 లు శిస్తుగల య 0-24 ట్లు పూరా శేరీ మెట్ట సర్కారుపాట రూ. 60/- లు.

E C. దాఖలా అభ్యంతరములు:-

(1) నెం 655-385, 2822-1949 ఛ్ల 19-4-49 తేది రు. 1000/- లకు కొండవర్తి వెంకటసుబ్బారావు ప్రతివాదిపేర - చేతపూడి సుబ్బారావు వ్రాయించియిచ్చిన విక్రయం. సదరు విక్రయమువల్ల ప్రతివాదికి హక్కు యేర్పడినది.

(2) నెం 657-105, 2823-1949 ఛ్ల 19-4-49 తేది రు. 700/- లకు కొండవర్తి సుబ్బారావు ప్రతివాది దొక్కు సాంబయ్యలు, మదర్సనం మార్పు దస్తావేజు సదరు దస్తావేజువలన ప్రతివాదికి హక్కు యేర్పడినది.

(3) నెం. 658-61, 3131-1949 ఛ్ల 19-4-49 తేదిన రు. 500/- లకు కొండవర్తి వెంకటసుబ్బారావు ప్రతివాదిపేర చేతపూడి సోమసుందరరావుగారు వ్రాయించియిచ్చిన విక్రయం. సదరు విక్రయంద్వారా ప్రతివాదికి హక్కు యేర్పడినది.

(4) నెం 688-899, 743-1952 ఛ్ల 20-3-52 తేదిన రు. 700/- లకు కొండవర్తి వెంకటసుబ్బారావు ప్రతివాదిపేర - వెంపటి వెంకటప్పయ్య వ్రాయించియిచ్చిన విక్రయం. సదరు విక్రయమువల్ల ప్రతివాదికి హక్కు యేర్పడినది.

(5) నెం 690-140, 775-1952 ఛ్ల 21-3-52 తేదిన రు. 150/- లకు డిటో వాదిపేర జైతా చిరంజీవి అవధానులు వగైరాలు వ్రాయించియిచ్చిన విక్రయము. సదరు విక్రయమువల్ల ప్రతివాదికి హక్కు యేర్పడినది.

(6) నెం 697-431, 627-1953 ఛ్ల 19-3-53 తేదిన రు. 1500/- లకు డిటో వాదిపేర గుఱ్ఱం రాఘవయ్య వగైరాలు వ్రాయించియిచ్చిన విక్రయము. సదరు విక్రయమువల్ల హక్కు యేర్పడినది,

శివారెడ్డి పద్యాలు

నవంబరు సత్యాగ్రహం

కమ్యూనిస్టుపార్టి కల్పనాచాతుర్యం,
మేధాశక్తి వాళ్ల మెస్మరిజమ్ము,
వింతనాటకమ్ము వీధిభాగోతమ్ము
ప్రతిది జాలినాను పత్రికల్లొ.

అమెరికాకె నేడు అగ్రతాంబూలమ్ము
మారణాయుధాల్లొ మనకుదెలుసు,
కమ్యూలాటగుంటి కృశ్చేవు సెనడీల
మధ్య పూచిరాళ్ల మాసుకోకు!

ఇండియయ్యు పాప మిండియాశాస్త్రమేల్ల
వచ్చెనెల్లొ కాన కృశ్చేవయుకు
జయము గలుగునట్లు జపముజేస్తారు స
త్యాగ్రహమ్ము పేరు తంతువేరు.

అయుధాలప్రొబ్లం అంత్రించిపోతుంది,
శిస్తు తగ్గుతుంది, చెంగ్రదాంగె
పుట్టపల్లి జోషి పొట్టి శ్రీరామయ్య
లాగ ముందుకొస్తె త్యాగంజేస్తె!

చైనవచ్చి యిండ్య సరిహద్దు దాట్టగ్గా
తిష్టవేసి మీనం తిప్పుతుంటె,
ప్రజల రెప్పగొట్టి ప్రయిలు జూస్తున్నారు
కమ్యూనిస్టు, ఏమి కడుపుమంటొ!

మిమ్ము దయ్యమట్టి, మిమ్ము జల్లెడబట్టి
లేడుసులమము, తప్పు మీదిగాదు,
వంటకేల గాంధిశాస్త్రాలు వల్లించు
పాలకులది, నెహ్రు పండితునిది.

హైదాబాదు పెళ్లి

స్టేటుమంత్రి ఏ. సి. దాటర్సు మ్యారేజి
అంధ్రరాజధాన్లొ హైద్రబాద్లొ,
వద్దినాలముందె పంపారు శుభలేఖ
ఆశ కొట్టుకుంది అయితె పోల!

ఒకరు కొండమీద, వొకరు తిరుచానూర్లొ,
హైదబాద్లొ వొకరు అర్థమైంది
తిండిఖర్చులాస్తి వుండూర్లొ బలెమెత్తు
అనమయ్య! మంత్రులందరంతె!

చీరాల మ్యారేజి

సిద్ధయనాయుడుగారూ!
వద్దామనిమాట వొకసెవాపలు, అంద్లో
పెద్దొక్కైనా, మునుపటి
పద్ధతి అదివేరు క్రొత్తవంతావొన్కా!

ఇనమడుగు పిండిలిస్కూలు

బిల్లిగప్పుల్ల, బీకావు వడుల్ప
జాణపయ్యా! కొబవ నేసగడత
మాటమాత్రమంటె, మాతంగ్రి 'యానాది
రెడ్డి' పేరుపెడత రేపెటికి.

పెద్దవాద అడపిలకాయులున్నారు
థైనుడమంది, యిప్పదార్థలకుజా
మనమ తెంపుజెయ్యి మర్నాడె బిల్లింగు
లేదిపోర్డి కాని లేటుజెయకు.

---


(7) నెం 698-801, 628-1953 ఛ్ల 19-3-53 తేదిన రు. 700/- లకు వాదిపేర ప్రతివాది వ్రాయించి యిచ్చిన అప్పు చీటి తనఖాకు లోబడివున్నది.

(8) నెం 707-495, 341-1954 ఛ్ల 17-2-54 తేదిన రు. 150/- లకు ప్రతివాది పేర జైత కనకసుందరం వగైరా వ్రాయించియిచ్చినవిక్రయంవల్ల హక్కువచ్చినది.

(9) నెం 710-267, 268-1954 ఛ్ల 19-2-54 తేదిన రు. 100/- లకు డిటో వాదిపేర జైత రామస్వామి వగైరాలు వ్రాయించియిచ్చిన క్రయంవల్ల హక్కుయేర్పడినది.

యేలంపాయిదా 29-10-1962 తేది.

— మండలి సుబ్రహ్మణ్యం,
వాది అడ్వొకేటు.



ఇతర జిల్లాలు

(4-వ పేజీకొరకు)

విజయవాడలో కలరా

ఉన్నట్లుండి విజయవాడ పట్టణంలో అకస్మాత్తుగా కలరావ్యాధి వుధృతంగా వ్యాపించడం ప్రజలను, ఆరోగ్యశాఖాధికారులను ఆశ్చర్యపరచింది. గత 15 తేది నాటికి కలరావల్ల విజయవాడ పట్టణంలో, 145 మందికి సోకగా 37 మంది మరణించారు. ఈవ్యాధి ప్రభావం, చుట్టుప్రక్క గ్రామాలకు గూడా వ్యాపించినట్లున్నది. విజయవాడ కాలువా లో వ ర కం లో 8 మందికిసోకి ఒక్కరుమాత్రమే చనిపోయారట.

ప్రజారోగ్యశాఖ డైరెక్టరు, ప్రాంతీయ డైరెక్టర్లు విజయవాడ నగరాన్ని దర్శించి, కలరావ్యాప్తిని నిరోధించుటకు తగుచర్యలు తీసుకుంటున్నారు. కార్మికులు నివశిస్తున్న మురికిప్రాంతాలలో ఈవ్యాధి ఉధృతంగా వ్యాపించిందట.

నాగార్జున సాగర్: గాల్ బ్రేత్ సందర్శనం

అమెరికా రాయబారి ఆచార్య గాల్ బ్రేత్ సతీసమేతంగా యీ నెల 10 తేదిన నాగార్జునసాగర్ ప్రాజెక్టును సందర్శించారు. ప్రాజెక్టు స్థలంవద్ద ఆంధ్రప్రదేశ్ జల విద్యుచ్ఛక్తిశాఖామాత్యులు శ్రీ పి. సి. సుబ్బారెడ్డి, న్యాయశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, చీఫ్ ఇంజనీరు శ్రీ జాఫర్ అలీ, పి. డబ్ల్యు. డి. అదనపు కార్యదర్శి శ్రీ వెంకటకృష్ణయ్యర్ గారలు శ్రీ గాల్ బ్రేత్‌కు స్వాగతంచెప్పారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమవైపు కాల్వపై తొలచబడిన సొరంగాన్ని ఆ తరువాత శ్రీ గాల్ బ్రేత్ దర్శించారు. గాల్ బ్రేత్ బృందం బ్రిడ్జిమీదుగా కుడివైపు గట్టుకుపోయారు. 170 అడుల ఎత్తున కాంక్రీట్ సిమెంటు నింపిన గంపలను మోస్తున్న వేలాదికార్మికులనుచూచి, ఒక కార్మికుడు మోస్తున్న కాంక్రీట్ సిమెంట్ గంపను శ్రీ గాల్ బ్రేత్ తీసుకొని కార్మికులతోపాటు పని జరుగుచున్నచోటుకు మోసుకపోయారు. అక్కడ చీఫ్ ఇంజనీరు శ్రీ జాఫర్ అలీ, ప్రాజెక్టుయొక్క వివిధదశలను అమెరికా రాయబారికి వివరించారు.

ఆ తర్వాత, భారీపరికరాలు వుపయోగించడంలో శిక్షణనిచ్చేందుకు అమెరికా యేర్పాటుచేసిన శిక్షణకేంద్రాన్ని శ్రీ గాల్ బ్రేత్ తనిఖీ జేసి, శిక్షణపొందుతున్న వారిని, వారి శిక్షణవిషయమై పరామర్శించారు. అక్కడ శ్రీ గాల్ బ్రేత్ గౌరవార్థం సన్మానం యేర్పాటుచేయబడింది. గాల్ బ్రేత్ సన్మానానికి సమాధానమిస్తూ, ఈ శిక్షణ కేంద్రానికి మరో 2½ లక్షల డాలర్ల సహాయము చేయాలన్న విజ్ఞప్తిని సానుభూతితో పరిశీలించగలమని చెప్పారు.

అమలాపురం విద్యార్థుల సమ్మె: నిరసనదీక్ష

అమలాపురం కాలేజివ్యవహారం తిరిగి మొదటికొచ్చింది. ఆంధ్రయూనివర్శిటీ సిండికేట్, అమలాపురంకాలేజి పాలకవర్గం మధ్యను కుదిరిన ఒడంబడికను, పాలకవర్గంలో పేరూరు జమీందారువర్గం అమలు జరుపుటకు యిష్టపడనందువల్ల ఏర్పడిన గ్రూపుతగాదాలఫలితంగా కాలేజి అనుబంధాన్ని ఎందుకు రద్దుచేయకూడదో తెలియజేయమని "షో కాజ్" నోటీసు యిచ్చియున్నవిషయం తెలిసి, కాలేజి అనుబంధాన్ని నిలబెట్టుకొనుటకు విద్యార్థులు మళ్లీ ఈనెల 6 వ తేదినుండి సమ్మెచేస్తున్నారు. 9 తేదినుండి ముగ్గురువిద్యార్థులు అమరణ నిరసనదీక్షను ప్రారంభించారు. ఇప్పటికి 180 మంది విద్యార్థులు కాలేజినుండి బహిష్కరింపబడ్డారట.

గుంటూరు మార్కెటింగ్ సొసైటీ

గుంటూరుజిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ వారు షుమారు రు. 2 లక్షల ఖర్చుతో నిర్మించిన నూతనభవనాలకు జిల్లాకలెక్టరు శ్రీ శ్రావణ్‌కుమార్ 12 తేది ప్రారంభోత్సవం జేసారు.

రెండంతస్తులతో యీ భవనం గుంటూరు మెడికల్ కళాశాలప్రక్కన 4,438 చ. అడుగుల స్థలంలో అందంగా నిర్మించబడింది. భూగర్భంలో 39,440 ఘ. అడుగుల గోడౌనును నిర్మించారు. మొదటి అంతస్థులో మీటింగుహాలు, అధ్యక్షకార్యదర్శుల ఆఫీసుగదులు, గుమాస్తాలకు ఒక పెద్దహాలు, క్రొత్తపర్నిచర్‌తో యేర్పాటు జేయబడినవి.

శ్రీ శ్రావణ్ కుమార్ ప్రారంభోత్సవంజేస్తూ, ఈ సొసైటీ రాష్ట్రమంతటిలోకి మంచి పేరు సంపాదించుకోగలిగిందని తెలిసినందుకు సంతోషిస్తున్నానన్నారు. ఈ భవనం నిర్మించినందుకు సొసైటీ వారిని ఆయన అభినందించారు. ఇటువంటి సంస్థలను ప్రజలు, ప్రభుత్వం సహకరించి అన్నివిధాల ప్రోత్సహించాలని శ్రీ శ్రావణ్ కుమార్ విజ్ఞప్తిజేశారు.

సొసైటీ అధ్యక్షులు శ్రీ జాగర్లమూడి చంద్రమౌళిగారు అతిధులకు స్వాగతం చెప్తూ వచ్చేసంవత్సరం మూడవ అంతస్థు నిర్మించే ఆలోచన గలదనిచెప్తూ, అందుకు ప్రభుత్వం అనుమతి యిస్తుందని ఆశిస్తున్నానన్నారు.

శ్రీయుతులు కాసు వెంగళరెడ్డి, వడాల కోటయ్యనాయుడు, తెల్లాకుల జాలయ్య, పి. హెచ్. జగన్నాధం, అక్కెన ప్రగడ లక్ష్మీనారాయణరావుగారలు శుభాకాంక్షలందజేస్తూ, అధ్యక్షులు శ్రీ చంద్రమౌళిగారి నిర్మాణకృషిని ప్రశంసించారు.

గాంధీజం

(4 వ పేజీకొరకు)

రెండవభాగమైన బేసిక్ ఎకనమిక్ రిలేషన్స్ (ఆర్థికవునాదుల ప్రభావం)ను జోడించితే మనిషి ఆలోచనలు ప్రవర్తన అనాటి సంఘ ఆర్థికవ్యవస్థ ప్రతిబింబాలు మాత్రమే నని తెలుస్తుంది. దీనినే మార్క్సిజమని, కమ్యూనిస్టు తత్వశాస్త్రమని కూడా అంటారు.

ప్రపంచానుభవం, దానినుండి వుద్భవించిన మానవ మనస్తత్వ శోధనలు, మతాలు, సిద్ధాంతముల సమూలపరీక్ష తర్వాత మహాత్మాగాంధీ వీటిని తిరస్కరించారు. మానవుడు విధిశాసనవ్యక్తుడనే మిథ్యావాదమును కాదన్నారు. ఇదే అర్థమును ఇస్తూ, కామమార్క్సుతో చెప్పిన గతితార్కిక, చారిత్రకభౌతికవాద కావనమే, మనిషి అనడాన్ని త్రోసిపుచ్చారు. ఒకటి మనిషిని చరిత్ర రథచక్రాలకు బంధించితే, మరొకటి విధిశాసనానికి కట్టివేసి మనిషి ఒక అస్వతంత్రుడైన,దానేమింటో నిర్ణయించుకొనలేని, ఎవరి నిర్ణయానికో వుడిగంచేసే పనిముట్టుక్రింద లెక్కించడం మానవత్వంలో పరిపూర్ణ విశ్వాసంవున్న మహాత్మా గాంధీ అంగీకరించలేక, పోయారు.

మానవుడు మంచిచెడ్డల సమ్మేళనమని ఆతడి మంచిలక్షణములనుండే మహామహులు వుద్భవించారని, చెడుపోకడనుండి దుండాలురు జన్మించారని, చరిత్ర మానవ సృష్టిగాని, మానవాతీతంకాదని, అలాగే మానవసంఘమంటే మనుషుల సమూహం సృష్టించిన సాంప్రదాయాలు, కట్టుబాట్లు, ప్రవర్తన,పరస్పర సంబంధాలు వగైరానమష్టి స్వరూపమేనని, ఏదీమానవాతీతం కాదని, అన్నిమానవసృష్టిలో మానవ లోకంలోసాధ్యమని, మానవుడంటే దైవస్వరూపుడని,కాపునమానవసేవ దైవసేవఅని వక్కాణించారు గాంధీజీ. ఆర్థికవ్యవస్థ విషయంలోఇంతవరకు కనపించినవిజ్ఞానోపేత మనబడిన సిద్ధాంతములకన్నా విప్లవపూరితమైనవి గాంధీజీసూత్రాలు. "అస్తి అందరిదీని. అంటే మనిషి తనకుకావలసిన దానికన్నా అధికంగా కూడబెట్టడం దుర్మార్గం అవుతుంది. ఇట్టి దుర్మార్గంమందేవున్నవారు -లేనివారు, యజమాని-కూలివాడుఅనే వర్గ వైరుధ్యములు పీర్పడ్డాయి. దీనినే స్వతంత్ర భారతదేశం రద్దుచేయవలసివుంది" అని గాంధీజీ స్పష్టీకరించారు. కాని సోషలిజం కమ్యూనిజం పేరుతో సమాజఆస్తిని ప్రభుత్వపరంచేసి మనుషులను ప్రభుత్వమనేనిరంకుశ యంత్రానికి బానిసలను చెయ్యడం గాంధీజీ అంగీకరించరు. "మానవసమాజంలో ఏమార్పు తలపెట్టినా, ఏ సంస్కరణ సాగించినా,వుత్పత్తిని ఎంతపెంచినా అంతా మనిషికొరకేననేది విస్మరించరాదు" అని వారు దాటిచెప్పారు. మరీ అవసరమైన కీలక పరిశ్రమలను ప్రభుత్వ ఆధీనంలో వుంచడం; వ్యక్తిగత ఆస్తుల విధానంపై ఆధారపడి మనిషికి కనీస రాబడికి అవసరమైనంతవరకు ఆస్తులను సంస్కరించడం; ప్రజాక్షేమంకొరకు అట్టా అధికారమును, ఆస్తిని వికేంద్రీకరణ చేయడంద్వారా వుత్పత్తిసాధనముల, దాని అడుగుజాడలలో అధికారము కొద్దిమంది చేతులలో కేంద్రీకృతమై, అట్టిగమనంలో అల్పసంఖ్యాకుల దోపిడివర్గంగా రాజకీయ నియంతలుగా రూపొందకుండా అరికట్టడం సాధ్యమవుతుందని గాంధీజీ విశ్వాసం. ఇట్టి ఆలోచనలనుండే కీలక పరిశ్రమలలో పనివారు పెత్తనదార్లు కావాలని, అట్లాగే వివగొబ్బరాని ఆస్తులపై యజమానులు ట్రస్టీలుగామాత్రమే వ్యవహరించాలనే గాంధీజీ సూత్రాలు రూపొందాయి.

రాజకీయనాయకుడుగా గాంధీజీ శత్రువుల మన్ననలను సహితం పొందగలిగారు. కారణం, విధానాలపై యుద్ధం చేయడమే ఆయన ఆశయంగాని, వ్యక్తులపై పోరాటం ఆయన ధ్యేయంకాలేదు. అంతేగాకుండా, అనుసరించేమార్గాల పవిత్రతను బట్టే అవి సాధించేగమ్యం ఆధారపడుతుందిగాని, గమ్యం పవిత్రమైనదని, దానికొరకు ఏమార్గం అనుసరించినా తప్పులేదనే గంభీరప్రకటనలను ఆయన తిరస్కరించారు. మానవసమాజక్షేమం అంటే అర్థం మనిషిక్షేమమని, కావున చెడ్డవద్ధతులతో సంస్కరణలు సాధించుటామను కొనడంఆచరణలోమానవులను హింసించి, బానిసచేయటమే అవుతుందని; అట్టి క్రమంలో హింస, ప్రతిహింస, హింసలో నెగ్గగలిగినవ్యక్తి, ముఠా, లేక వర్గరాజ్యం ద్వారానే నిలబెట్టుకొనక తప్పదని, కావున మార్గంగా అనుసరించిన హింస అది అంతంలేని ఆదర్శమై మిగులుతుందని ఆయనవిశ్వాసం. కాబట్టేసత్యం-అహింసలు ఆయన రాజకీయమార్గాలు అయ్యాయి. గాంధీజీసూత్రముల పవిత్రతను నేటి ప్రపంచపరిణామం మరొకసారి రుజువుచేస్తుంది. భయం, భయాన్ని సృష్టింపుతుంది. భయంనుండే నేటి భయంకర అణుశక్తి పుట్టుకమయింది. కాని, పరిష్కారం "శాంతి-సహజీవనం-సంప్రదింపులు"తోనే సాధ్యమనిఅన్నివైపులనుండీవింటున్నాము.

మానవుడుగా మహాత్మాగాంధీ పరిపూర్ణత్వమును సాధించిన మహనీయుడు. విధానములపై రాజీనెరుగని, విరుగులేని శాంతియుతపోరాటం, వ్యక్తిగత సంబంధాలలో దయ, కరుణ, వుదారత్వమునకు ప్రతిబింబము; మానవునిలో సహజమేమో వసించే అనేకలక్షణాలు, వ్యసనాలను ఆయన బలహీనతగా భావించి, అట్టి లక్షణాలకు లొంగినవారిని సానుభూతితో చూచేవారు. వ్యక్తిగతజీవితంలో సత్యవ్రతం, నిరాడంబరత, స్వార్థహీనత్వము నకు ఆయనజీవితం ఒక గొప్ప సత్యంగా రాణించింది.

కాలానుగుణ్యంగా మారినవారేగాదు- మారి ఔననిపించుకున్నవారు ★

శ్రీ శివశంకరస్వామి

కేశకాలము చెదరకుండగ
కేళిఖండముతోడ వినరుము
మృదచామర వాహిని యటు
మందమందముగాఁ
, , ,
విజయమందెడుగాక యౌవన
విభ్రమోత్కర్షమ్ము మన్మథు
నిశిత కరుణాకటాక్షమ్మున
నిఖిలలోకములఁ
, , ,
గోచరించెను జరామాధవ
కొన్ని నాళ్లకు నంశయమ్ముగ
శిరము భవశంబగు హిమాలయ
శిఖరిదండమునఁ
, , ,
ప్రకృత వేషం బింకమార్చెద
పచ్చబట్టలతెమ్ము పాళి,
నత్వరంబుగఁ బిల్వనంపుము
స్థవిరమద్దల్యాఁ.

విశాలవిశ్వంలో అతివిచిత్రమైనది మనసులని, ఊరికేఅన్నారా మరి! అది ఎప్పుడెలామారుతుందో ఎవరికీ తెలియదు. అనుకోకుండా, రవంతకారణం కనిపించినానరే, గుర్తుతెలియనంతగా మారిపోతుంటుంది.

కాకపోతే చూడండి! మహాదేవుడనే ఓరాజు. ఆయన రాజ్యదర్శనార్థం వెళ్ళబోతూ చెలుల చేతిమీదుగా అలంకరింపు కొంటున్నాడు. ఆ అలంకార సామగ్రి యెలాంటివను కొన్నారు? పాటలీపుత్రం నుండి దిగుమతియైన అతిమనోహర వర్ణాలు. 'చింజఖాదర పనమదస్తం చేర మమ్ముల దివ్యనంత విన్ని‌ర్మితముచే తెల్ల మన్వెనలు'. ఇంకా ఏవేవో ప్రతిభ తైలాలు ఇత్యాదులు. వేగిరం ఒక చెలికత్తెను కేశ సంస్కృతి నలుపమనినాడు. మరొకతెను మాణిక్యముకురము ధరించి ముందునిలబడమని నన్న చేసినాడు. మరొకతెను కేశకాలము చెదరకుండగ కేళిఖండము తోడ వినరుమన్నాడు. ఆ అన్నవీ, మద్ర చామరవాహినితో. 'విశాఖ' ను విశ్వ పంచమస్వరంలో పాడమన్నాడు.

పంచాంగం

వర్ష విచారణ

నవంబరు 6 తేదీలోగా అంతరాయ అబంధములున్నను మంచివర్షం కురిసే అవకాశముయున్నది.

స్వాతికార్తె

అక్టోబరు 24 తేది మధ్యాహ్నం గం. 1-24 కు స్వాతికార్తె. ఉరుములు, పిడుగులు, అతివృష్టి.

అక్టోబరు తిథులు

20 శని	సప్తమి	ఉ. 6-34 గం.వ
21 ఆది	అష్టమి	ఉ. 6-24 గం.వ
22 సోమ	నవమి	ఉ. 6-40 గం.వ
23 మంగళ	దశమి	ఉ. 7-50 గం.వ
24 బుధ	ఏకాదశి	ఉ. 9-10 గం.వ
25 గురు	ద్వాదశి	ప. 11-00 గం.వ
26 శుక్ర	త్రయోదశి	మ. 1-00 గం.వ

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

సాహిత్యగోష్ఠి

మన నవకవులు

*** రసిక్ ***

విశాఖ పాడినది, ఎంత కౌటిల్యవంతంగానో తెలుసా? అది ప్రభువువారి అలంకరణవేళ. ప్రభువులు వెళ్ళనున్నది రాణి గారిపట్టకు. ప్రభువులా రసికులు, భోగప్రియులు. కాబట్టి తగ్గట్లుగానే స్వయంగా అనుగతిని మన్మథస్తుతిచేస్తూ పాడింది విశాఖ. వరవశత్తైన ప్రభువు, తన అనుగ్రహాన్ని కంఠహార దానంగా గాయని కందించేస్తుంటే ఒక పలితకేశంగూడా పోదానికి దిక్కుకొని విశాఖ సుస్వర కుదబంధంపై చోటుచేసుకుంది. అతిసామాన్యమైన ఘటన. కాని ఆ సామాన్యమైన పర్యవసానం. పలిత కేశసందర్శనంతో అంతవరకూ పరిపూర్ణంగా భోగాయత్తమైన ప్రభుచిత్తం, ఒక్కసారి పైకం విలల్పుకొని మేల్కొన్నది. అంతే, అంతు లేనివైరాగ్యం ఆవహించగా, ఆ ప్రభువు వార్ధకధర్మం అవలంబించి, విషయసుఖముల పరిత్యజిస్తానంటాడు. ఎంతలో యెంత మార్పు! అంతవరకు సకియలచేత తనివి దీర అలంకరణ చేయించుకుంటున్నవాడు, అంతవరకు మన్మథస్తోత్రాన్ని మనసారా వింటూ పరవశించినవాడు, అంతవరకు 'ఎంతదివ్యంబహహా దేహం బెంత దివ్యం బహుర యౌవన'మంటూ మురిసినవాడు,- ఒకేఒక పలితకేశము కంట పడీపడగనే- ఆ పడినచోటూ అంత శీసేయదగ్గదికాదు- ఎంతలో ఎంతగా మారిపోయాడు. కను కనే నేను ముందే మనవిచేసింది, మనసు అన్న దెప్పుడెలా మారుతుందో యెవడికీ తెలియదని.

ఇంతకన్న, 'పలితకేశానికి' ప్రశంసాపూర్వకమైన వ్యాఖ్యానాయనం నావల్లగాదు. నిజంగా రసవత్తరమైన నాటకం చూస్తున్నప్పటికన్న మిన్నగా, పెనవేసుకొంటుంది ఆనందాతిరేకం - అదిన్ని గేయ నాటికను చదువుతుంటే.

అందుకే శివశంకరస్వామి వారిది, నవ్య సాహితీచరిత్రలో, విశిష్టయుగమనేది. వారి కథలు, పద్యాలు, గేయాలు, నాటికలు, అబాలగోపాలానికినువిదితమే. సాహిత్యాభిలాషులలో వారి 'పద్మావతీ చరణచారణ చక్రవర్తి' 'దివ్యలోచనములు' 'హృదయేశ్వరి' 'పకుళ మాలిక' 'దీక్షిత దుహిత' 'శతన్వప్నము'' అవతానులవారి అల్లుడు' వంటిరచనలతో పరిచయమేర్పరించుకోనని వారరుదు. ఇతివృత్తంలో చమత్కారవిలసితమైన క్రొత్తదనం, నడిపేతీరులో నాటకీయత, ఛందస్సులో సౌకుమార్యం, ఇవన్నీ వరితళ్ళిస్తే పరవశుల్ని చేస్తాయి.

వారి నాయికలు చాలవరకు పరకీయాలని, వారి రచనలు శృంగారభూయిష్ఠాలని చేసే విమర్శలంటా బాహ్యదృష్టికి, అల్పబుద్ధికి గోచరించేవే. కాని వారి రచనలలోని అంతస్సారం, స్వారస్యం అవగతం చేసుకుంటే తక్కినవేమీ పట్టనేపట్టవు. శృంగారంటున్నా; అవధిమీరని శృంగారమది. పైగా అందులోనూ, ఎన్నిరకాలని చూపెట్టారువారు. దానిదెంతో ప్రతిభకావాలి కూడాను.

విశ్వనాథవారు, 'భారతి'లో ప్రచురింపబడిన వారి 'అతిథ్యం' రచనలో, శివశంకరులగార్ని ప్రస్తావిస్తూ, ఇలాఅన్నారు. 'బాగా పూర్వ కావ్యాలు చదువుకొని, పరిశ్రమచేసి, కాలాన్నిబట్టి యీ మార్గానికి వచ్చినవాళ్ళలో ప్రధానమైనవారు శల్లావఝుల శివశంకరశాస్త్రి'. విశ్వనాథవారు సెలవుయిచ్చిన యదార్థానికి, నేను మరికొంత జోడిస్తున్నాను. శివశంకరులు కాలానుగుణ్యంగా మారినవారేకాదు, మారి ఔననిపించుకున్న వారుకూడా.

ఎవరు సమ్మతించినా, సమ్మతించకున్నా, ఏనాటికైనా, నవ్యసాహిత్య సభాపతులు, నవకవులందరికీ గురుపాదులు శ్రీ శివశంకరులు.

విశ్వనాథ

నీ నవ్వులు నురుగులుగా
నీ పలుకులు తరగలుగా
నీ కన్నులు మీనులుగా
నీ కరుణని ప్రవహించెదు-ఓహో
కిన్నెరసానీ! (కిన్నెరపుట్టుక)

తానేకిన్నెర అయి, కిన్నెరయేతానయి కిన్నెరపాట లల్లిన

శ్రీ విశ్వనాథ

జలదేవతల వెంట
సాగి కిన్నెరసాని
తెలితొరకలవెంట వెలుగులా తోచింది
తలిరుపూవులవెంట తావిలా తోచింది
తెనుగుపాటలవెంట తీపిలా తోచింది
(కిన్నెర నడకలు)

తెరచాలలో నుర్వు
తెరచాలలో నీటి
పొరతొలలో కిన్నె
రటుకదలి యిటుకదలి
చిటితరంగాలతో-పాటితరంగాలతో
నటనాలు మొదలెట్టెనే...(కిన్నెర నృత్యం)
కిన్నెర యేటువు నన్నని యేలుగులు
మిన్నూమన్నూ నడిమేటము నెడమునా
చిన్నివెలుగులో చిన్నగాలిలో
వన్నెవన్నెగా తొలువాలిగా
(కిన్నెర మౌనం)
తెలుగు వైభవమ్ము లన్నాటిపై వెలిగొన్న
రామయ్య, అతని దర్శనముచేసే
త్రోవకాచింది కిన్నెరా...
(కిన్నెర వైభవం)

తెనుగుపాటకు తీయందనాన్ని, తెనుగు మాటకు మాధుర్య గుణాన్ని, తెనుగు బాస కతిలోకవైభవాన్ని, తెనుగు సత్కవి రాజనకు ముక్కోటి యాంధ్రుల దివ్య నీరాజనాన్ని అర్పించిపెట్టినది-తెనుగునాట వెలసి, తెనుగునాట కరగి, తెనుగు పాట పాడి, తెనుగు ఆట ఆడి, తుదకు తెనుగు పిట్టపిట్ట, తెనుగు నదిలో కలసి, తెనుగు వైవాన్ని త్రయించుకొన్న కిన్నెరసాని.

ప్రకృతినిగూర్చి వివశులై పాటలల్లిన వారు, అధునికాంధ్రులలో ఇరువురు గోచరిస్తారు. విశ్వనాథ, బాపిరాజు. బాపిరాజుగారి గేయాలుకన్న చిత్రాలు ఎక్కువ ప్రశస్తి. విశ్వనాథవారి కావ్యంకే ప్రకృతి చిత్రణలో చాటలేనివారన్న ఘనత హస్తంగతమైంది. భారికామనత చేకూర్చినది- కిన్నెర, కోకిల ఇవరెండూ.

వయసు గడించిన అనుభవంతో వేయి పడగలవంటి నవలనూ, పాండిత్యంతో రామాయణ కల్పవృక్షంలాంటి కావ్యాన్ని వెనుగుతల్లికి వార్చింది పుంతపద్యా. అర్పించిపున్న పూర్వసుకృతం వయసోకేళ్ళ ప్రాయంలోనే ఒక్కసారి దిక్కించినదం మూలాన, వారినోట నవతరించిన కిన్నెర- కోకిలపాటలే ఆంధ్రుల హృదయాలకు మరింత దగ్గరగా మెసలేవి, కదలేవి, కదలించేవి.

పదిహారిటి కిన్నెర కరగి వాగై ప్రవహించినపుడు, విశ్వనాథవారు తామే ఆ కిన్నెరపతిగామారి, 'ఓహో కిన్నెరసానీ!' అంటూ రాళ్లకరగేలాగున విలపించినారు. తుదకు తామే శిలాకృతి నందినారు. ఆ దుఃఖమెంత తీవ్రము. ఎంత దుస్సహము, ఆ ఆవేదన. కరగి వాగైన కిన్నెరలో, నురుగుల రూపంలో నవ్వులు, తరగలలో పలుకులు, మీనులుగా కన్నులు, కనిపిస్తు తూనే వున్నాయతనికి. కిన్నెర మేనుపసిండులు, చిన్ని తరగబాలువలె తళుక్కు మంటున్నాయి. రారమ్మని పిలుస్తున్నాయి. కాని, ఎలా, రాగలడతడు. దుఃఖంతో, అతనిదేహం శిలవోలె మారనున్నది. ఆమె కొంగు పడిపట్టుకున్నాడతడు. తడి చేతను కొంగులేక తడబడతంతప్ప పలితమేముంది? అయ్యో! అతని దుఃఖాన్ని పంచుకొనేదెవ్వరు? ఒక్కరే. ఆ ఒక్కరూ నీరుగారిపోయారు. అతడున్నూ శిలాకృతి నందినాడు.

అప్పుడు పత్తి గుబ్బదుబ్బా పొర్లుతూ, నురులుపోతూ, నురగలు ద్రక్కుకుంటూ కిన్నెర నడచిన నడకలు, అడుగడుగు, పిచ్చిపిచ్చుకలు-వీటన్నిటితో తాదాత్మ్యమంది తానే కిన్నెరయయినాడు విశ్వనాథ. శిలయైన చెలికాడినదలి, జలదేవతలవెంట వడిలేక, వడలేక చనలేక, చనలేక కనుల వెంట జలజలకారే కన్నీటితో నడచింది కిన్నెర. ఆ దృశ్యాన్ని విశ్వనాథ ఊహించలేదు. సాక్షాత్కరించుకొనలేదు. కాని స్వయంగాఅనుభవించారు. లేకపోతే కిన్నెర నడకలో ఎలుగులో అంతదుఃఖం వెల్లవలు కట్టేదికాదు. పూలవెంట తావి; తెనుగు పాటలవెంట తీపి; జలదేవతలవెంట కిన్నెరసాని; ప్రాస్తున్న తననోటివెంట తేనె; చదువుతున్న మనకంటివెంట నీరు.—

అదియేమి కిన్నెర నృత్యం. కిన్నెర యాడుతున్నది చిటితరంగాలతో పాటితరంగాలతో. విశ్వనాథవారి కలం నృత్యం చేస్తూంది-చిటిమాటల యాపులతో తేనెయూటలతో. నృత్యం చేస్తున్నది తానా, కిన్నెరయా? ఇరువురూ. ఒకరిలో ఒకరు.

అలానే, గోదావరి పొలిగుండెలలో పొదువుకున్నది తనెనా, కిన్నెరనా; సముద్రుడుప్పొంగినది, తన్నుచూడా కిన్నెరను చూడా; రామయ్య దరిసెన్నది చేరినది తానా, కిన్నెరా; ఇలా తానే కిన్నెర అయి, కిన్నెరయే తానయి, కిన్నెరపాట లల్లినాడు తను.

లయబద్ధంగా సాగిన ఆరచన, ప్రకృతితో పురుష ప్రకృతిని వరవశంతో సమ్మిళితంచేసే, ఆశ్చర్యమాధుర్యం విశ్వనాథవార్ని వాగ్గేయకారుల్లో తొలిమనిషిగా పరిగణింపజేస్తాయి. కవిగా, కథకుడుగా, విమర్శకుడుగా, నాటకకారుడుగా, వీటన్నిటికన్న గేయకారుడుగా విశ్వనాథవారి అభ్యుతి మహకెక్కువ చేరువలో ఉంటుంది. అంచనా అందుతుంది.

రేపల్లె డి॥ ము॥ కోర్టులో
O. S. 26 of 61. E. P. 55 of 62
కోటిపాటి చల్లయ్య —వాది
కొండూరి లక్ష్మీనారాయణ —ప్రతివాది.
గుంటూరు డి॥ రేపల్లె సబు డి॥ అల్లిపర్రు శివారు మంత్రిపాలెం గ్రామంలోని ప్రతివాది తా॥ జప్తుఅయి వేలము కావలసిన స్థిరాస్థి వివరం:- డి॥ నెం 1643/1ఏ, యె 50-86 ట్లులో [తూ] వేములపూర్ణచంద్రరావుగారి భూమి [ద] డిటో [ప] కొండూరి వెంకయ్యగారిభూమి [ఉ] నాగయ్య కుమార్త వెంకట్రామయ్యభూమి. ఈ హద్దులమధ్య యె 0-62½ ట్లు శేదీమాగాణి సర్కారుధర రూ. 930/- లు.
యులవర్తి రామచంద్రయ్యపేర కొండూరి లక్ష్మీనారాయణ 2-11-60-తేదిన వ్రాయించియిచ్చిన అస్వాధీనపు తనఖా లాబాలి ప్రతిఫలసూన్యమైనందున లోబడి నవసరంలేదు. వేలంవాయిదా 12-11-62.
—వరఘ శ్రీకృష్ణమూర్తి—అడ్వకేటు

గూడూరు డి॥ ము॥ కోర్టులో
S. C. No. 190 of 1962
మొగిల్లూరు రామస్వామి —వాది
కదిరెడ్డి రఘురామిరెడ్డి —ప్రతివాది
ఈ నెంబరులోని వాదిపేరటి 9-1-61 తేదిన ప్రతివాదివ్రాసియిచ్చియుండు బెదరు అసలువడ్డీ రూ. 281-71 రాబట్టుకొనుటకు గాను ఈవావాను తెచ్చియున్నాడు. గాన ప్రతివాదికి ఏదైనా అక్షేపణలున్నయెడల 3-11-62 తేది పగలు 11 గంటకు కోర్టువారికి మనవిచేసుకోవలెను.
—సి. రామారావు, వాదిఅడ్వకేటు.

నెర్వీటాల్
నరముల బలహీనత -
- రక్తపుపోటుకు
బంగారము, మంచిముత్యములు మొదలగు విలువగల భస్మములచే తయారుచేయబడినది. ఎట్టి నరముల బలహీనతనైనను హరించి, దక్కని దేహదారుఢ్య మొసగును. నిస్సార, నిస్సత్తువ, మలబద్ధకము, కాళ్లతీత,తలతిరుగుట,పొలుమారిక, కాళ్లు, చేతులు మంటలు, తిమ్మెరులు, చెవిలో ధ్వని, సరిగా నిద్రపట్టకుంటుట, గుండెదడ, ధాతునష్టము మొదలగువాని నన్నిటిని నిర్మూలించి, మంచికాంతిని, మనోల్లాసమును కలిగించుటలో దీంతకు మించిన ఔషధము మరొకటి లేదు.
8 ఔ॥ సీసా 5-75 న. పై.
ఇండియన్ మెడిసిన్ హౌస్
విజయవాడ
బ్రాంచీలు : రాజవీధి - నెల్లూరు.
రాజవీధి - గూడూరు.
బంజెలదొడ్డివీధి - నాయుడుపేట.

పక్షవాతము- తిమ్మెర్లు-
మధుమేహములను
గ్యారంటీగ నెమ్మది చేయబడును.
మాతో సంప్రతించండి.
వైద్యశిఖామణి - కవిరాజ్
కాకర్ల వెంకటప్పయ్య,
పక్షవాతస్పెషలిస్టు
కాకర్లవారివీధి—నెల్లూరు.

పండిత
డి. గోపాలాచార్యులువారి
అరుణ
స్త్రీల ఆరోగ్యసౌభాగ్యాలకు
ఆయుర్వేదాశ్రమం
ప్రయివేటు లిమిటెడ్
మద్రాసు

పసిరికలు -
- కామెర్లు
భయపడపనిలేదు
*
డాక్టరు సి. రామయ్యంగారు,
రంగనాయకులపేట—నెల్లూరు.

పిఠాపురం శర్మగారి
తేలుమందు (రిజిష్టర్డు)
15 నిమిషములలో గుణము
24 బిళ్లల పీపా రూ. 1-50 న.పై.
తేలుమందుడిపో-తణుకు
పశ్చిమగోదావరిజిల్లా

పార్వతీపురం డి॥ ముం॥ కోర్టులో
O.S. 386 of 61. E.P. 153 of 62
పెంకి లక్ష్మన్నాయుడు —వాది.
గేదెల లక్ష్మన్నాయుడు వ॥ —ప్రతివాదులు.

శ్రీకాకుళంజిల్లా, బొబ్బిలి తా॥ అలజంగి గ్రామంలో యున్న గేదెలవీధి దక్షిణ శ్రేణిలో తూర్పు పడమర [తూ-ప] 18 అడుగులు [ఉ-ద] 180 అడుగులు కొలతలుగలమేడ సహితమైన పెంకుటియిల్లున్నూ - ఊరి గ్రామంలోయున్న స 3/5 రు పట్టానాఖలా యు. 0-80 సెంట్లు విస్తీర్ణం గలిగి రు. 10/- శిస్తు చెల్లుచూవున్న పల్లంభూమిన్నీ ప్రతివాదులు తా॥ హక్కు అనుభవములు గల ఆస్తులు యిస్తియారు షరతుల కు లోబడి 6-11-62 తేది పగలు 11 గం॥ నుండి పై కోర్టులో యాలము కాబడును.

1-వలాము- యింటిపై గవర్నమెంటు వారి తా॥ రూ. 250/-, రూ. 250/- లు లోన్సుకు లోబడి సర్కారు పాట రూ. 1500/- లు. 2-వలాము- సర్కారు పాట రూ. 1200/- లు.

—వి వి. వల్లభరావు,
డిక్రీహోల్డరు అడ్వకేటు.

డోన్ డి॥ ముం॥ కోర్టులో
గుత్తి డి॥ ముం॥ కోర్టు O. S. 120/56.
E. P. 125/60.
శ్రీరామ పరమేశ్వరయ్య, సాకిన్ - గుత్తి } —వాది.
మేడాగాని యాశ్వరారెడ్డి, సా॥ జక్కసాని కుంట్ల - డోన్ తాలూకా —ప్రతివాది.

వేలం నోటీసు:- యీ యి. పి. లో జప్తి కాబడిన ప్రతివాదియొక్క స్థావరాస్తులు అనగా డోన్ తాలూకా - జక్కసానికుంట్ల గ్రామంపొలంలోయుండే ప్రతివాదియొక్క స్థావరాస్తులు పై కోర్టువారు 2-11-1962 తేది పగలు 11 గం॥కు బహిరంగముగా యాలము వేయబడును.

—శ్రీరామ పరమేశ్వరయ్య - వాది.

కొవ్వూరు డి॥ ముం॥ కోర్టులో
E. P. 215 of 62
రాజమండ్రి D. M. C. O. S 234 of 60.
శ్రీ మాచేటి సత్యనారాయణమూర్తి ... —వాది.
శ్రీ తల్లాప్రగడ అచ్యుతరామయ్య వగైరాలు —ప్రతివాదులు.

పై నెంబరు ప్రతివాద్లు కుటుంబం తా॥ తాడేపల్లిగూడెం తా॥ కావిపాడు గ్రామం తాలూకు (1) విరాయితీ పల్లం R. S. నెం. 95 రు, పూరా యె 4-05 సెం.[2] యినాం మెర్క R. S. న 292/1 రు, పూరా యె 4-88 సెంటున్నూ [3] విరాయితీ మెర్క R. S. నెం. 291/2 రు, పూరా యె 1-39 సెం[4] యినాంమెర్క R. S. న 292/2 రు, యె. 5-97 సెంటున్నూ పై కోర్టువారిచుచుట 6-11-62 తేది పగలు 10 గం॥ లగాయతు యాలము కాబడును. కావలసినవారు పాడుకొనవచ్చును.

—శ్రీపల్లి శ్రీరామమూర్తి.
వాదితరపు అడ్వకేటు.

గూడూరు వార్తలు

40 వేల రూపాయల దొంగ సరకుల స్వాధీనం

12 తేది సాయంకాలం నరసింగరావు పేటలోని కంసాలి సుబ్బయ్య గృహంలో రూ 37,500 ల విలువచేసే 2,60,000 బ్లేడులను నెల్లూరు సెంట్రల్ ఎక్సయిజ్ అసిస్టెంటు కలెక్టరు తన సిబ్బందితో స్వాధీనం చేసుకొన్నారు. ఇది దొంగసరకట!

సైయిల్లు ఒక శేఠ్‌కు బాడుగకు ఇవ్వబడినదని, అతని ఆచూకీ తెలియలేదని తెలుస్తున్నది.

దీనితో ఇటీవల కావలి, నెల్లూరు, గూడూరులలో నెల్లూరు సెంట్రల్ ఎక్సయిజువారు పట్టుకున్న దొంగసరకుల విలువ షుమారు 6 లక్షల రూపాయలుంటుంది.

వృద్ధురాలి దుర్మరణం

కోట సమితి కొత్తపాలెం వాస్తవ్యురాలు పుల్లమ్మ అను 80 ఏండ్ల వృద్ధ స్త్రీ 7 తేది కొత్తపాళెమునకు రెండు మైళ్ళ దూరంలో రోడ్డు దాటుతూ బస్‌క్రిందపడి దుర్మరణంపాలైనది. డ్రైవరు మహమ్మద్ ఖాజాను కోటపోలీస్ అరెస్టుచేసి జామీను మీద విడుదలచేసినట్లు తెలుస్తున్నది.

సారస్వత సంఘం

జిల్లాపరిషత్తు హయ్యర్ సెకండరీ స్కూలు సారస్వత సంఘ ప్రారంభోత్సవం, రమ్యంగా అలంకరింపబడిన పాఠశాల ఆవరణంలో వైభవంగా జరిగింది. రోటరీక్లబ్ ప్రెసిడెంటు శ్రీ డి. యస్. రెడ్డి అధ్యక్షత వహించారు. విద్యార్థుల భావిజీవితానికి సారస్వత సంఘాల ఆవశ్యకత ఎంతవరకునదో న్యాయవాది శ్రీ బి. పద్మనాభరావు, శ్రీ నోరి నరసింహశర్మగారలు చక్కగ ఉపన్యసించారు. హెడ్మాస్టరు శ్రీ సూరం శంకరయ్యగారు వందన సమర్పణం గావిస్తూ, జమునివారణనిధిలో మిగిలివున్న 21 వేల రూపాయలను పాఠశాల అభివృద్ధినిధికి యివ్వవలసిందిగా శ్రీ డి. యస్. రెడ్డిగారిని కోరారు.

సభ ప్రారంభంలో విద్యార్థి సంఘ నాయకుడు శ్రీ యస్. గౌస్‌బాషా సదస్యులకు స్వాగతమిచ్చారు.

కళ్యాణ కూటము

బజారువీధిలో తాను నిర్మించి యిచ్చిన కళ్యాణకూటానికి శ్రీ గుంపెర్ల సుబ్బరాయులు శ్రేష్టిగారు ప్రవేశోత్సవం జరిపారు. ఉభయలో వివాహాది కార్యాలకు యిది అత్యంత సౌకర్యంగా, ఉపయోగకరంగా వుంటుంది. గూడూరుపట్టణానికి ఈ సౌకర్యాన్ని కల్గించిన శ్రీ సుబ్బరాయులుశ్రేష్టి దాతృత్వం ప్రశంసనీయమైనది.

** పల్లెలు **

(5వ పేజీ తరువాత)

ఈసభలో యువనాయకుల ప్రశంసలతో సభాసంపన్నులై పోయివుంటాం!

వరికుంటపాడు హైస్కూలు

హైస్కూలులో ఒక రూమును తన స్వంత ఖర్చుతో కట్టించి యిచ్చుటకు వాగ్దానం చేసిన శ్రీ సాకు కొండయ్యనాయుడుగారు విజయదశమిరోజు ఆ రూముకు శంకుస్థాపన గావించారు; అట్లనే, శ్రీ హనునాథ సోషల్ వెల్ఫేరు హాస్టలు బిల్డింగు హైస్కూలు ఎదురుగావున్న తన స్వంత స్థలంలో కట్టించి యిచ్చుటకు వాగ్దానం చేసిన శ్రీ బొడ్డు నరసారెడ్డిగారు గూడా విజయదశమిరోజు పునాదిరాయి వేసారు.

ఈ దాతల ఔదార్యం కొనియాడదగినది. —వెంకటరాజా.

వరిగొండ స్కూలు

క్రొత్తగా ప్రారంభింపబడిన ఓరియంటల్ మిడిలిస్కూలు తల్లిదండ్రుల ప్రథమ సమావేశం ఇటీవల జరిగింది. పాఠశాల కమిటీఅధ్యక్షుడు శ్రీ కామిరెడ్డి దశరథరామరెడ్డి స్కూలు స్థాపనాది విషయాలను వివరించిరి. కొత్తపాళెం సంస్కృతోన్నత పాఠశాల దాత శ్రీ పెనుబోలు రామశేషారెడ్డి, సంస్కృత పండితుడు శ్రీ లక్ష్మయ్య, వరిగొండ మిడిలిస్కూలు హెడ్మాస్టరు శ్రీ సి. బి. కృష్ణరావు ప్రభృతులు సంస్కృత భాషాప్రాధాన్యతనుగూర్చి, దానిని అధ్యయనం చేయవలసిన అవసరాన్నిగూర్చి ఉపన్యసించారు.

ఈ పాఠశాల ఆధ్వర్యంలో 2 తేది బాపూజీ జన్మదినోత్సవంగూడా జరుపబడింది. శ్రీ కామిరెడ్డి దశరథరామిరెడ్డి బండానెగురవేసారు. హెడ్మాస్టరు శ్రీ కృష్ణరావు, గ్రామసేవకుడు శ్రీ మస్తాన్‌రెడ్డి గారలు ఉపన్యసించారు. —ఓ. వి.

కంచర్లవారిపల్లె స్కూలు

కనిగిరి సమితిలోని కంచెర్లవారిపల్లె పాఠశాలలో బాలురకంటే బాలికలే ఎక్కువగావున్నారు. ఉపాధ్యాయులు ముగ్గురున్నారుగాని, బాలికలసంఖ్య ననుసరించి వుండవలసిఒక్క ఉపాధ్యాయిని, కంటిన్జెన్ లేదు. గ్రామస్తులు ఎన్నోపర్యాయాలు సమితిని ప్రాధేయపడినారుగాని, వీరి నియామకంమాత్రం జరగలేదు. బాలికల విద్యాభివృద్ధిదృష్ట్యా సమితిఅధికారులు ఈ విషయానికి యిప్పటికైనా ప్రాధాన్యత నిస్తారని ఆశిస్తాను. —గ్రామస్తుడు.

గండూరుపల్లె పాఠశాల

రాపూరు తాలూకా గండూరుపల్లెకు క్రొత్తగా శాంక్షనుకాబడిన ఏకోపాధ్యాయ పాఠశాలకు గిలకపాడుకరణం శ్రీ పురిణి వెంకటసుబ్బయ్యగారు ప్రారంభోత్సవం జరిపారు. శ్రీ చెమిడ్తి చినసరసరాజా వగైరాలు ఈ కార్యక్రమంలో పాల్గొని, తమ గ్రామానికి పాఠశాలను ప్రసాదించిన పరిషత్తుకు ధన్యవాదములుచెప్పారు. —ఓ. వి.

పూరేటిపల్లె కాలనీ

జాయింటు కలెక్టరు శ్రీ యస్. ఆర్. శంకరన్ కాలనీలోని గిరిజనుల మొరాలకించి, కాలనీని సందర్శించి, దారి దరఖాస్తులలోని భూములను తనిఖీచేయుటయేగాక; వెనుకబడిన ఈ ప్రజలకు వెంటనే గృహావసతియైనా కల్పించుట న్యాయమని తలచి ప్రక్కనున్న అనాధీనం మంజూరు చేయుటకు వుత్తరువులిచ్చారు. ఇది అనాగరికులైన గిరిజనులలో ఎంతో ఆశాభావాన్ని కల్గించింది. రైతులకు ఉపయోగంగాలేని పూరేటిపల్లిచెరువు తొట్టును కాలనీవాసుల కిచ్చే అవకాశాన్నిగూడా శ్రీ శంకరన్ పరిశీలించిరి. స్థానికాధికార్ల తీసుకొని ప్రయాసను శీఘ్రము కొని, సానుభూతి చూపిన శ్రీ శంకరన్‌కు మా ధన్యవాదములు. —టి. మాలకొండయ్య.

పోలవరం చోరీ

వర్మికాలూకా, పోలవరంలో 5 తేది రాత్రి శ్రీ మిట్టా కోటారెడ్డి యింటిలో రూ. 17150/- లు విలువగల బంగారు - వెండివస్తువుల చోరీ జరిగింది.

సమాజసేవ

(5 వ పేజీ తరువాత)

సమితిఅధ్యక్షుని విషయపూర్ణమైన అనర్గళోపన్యాసాన్ని ప్రశంసించారు. తానుచేయగలిగిన సహాయాన్నంతా చేయగలనని వాగ్దానంచేసారు.

శ్రీ వేమారెడ్డి వెంకురెడ్డి, పరిషత్తు కార్యదర్శి శ్రీ పి. మల్లికార్జునం ప్రభృతులు ఉపన్యసించారు. పంచాయతీ అధ్యక్షుడు శ్రీ శివరామనాయుడు వందన సమర్పణం గావించారు. బి. డి. ఓ. తదితర సమితి ఉద్యోగులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

. . .

బాపూజీ జన్మదినోత్సవ సందర్భంలో పూడివర్తి, ఎగువమిట్ట గ్రామాలలో జాతీయ పారిశుద్ధ్య కార్యక్రమం అమలు జరుపబడింది. ఈ సందర్భంలో 2 తేది సమితి అధ్యక్షులు శ్రీ రామరెడ్డి దశరథరామరెడ్డి ఎగువమిట్టలోనిర్మింపబడిన పాఠశాల నూతన భవనానికి ప్రవేశోత్సవం జరిపారు. పరిషత్తు కార్యదర్శి శ్రీ పి. మల్లికార్జునం అధ్యక్షత వహించారు. పూడివర్తి పంచాయతీ అధ్యక్షుడు శ్రీ కోడూరు సుందరరామరెడ్డి అహూతులకు స్వాగతమిచ్చారు. —ఓ. వి.

కొండపి

సమితి సర్వసభ్య సమావేశం ఇటీవల శ్రీ గుండవరపు పట్టాభిరామస్వామిచౌదరి అధ్యక్షతన జరిగింది. సభ్యులందరూ సర్వోదయ సంఘం ప్రారంభించిన అల్పాస్త్ర ప్రయోగ నిషేధమునకు పదిలక్షల సంతకాల సేకరణోద్యమంలో పాల్గొన్నారు. బి. డి. ఓ. శ్రీ యం. నరసింహారావు విజ్ఞప్తిననుసరించి పొదుపు ఉద్యమాన్ని ప్రజాఉద్యమంగా చేయుటకు ప్రతిసభ్యుడు తన లక్ష్యంగా రూ. 2,000 లు సేకరించుటకు నిర్ణయించారు. 1962-3 వుత్తమ ప్రాథమిక పాఠశాలకు రూ 50 ల విలువ గల రజతపాత్రను బహూకరించుటకు తీర్మానించారు. 1961-62 పరిపాలనా నివేదిక ఆమోదింపబడింది.

. . .

ఆచార్య వినోబా, గాంధీజీ జన్మదినోత్సవాలు సర్వోదయ దినోత్సవాలుగా వేడుకగా జరుపబడినవి. —ఓ. వి.

వెంకటగిరి

పైలెట్ ప్రాజెక్టు పరిశీలనకు ఏర్పాటు చేయబడిన జిల్లాఅధికారుల సమావేశానికి విచ్చేసిన కలెక్టరు శ్రీ యం. రాజగోపాల్ పలుగోడు, పక్కిలి, కుప్పాయపాళెం గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను తిలకించారు. వెంకటగిరి మహిళామండలిచే నిర్వహింపబడుతున్న ఉచితమధ్యాహ్న భోజనవసతి కేంద్రమును శ్రీ రాజగోపాల్ సతీసమేతంగా సందర్శించి, పిల్లలకు దుస్తులను పంచిపెట్టారు. సమితి కుట్టుకేంద్రంలో శిక్షణపొందిన నలుగురు స్త్రీలకు అర్ధవిరాళపద్ధతిపై కుట్టుమిషన్లు బహూకరించారు. సమితి నిధులతో, మహిళామండలి ఆధ్వర్యాన పేద గృహిణుల జీవనాధారానికై నెలకొల్పబడిన విస్తళ్లు, అప్పడాల వుత్పత్తికేంద్రానికి ప్రారంభోత్సవం జరిపారు. రెండు సంవత్సరాలలో వుచిత భోజనవసతికి దనధాన్య రూపంలో షుమారు రూ. 4450 లు సేకరించిన మహిళామండలి సేవను కొనియాడారు. —ఓ. వి.

ఉదయగిరి

సమితి ఆధ్వర్యాన బ్రాహ్మణపల్లెలో గత 29, 30 తేదులలో గ్రామసహాయకుల శిక్షణశిబిరం జరిగింది. అధ్యక్షుడు శ్రీ టి. వి. చలమారెడ్డి బండావందనం స్వీకరించి, సభకు అధ్యక్షత వహించారు. బి. డి. ఓ. శ్రీ పి. బాపయ్య శిబిరాన్ని ప్రారంభించి, ప్రజాశక్తిఅభివృద్ధినిగూర్చి చక్కగా ఉపన్యసించారు.

ఈశిబిరం సందర్భంలోనే హరిజనదినం, బాపూ జన్మదినోత్సవం, పెద్దలు పిన్నలకు ఆటలపోటీలు నిర్వహింపబడినవి.

. . .

రాష్ట్ర పరిశ్రమలశాఖ ఆధ్వర్యాన ఉదయగిరిలో నెలకొల్పబడిన కొయ్యచేతిపని శిక్షణకేంద్రానికి, గాంధీజయంతి సందర్భంలో, 4 తేది, శ్రీ టి. వి. చలమారెడ్డిగారు ప్రారంభోత్సవం జరిపారు. కొయ్యలో బొమ్మలు, తదితరవస్తువులు కళాత్మకంగా తయారుచేయడంలో ఉదయగిరి ప్రసిద్ధిగాంచింది. ఆ కళాభివృద్ధే ఈ శిక్షణకేంద్ర స్థాపనోద్దేశ్యం.

దర్శి

సర్వసభ్యసమావేశం ఈనెల 12 తేది శ్రీ రావిపాటి మహానంద అధ్యక్షతన జరిగింది. 28 మంది సభ్యులు హాజరైనారు. సమితికేంద్రాన్ని దొనకొండకు మార్చాలని శ్రీ షరీఫ్ మహబూబ్ ఖాన్ ప్రతిపాదించిన తీర్మానానికి, దానిని బలపరచేరుకు మార్చాలని శ్రీ పాపిశెట్టి చినవెంకటేశ్వర్లు తెచ్చిన సవరణను అధ్యక్షుడు త్రోసివేసాడు. దొనకొండకు మార్చాలనే ప్రధాన తీర్మానం వీగిపోయింది. వెయ్యిరూపాయల లోపు తక్కావిఋణాలను, ఎవాకంబరెన్సు సర్టిఫికేటు అవసరంలేకుండా శాంక్షన్ చేయాలనిగూడా తీర్మానించబడింది.

సమితికేంద్రం మార్పులో కమ్యూనిస్టులు రెండుగా చీలడం; సమితిఅధ్యక్షుని వర్గం మార్పుకు విముఖంగావడం గమనించదగిన విశేషాలు. —ఓ. వి.

పెండ్లిండ్లు

(5 వ పేజీ తరువాత)

వారనుకుంటారు. శ్రీ రామయ్య పత్రికానిర్వహణనుకూడా కొద్దిగా చవిచూచినట్లుంది.

ఈ వివాహాన్ని పురస్కరించుకొని శ్రీ సిద్దయ్య నాయుడుగారు 17 తేది రాత్రి గూడూరులో వెయ్యిమంది అహూతులకు రుచికరమైన పలావుతో జనతావిందు జరిపారు.

రాజ్యలక్ష్మి-కామేశ్వరరావు

నెల్లూరు తిప్పరాజువారివీధి వాస్తవ్యుడు, మద్రాసుస్థిరవాసి, తంజావూరు ఆరోగ్యశాఖోద్యోగి శ్రీ తిప్పరాజు వెంకటరమణరావుగారి పుత్రిక సౌభాగ్యవతి రాజ్యలక్ష్మిని, ఎల్.ఐ.సి. డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ గోటేటి కామేశ్వరరావుగారికిచ్చి 10 తేది మద్రాసులోని తన స్వగృహంలో వివాహం జరిపారు.

రమణారెడ్డి-కృష్ణవేణి

వి. ఆర్. కాలేజి స్టూడెంట్సు యూనియన్ అధ్యక్షుడు, ఆత్మకూరు తాలూకా మాముడూరు శ్రీ సిద్దన వెంకటసుబ్బారెడ్డిగారిపుత్రుడు అయిన శ్రీ రమణారెడ్డికి, పొటూరు శ్రీ వి. శంకరరెడ్డిగారి కుమార్తె సౌభాగ్యవతి కృష్ణవేణికి 17 తేది వుదయం నెల్లూరు శ్రీ వేణుగోపాలస్వామివారి సన్నిధిన పాణిగ్రహణం బంధువులు, కాలేజి మిత్రులలో కోలాహలంగా జరిగింది.

సుహాసిని – వెంకటకృష్ణారెడ్డి

సౌమ్యుడు, సజ్జనుడు, కేవలం లాభాపేక్షగాక నిర్మాణపటుత్వానికిగూడా ప్రాధాన్యతిచ్చే కంట్రాక్టరు, ఇంజనీరింగు పట్టభద్రుడు శ్రీ తిక్కవరపు కోదండరామిరెడ్డిగారి పుత్రిక- అంటే గూడూరు గాంధీ శిష్యుడు, సత్యాగ్రహి, తొణకని పెద్దమనిషి శ్రీ ఏనుగ నరసారెడ్డిగారి పౌత్రి- సౌభాగ్యవతి సుహాసినికి; ఇందుకూరు వాసి, శ్రీ పెన్నా బాలస్వామిరెడ్డిగారి పుత్రుడు ఆయుష్మంతుడు వెంకటకృష్ణారెడ్డి బి. ఎ. (ఆనర్స్) బి. యల్. గారికి, 14 తేది సాయంకాలం శ్రీ ఏనుగ పట్టాభిరామరెడ్డి గారిసాదంలో, వివాహం చక్కగాజరిగింది.

చిత్రపరిశ్రమలో అదృష్టంలేని నెల్లూరు

సంపాయించినవారికంటే నష్టపోయిన నిర్మాతలే ఎక్కువ

జిల్లాలవారీగాచూస్తే ఒకనాడు కృష్ణా జిల్లావారి డబ్బు సినిమా పరిశ్రమలో దాలాపరకు యిరుక్కుపోవటమేగాక నష్టపోయారుకూడా. ఇది దాదాపు దశాబ్దం క్రిందటిమాట. అయితే, తర్వాత, కొంతమంది అదృష్టజాతకులుమాత్రం ఆ జిల్లానుంచివచ్చి కొంతపరకు పుంజుకుని, యిప్పుడు కాళ్ళు నిలదొక్కుకున్నారు.

కాని, నెల్లూరు జిల్లానుంచి మద్రాసు చేరిన నిర్మాతలు యింతపరకూ ఎవరూ ఈ పరిశ్రమలో నిలబడలేకపోయారు. తెలుగు టాకీ ప్రారంభదశలో ఉండగా, శ్రీ రామా పిక్చర్స్ సర్క్యూట్‌వారు, శ్రీ రామా పిక్చర్స్‌వారుమాత్రం ఆరోజుల్లో చరిత్రను సృష్టించగల్గారు. తర్వాత కీ॥ శే॥ ఘంటసాల బలరామయ్య, ప్రతిభా సంస్థను నెలకొల్పి ప్రతిభావంతంగా నిర్వహించుకు వచ్చారు. ఆయన తదనంతరం ఆ బాధ్యత కూడా మాలపడింది. దర్శకుడు పి. పుల్లయ్యగారుమాత్రం నిర్మాత అయి క్రమపద్ధతిగా నిర్మాణం సాగిస్తున్నారు. 'మళ్ళీ పెళ్ళి'తో ఒక వెలుగు వెలిగిన నిర్మాత, దర్శకుడు వై. వి. రావు యీనాడు అజ్ఞాతంలో ఉండిపోయారు. ఇలాగే, నెల్లూరు జిల్లానుంది ఎంతోమంది మహామహులు ఈ పరిశ్రమలోకి వచ్చారుగాని, యిప్పటికీ నిలబడ్డవారిని వేళ్ళపైన లెక్కించవచ్చు.

ఇటీవలకాలంలో నెల్లూరు జిల్లానుంది లక్షలకు లక్షలు వ్యయంచేసిన నిర్మాతలున్నారుగాని వారంతా దెబ్బతిన్నారు. గంగాగౌరీసంవాదం నిర్మించిన ముగ్గమూరి సోదరులు దెబ్బతిన్నారు. ఇప్పుడు వారు 'చిత్రమ్ము' చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సారి వారి చిత్రం విజయవంతం కాగలదని అందరూ అనుకుంటున్నారు. పట్టుదలైన కథ, నివురుగప్పిన నిప్పులాంటి దర్శకుడు, ప్రతిభావంతులైన నటీనటులు ఈ చిత్రానికి సార్వత్యం వహిస్తుండటంబట్టి ఈసారి నిర్మాతలు నిలబడగలరనే నా అభిప్రాయం. కారీమొత్తాన్ని కంపెనీని నెలకొల్పి స్టూడియోను నిర్మించిన తర్వాత ఆ సంస్థ ఆర్థికంగా ఎంతో దెబ్బతిన్నది. ఆ సంస్థ ఆస్తులన్నీ అమ్మివేసి, ఆ సంస్థ ఋణాలన్నీ తీర్చివేసి, ఆ సంస్థ ఆస్తిపాస్తులన్నీ పోగొట్టుకుని

నెల్లూరు నూలుమిల్లు

త్వరలో రిజిష్టరుచేయగలమన్న ప్రభుత్వ హామీకి చేనేత కాంగ్రెస్ హర్షం

నెల్లూరు, రాజమహేంద్రవరంలలో సహకార నూలుమిల్లులను త్వరగా రిజిష్టరు చేయగలమని హామీయిచ్చినందులకు రాష్ట్ర ప్రభుత్వానికి అభివందనాలందజేస్తూ; చేనేతపన్నునిధినుండి ప్రభుత్వం పైమిల్లులకు సంబంధించి తీసుకునే వాటాలు గాకుండా, రాష్ట్రప్రభుత్వ నిధులనుండి ఒక్కొక్కమిల్లుకు కనీసం రు. 5 లక్షలమేర అదనంగా వాటా తీసుకోవాలని ప్రభుత్వాన్నికోరుతూ; యంత్రాల కొనుగోలుకు భవనాల నిర్మాణానికి స్టేట్‌పైనాన్సు కార్పొరేషన్‌నుండి పై నూలుమిల్లులు స్వీకరించే ఋణాలకు, పత్తికొనుగోలుకు, నిర్వహణ వ్యయానికి ఇండియా స్టేట్ బ్యాంకునుండి పొందే అప్పులకుగూడ రాష్ట్రప్రభుత్వం జామీనుండాలని కోరుతూ ఈనెల 17 తేది నెల్లూరులో సమావేశమైన, జిల్లా చేనేత కాంగ్రెసు కార్యవర్గ సభ్యుల, చేనేత సహకారసంఘాల ప్రతినిధుల సంయుక్త సమావేశం తీర్మానించింది.

నెల్లూరుజిల్లా చేనేత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నలమాలు గోపాలకృష్ణయ్య అధ్యక్షతన యీ నెల 17తేదిన, స్టోన్‌హౌస్‌పేట చేనేత సహకార సంఘం కాలనీలో జరిగిన జిల్లా చేనేత కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుల, ప్రాథమిక చేనేత సహకార సంఘాల ప్రతినిధుల సంయుక్త సమావేశంలో పై తీర్మానం గావించబడింది. పై సమావేశంలో ఆంధ్ర చేనేత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య, శాసనమండలి సభ్యులు, రాష్ట్ర చేనేత కాంగ్రెసు నాయకులు శ్రీ దామర్ల రమాకాంతరావు, ఆంధ్ర చేనేత సహకార సంఘ అధ్యక్షులు శ్రీ కావిటి జనపరాజు, ఉపాధ్యక్షులు శ్రీ తిరుపిడుల రామకృష్ణయ్యగారలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లాసంఘ వ్యవహారాలు, చేనేత సమస్యలపై చర్చలు, తీర్మానాలు జరిగాయి. చేనేత పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలు, వాటిని గురించి రాష్ట్ర చేనేత కాంగ్రెసు చేస్తున్న కృషినిగురించి శ్రీ కోటయ్య ప్రసంగించారు.

చేనేత సహకార సంఘాలకు, మాస్టర్ వీవర్ల సంఘాలకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు నూలు సరఫరా చేసేందుకు ఇండియన్ కాటన్‌మిల్లుల ఫెడరేషన్, భారతప్రభుత్వం ఇచ్చిన హామీకి భిన్నంగా మద్రాసు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మిల్లులు ఆంధ్ర చేనేత సహకారసంఘాలకి సెప్టెంబరు,అక్టోబరుమాసాల్లో నూలు సరఫరా చేయనందువల్ల,బహిరంగ మార్కెట్టులో వడిపోసుల నూలుకట్టకు రు.10లు హెచ్చుపెట్టి కొనలేక,ఆంధ్ర చేనేతపరిశ్రమ స్తంభించిపోయి, రాష్ట్రంలో సహకార ప్రైవేటు రంగాలలో పనిచేసే 5 లక్షల చేనేత మగ్గాలు మూలపడిపోవలసినపరిస్థితి ఏర్పడిందని ప్రభుత్వ దృష్టికితెస్తూ, చేనేత పరిశ్రమకు సక్రమంగా నూలు సరఫరా జరుగునట్లు చూడవలసినదిగాను; రంగులు రసాయనిక ద్రవ్యాలు వాడకందార్లు, అపెక్సు వీవర్సు సంఘాలు, మాస్టరు వీవర్ల సంఘాలు నేరుగా దిగుమతి చేసుకొనేందుకు దిగుమతి లైసెన్సులివ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ, తీర్మానాలు గావించబడ్డాయి.


చేనేతవస్త్రాల అమ్మకంపైయిచ్చే రిబేటు పద్ధతిని క్రమంగా మానివేసి, ఆద్రవ్యాన్ని చేనేతకార్మికులకు ప్రావిడెంటుఫండు, ఇన్సూరెన్సు వసతులు కలుగజేయడానికీ, ప్రాథమిక చేనేత సహకారసంఘాల రిజర్వు నిధులకు మాచింగ్‌గ్రాంట్లుగాను ఉపయోగించాలని కోరుతూ మరొకతీర్మానం గావించబడింది.

విదేశాలకు ఎగుమతి గావించబడుతున్న బట్టమార్పు, 'మద్రాసుబ్లీడింగ్',అతిసున్నిత నేత చీరెల ప్రమాణాన్ని, నాణ్యాన్ని పెంపొందించేందుకు మంచినాణ్యం గల నూలు, రంగులను న్యాయమైనరేట్లకు సరఫరా చేయించాలని; ఇటీవల భారత ప్రభుత్వంఏర్పాటుచేసిన "హాండ్లూమ్ ఎక్స్‌పోర్ట్స్ సలహాసంఘం"లో చేనేత పరిశ్రమకు తగు ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతూతీర్మానించబడినది.

చేనేత కార్మికులకు నిరవధికంగా ఉపాధి కల్పించుటకు, ప్రాథమికచేనేత సహకార సంఘాలకు ప్రస్తుతం నిర్వహణ పెట్టుబడి చాలకుండేదని ప్రభుత్వదృష్టికి తెస్తూ, ఒక్కొక్క మగ్గానికి కనీసం రు. 500/-లవరకు నిర్వహణ పెట్టుబడి వసతికల్పించాలని భారతప్రభుత్వం, రిజర్వు బ్యాంకు అంగీకరించిన విధానం అమలు జరిపించగలందులకు రెండుకోట్ల రూపాయల పెట్టుబడితో, రాష్ట్రస్థాయిలో "చేనేతపారిశ్రామిక సహకార కేంద్రబ్యాంకును" తక్షణం ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయించాలని; మాస్టర్‌వీవర్సు, స్వతంత్ర జీవనం జేసే చేనేత పారిశ్రామికుల ఉద్ధరణ నిమిత్తం, మద్రాసురాష్ట్రంలోవలెనే ఆంధ్రప్రదేశ్‌లోగూడా, "హాండ్లూమ్‌ఫైనాన్సు కార్పొరేషన్"ను వ్యవస్థాపించజేయాలని ప్రభుత్వాన్ని కోరుతూగూడ తీర్మానం గావించబడింది.

జిల్లా చేనేతకాంగ్రెస్ ప్రధానకార్యదర్శి శ్రీ తుమ్మలచర్ల గోపాలకృష్ణయ్య వందన సమర్పణంతో సమావేశం ముగిసింది.

—మా. వి.





ఆవిరిఇంజనుకంటే డీజలు రైల్వేఇంజన్లు శక్తివంతమైనవి. కాని వీటిధరజాస్తి. అందువల్ల 1956లో 9000 ఆవిరి ఇంజన్లువుంటే, డీజల్ ఇంజన్లు 90 మాత్రమే వుండేవి. వీటిని విదేశాలనుండి దిగుమతిజేసుకోవడం విశేషమైన వ్యయంతో కూడినపని. అందువల్లనే డీజల్ ఇంజన్లను ఉత్పత్తిజేసే పరిశ్రమను భారతప్రభుత్వం వారణాశిలో నెలకొల్పింది. ఒక గూడ్సురైలును లాగుతున్న డీజల్ ఇంజనును చిత్రంలో చూడవచ్చు.

చిత్రజగత్

(11వ పేజీ తరువాయి)

దారు. ఎన్. టి. రామారావు, కాంతారావు, సావిత్రి, దేవిక, రేలంగి, రమణారెడ్డి, గిరిజ, సూర్యకాంతం తదితరులు నటించిన ఈచిత్రం దీపావళికి విడుదలవుతుంది.





దాద్రీ ఉత్తర ప్రదేశ్‌లోని బులంద్‌షహర్ జిల్లాలో ఒక చిన్న గ్రామం. ఈ గ్రామానికి ... [illegible]



[illegible]

... 1,81,000 ప్రైస్యులకి 2,50,000 ప్రైస్యు ... 97,500 ... 1,44,000 ... 25,000 ... [illegible]

మూడవ పంచవర్ష ప్రణాళిక

ప్రతి ఒక్కరికీ

ఆనందదాయకమైన జీవితం

రవి స్పెషల్ కాఫీపొడి

వెండిలోటా బహుమతి పొందండి

మా 400, 200, 100 గ్రాముల కాఫీ పొడి పొట్లములలో కూపన్లను వుంచుతున్నాము.

400 గ్రాముల కూపన్లు 100 గాని - 200 గ్రాముల కూపన్లు 200 గాని - 100 గ్రాముల కూపన్లు 400 గాని యిచ్చినవారికి పెద్ద వెండిలోటా బహుమతి యివ్వబడును.

ప్రతివారు వాడుటకు అభిలాషపడుతున్న

రవి కాఫీ వర్క్సు,

ట్రంకురోడ్డు :: నెల్లూరు